RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 15.03.2024 | సంపుటి : 10 సంచిక : 245 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

అధికారం శాశ్వతం కాదు

గోడ దూకిన మల్లారెడ్డి

నాడు రంకెలేసిన మల్లన్న.. నేడు అస్త్రసన్యాసం

కర్ణాటకలో మల్లారెడ్డి లొంగుబాటు

- కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌తో రహస్య మంతనాలు
- అక్రమాలపై రేవంత్ ఉక్కుపాదం మోపడంతో కాళ్లబేరానికి మాజీ మంత్రి
- ప్రియాంక గాంధీని కలిసి మొరపెట్టుకునేందుకు యత్నం?

అధికారం ఉంది కదాని పరుష పదజాలంతో అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై రంకేలేసి, దుంకులాడి, తొడలుకొట్టిన మాజీ మంత్రి మల్లారెడ్డి ఎట్టకేలకు చతికిలపడ్డాడు. నాడు 'అధికారదర్పం'తో ఊగిపోయిన ఆయనే.. నేడు అధికారం ఎదుట మోకరిల్లే పరిస్థితికి దిగజారాడు. ఆయన అక్రమ వ్యవహారాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఉక్కుపాదం మోపడంతో కాళ్లబేరానికి వచ్చాడు. పర్యవసానం.. మల్లారెడ్డి, ఆయన కొడుకు, అల్లుడుతో పాటు ఓ ప్రయివేటు హోటల్‌లో కాంగ్రెస్ పెద్దలతో రహస్య మంతనాలు జరిపాడు. విషయం బయటకు పొక్కడంతో రహస్యంగా కలిసి మాట నిజమేనని ఒప్పుకున్నాడు. పనిలోపనిగా తన ఆటలు సాగబోవని అనుకున్నాడో ఏమోగానీ వచ్చే పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఏ ఎన్నికల్లోనూ తన కుటుంబం పోటీ చేయబోదని ప్రకటించడం రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

స్పెషల్ కరస్పాండెంట్ (హైదరాబాద్, జనంసాక్షి): కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి భేటీ అయ్యారు. ఆయన తనతో పాటు కుమారుడు భద్రారెడ్డిని కూడా తీసుకువెళ్లారు. గత కొన్నిరోజులుగా ఆయన పార్టీ మారతారంటూ ప్రచారం జరుగుతున్న దరిమిలా కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన చిత్రాలు బయటకు పొక్కడం గమనార్హం. పార్టీ మార్పు వార్తలను ఖండిస్తూ వచ్చిన ఆయన.. రాష్ట్ర నేతలెవరూ మల్లారెడ్డి చేరికను స్వాగతించడం లేదు. దీంతో ఢిల్లీ వయా కర్ణాటక మీదుగా రాజకీయం నెరుపుతున్నట్టు తెలుస్తోంది. మ ల్లారెడ్డి రాకను ఒకవైపు మైనంపల్లి వ్యతిరేకిస్తూనే ఉండగా.. గతంలో సీఎం రేవంత్‌రెడ్డిపై రుసరుసలాడిన సన్నివేశాలను ఇంకా ఎవరూ మరిచిపోలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తనకు ప్రాధాన్యత దక్కేలా లేదని భావిస్తున్న ఆయన నేరుగా కాంగ్రెస్ అధిష్టానం నుంచి తీర్థం పుచ్చుకోవాలని చూస్తున్నారు. త్వరలోనే ప్రియాంకా గాంధీని

మిగతా 2లో..

కొడుకుతో కలిసి బెంగళూరులో డీకేను కలిసిన మాజీ మంత్రి మల్లారెడ్డి

ఊహించినట్టుగానే

జమిలి ఎన్నికలకు రామ్‌నాథ్ కమిటీ ఓకే..

అమలుకు రెండంచెల విధానం • హంగ్ వస్తే మళ్లీ ఎన్నికలు

- కమిటీ నివేదికలో కీలకాంశాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చేరిన వివరాలు
- 18,629 పేజీల నివేదిక అందజేసిన రామ్‌నాథ్ కోవింద్
- 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ

న్యూఢిల్లీ(జనంసాక్షి):జమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై

మిగతా 2లో..

ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్నారు

- ఎన్నికలు లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం
- కోవింద్ కమిటీ సిఫార్సులపై కాంగ్రెస్ ఫైర్

న్యూఢిల్లీ(జనంసాక్షి):మరోవైపు రామ్‌నాథ్ కోవింద్ కమిటీ జమిలి ఎన్నికలకు సిఫారసు చేయడంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. "వన్ నేషన్ – నో ఎలక్షన్ " అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేయాలని బీజేపీ కోరుకుంటోందని హస్తం పార్టీ ఆరోపించింది.

మిగతా 2లో..

త్వరలోనే టెట్

నోటిఫికేషన్‌కు రాష్ట్ర సర్కారు పచ్చజెండా

రెండు రోజుల్లో ఉత్తర్వులు

పది పరీక్షల్లో నిమిషం నిబంధన ఎత్తివేత

5 నిముషాల ఆలస్యమైనా అనుమతి

నేటినుంచి 'టిజి' అమలు

మరో ఇద్దరు భారాస అభ్యర్థులు

మల్కాజ్‌గిరి, ఆదిలాబాద్ ఎంపీ స్థానాలకు ప్రకటించిన కేసీఆర్

పై వార్తల వివరాలు 2లో

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బయటపెట్టిన ఈసీ

సుప్రీంకోర్టు ఆదేశాలతో అమలు • వివరాలు రెండు భాగాలుగా వెబ్‌సైట్‌లో..

ఢిల్లీ(జనంసాక్షి):రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం బహిర్గతం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ సమర్పించిన డేటాను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌బీఐ నుంచి వచ్చిన ఎన్నికల బాండ్ల సమాచారాన్ని మార్చి 15లోగా వెబ్‌సైట్‌లో పెట్టాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో మొత్తం 763 పేజీలతో రెండు పార్ట్‌లుగా వెబ్‌సైట్‌లో

మిగతా 2లో..

ఏక్షణంలోనైనా ఎన్నికల కోడ్

న్యూఢిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం ఆసన్నమైంది. భారత ఎన్నికల సంఘం ఒకటి రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల నోటిఫికేషన్ వివరాలు

మిగతా 2లో..

కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్ కుమార్, బల్వీందర్ సంధు

ప్రధాని అధ్యక్షతన భేటీలో మోదం

2లో

ఎఎస్‌పీకి చట్టబద్ధత

'కిసాన్ న్యాయ్' 5 గ్యారంటీలు • రైతులపై కాంగ్రెస్ హామీల వర్షం

న్యూఢిల్లీ(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైతులపై కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపించింది. కిసాన్ న్యాయ్ పేరిట 5 గ్యారంటీలను ప్రకటించింది. దేశంలో పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీ ఎత్తివేస్తామని వెల్లడించింది.

మిగతా 2లో..

నేడు మల్కాజ్‌గిరిలో మోదీ రోడ్‌షో

రేపు నాగర్‌కర్నూల్‌లో బహిరంగసభ

ప్రధాని తెలంగాణ పర్యటన ఖరారు

నివురుగప్పిన నిప్పులా భారత్-చైనా సరిహద్దు

ఏసమయంలోనైనా సాయుధ ఘర్షణకు అవకాశం

అమెరికా ఇంటెలిజెన్స్ హెచ్చరికలు

సరిహద్దు వివాదం మా ద్వైపాక్షిక సంబంధాలను ప్రతిబింబించదు: చైనా

సీఏఏపై తగ్గేదిలేదు

చట్టాన్ని వెనక్కు తీసుకునే అవకాశంలేదు

ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు: అమిత్ షా

విపక్షాల వాదనల్లో అర్థంలేదని వ్యాఖ్య

తెలంగాణకే హైదరాబాద్ రాజధాని

'ఉమ్మడి'కి ఆదేశించలేం

పిల్ కొట్టేసిన ఏపీ హైకోర్టు

పై వార్తల వివరాలు 2లో

2లో

మమతకు తీవ్రగాయం

ఎన్నికల వేళ..

దిగొచ్చిన పెట్రో ధరలు

లీటరుకు రూ.2 తగ్గింపు

వార్త 2లో

కాంగ్రెస్‌పార్టీకి నిధుల కొరత

పార్టీ ఖాతాలను ఎన్డీయే కావాలనే స్తంభింపజేసింది

లోక్‌సభ ఎన్నికల వేళ ఖర్చే ఆందోళన

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కోసం ప్రజలంతా కలిసిరావాలని పిలుపు

2లో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఎంపీ, బీజేపీ నేత జితేందర్ రెడ్డి కలిశారు. చిత్రంలో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి

JANAMSAKSHI DAILY

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15.03.2024

ఎస్‌హెచ్‌జీలకు శిల్పారామం నైట్‌బజార్ స్టాళ్లు

కేటాయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్(జనంసాక్షి): మాదాపూర్ శిల్పారామం వద్ద నైట్ బజార్‌లోని స్టాళ్లను స్వయం సహాయక సంఘాలకు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సుమారు ఏడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మహిళ శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జీ సభ్యుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు స్టాళ్లను రైతుబజార్ తరహాలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్టాళ్లను పూర్తిగా మహిళలకే కేటాయిస్తూ వీలైనంత త్వరగా జీవోలు జారీ చేయాలని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని.. అవసరమైతే మణిపుర్‌లో మహిళల మార్కెట్‌ను అధ్యయనం చేయాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రూ.10 లక్షల ప్రమాద బీమాస్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య ద్వారా బీమా అమలు కానుంది. ప్రముఖ బీమా సంస్థ ద్వారా తక్కువ ప్రీమియంతో అమలు చేయాలని స్త్రీనిధి ఫెడరేషన్‌కు ప్రభుత్వం సూచించింది. విధివిధానాలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. అలాగే ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రుణబీమాను కల్పిస్తూ మరో జీవో జారీ చేసింది. రూ.2 లక్షల వరకు రుణాలకు రిస్క్ కవరేజ్ ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. రుణబీమా కూడా స్త్రీనిధి ఫెడరేషన్ ద్వారా అమలు కానుంది.

కాంగ్రెస్‌కు నిధుల కొరత

దిల్లీ(జనంసాక్షి): తమ దగ్గర డబ్బు లేదని, తీవ్రస్థాయిలో నిధుల కొరతను ఎదుర్కొంటున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ బ్యాంకు ఖాతాలను భాజపా నేతృత్వంలోని ఎన్డీయే స్తంభింపజేసిందని ఆరోపించారు. ఆ ఖాతాల్లో ప్రజలు విరాళంగా ఇచ్చిన సొమ్ము ఉందని వెల్లడించారు.'అదంతా మీరు విరాళంగా ఇచ్చిన పార్టీ సొమ్ము. వారు దానిని ఫ్రీజ్ చేశారు. ఇప్పుడు ఖర్చు పెట్టడానికి డబ్బులేదు. వారు(భాజపా) మాత్రం ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన దాతల వివరాలు బయటపెట్టడానికి వెనకాడుతున్నారు' అని భాజపాపై ఖర్గే విమర్శలు చేశారు. దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలంతా కలిసికట్టుగా రావాలని, కాంగ్రెస్‌ను గెలిపించాలని కార్యకర్తలను కోరారు.రూ.100 కోట్ల ఆదాయపు పన్ను బకాయి వివాదంలో కాంగ్రెస్‌కు కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ఈ మొత్తం వసూలుకు ఆదాయపు పన్ను శాఖ ఇచ్చిన నోటీసుపై స్టే విధించడానికి ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రైబ్యునల్ (ఐటీఏటీ) నిరాకరించింది. దానిలో జోక్యం చేసుకునేందుకు దిల్లీ హైకోర్టు కూడా అంగీకరించలేదు. ఈ క్రమంలోనే ఖర్గే స్పందన వచ్చింది.2018-19 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఐటీ రిటర్నుల విషయంలో ఆదాయపు పన్ను విభాగం గతంలో కాంగ్రెస్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. వీటికి పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో చర్యలు చేపట్టిన ఐటీ విభాగం.. పన్ను రికవరీ నిమిత్తం ఇటీవల పార్టీకి నోటీసులు జారీ చేసింది. ఆ మదింపు సంవత్సరానికి పార్టీ చెల్లించాల్సిన వాస్తవ పన్ను డిమాండ్ రూ.102 కోట్లు కాగా.. వడ్డీతో కలిపి అది రూ.135.6 కోట్లకు పెరిగింది. ఇందులో రూ.65.94 కోట్లను ఇటీవల ఐటీ అధికారులు రికవరీ చేసుకున్నారు. ఈ క్రమంలోనే తమ అకౌంట్లపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నోటీసులపై స్టే విధించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రైబ్యునల్, ఆ తర్వాత దిల్లీ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.

తెలంగాణకే హైదరాబాద్ రాజధాని

విజయవాడ(జనంసాక్షి): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హైదరాబాద్ ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచేలా చట్టం తీసుకురావాల్సిందిగా కేంద్ర హెూం శాఖను ఆదేశించాలని దాఖలైన పిల్ ను హై కోర్టు కొట్టివేసింది. ఉమ్మడి రాజధానిపై పార్లమెంట్ ను ఎలా ఆదేశించగలమని హై కోర్టు ప్రశ్నించింది. తమకు కూడా కొన్ని పరిమితులుంటాయని, రాజధాని అంశంపై ఆదేశాలు ఇవ్వడం పిల్ వేసినంత సులువు కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందన్ రావుతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ విభజన చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం.. రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు, కంపెనీలు, కార్పొరేషన్ల విభజన ప్రక్రియ పూర్తి కాలేదని.. హైదరాబాద్ ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహీంపట్నంకు చెందిన ప్రజాసంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్ కుమార్ హైకోర్టులో వేసిన పిల్ బుధవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా ప్రకటించి.. ఈ ఏడాది జూన్ 2 నాటికి పదేళ్లు పూర్తవుతాయని, అప్పులు, ఆస్తుల విభజన పూర్తయ్యేవరకూ మరో పదేళ్లు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా ఉంచాలన్నారు. ఇదంతా విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై చట్టం చేసేలా పార్లమెంట్ ను ఆదేశించలేమని పేర్కొంటూ.. పిటిషన్ ను కొట్టివేసింది.

నేడు ప్రభుత్వ ఇఫ్తార్ విందు

ఎల్‌బి స్టేడియంలో భారీగా ఏర్పాట్లు

హైదరాబాద్(జనంసాక్షి): పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ నెల 15న తొలి శుక్రవారం నాడు నగరంలోని ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. నిర్వహణ ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులంతా పాల్గొంటారని షబ్బీర్ అలీ తెలిపారు. ఆహ్వానితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. స్టేడియంలో నమాజ్ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇఫ్తార్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయాలు అందుబాటులో ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ తదితరులు పాల్గొన్నారు.

నాడు రంకెలేసిన మల్లన్న.. నేడు అస్త్రసన్యాసం

కలిసి తన పరిస్థితిని మొరపెట్టుకునేందుకు కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు ఆమె అపాయింట్‌మెంట్ కోరినట్టు తెలుస్తోంది.

కూల్చివేతలతో కుటుంబంలో కలకలం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మల్లారెడ్డిపై ఉన్న భూకబ్జా ఆరోపణలపై ఫోకస్ పెట్టారు. ఇటీవల మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కళాశాల భవనాల్లోని అక్రమ కట్టడాలను ప్రభుత్వం కూల్చివేసింది. దీంతో మల్లారెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులకి కష్టాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో మల్లారెడ్డి తన అల్లుడితో కలిసి సీఎం ముఖ్య సలహాదారు నరేందర్ రెడ్డితో భేటీ అయ్యారు. దీంతో ఆస్తులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధమయ్యారని అంతా భావించారు. కానీ ఆయన గులాబీ పార్టీలోనే కొనసాగుతానని ప్రకటించారు. ముందుగా అనుకున్నట్టు కొడుకుని మల్కాజిగిరి పార్లమెంటు నుంచి పోటీ చేయించాలనే నిర్ణయాన్ని విరమించుకున్నారు. మల్లారెడ్డి, కొడుకు భద్రారెడ్డి పోటీకి విముఖత వ్యక్తం చేయడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరో అభ్యర్థిని ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలోనే డీకేతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం ఆయన రాకను వ్యతిరేకిస్తుండటం తో కాంగ్రెస్ పెద్దల నుంచి పావులు కదుపుతున్నారనే గుసగుసలు మొదలయ్యాయి. ఈ విషయమై మల్లారెడ్డి స్పందిస్తూ తాను కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లడం లేదని, బీఆర్ఎస్‌లోనే కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని, ఈ ఐదేళ్లు మాత్రమే రాజకీయాల్లో ఉండి తర్వాత తప్పు కుంటానని వెల్లడించారు. డీకే శివకుమార్‌ను ఓ ప్రైవేటు కార్యక్రమంలో కలిశా నని, ఈ భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని చెప్పుకొచ్చారు. డీకే శివకుమార్ తనకు స్నేహితుడని, బెంగళూరులో వ్యాపార పనుల నిమిత్తం ఆయనను కలిసినట్లు తెలిపారు.

ఆస్తులు కాపాడుకునేందుకేనా..?

ప్రతిపక్షంలో ఉండగా మల్లారెడ్డి, ఆయన అల్లుడు, కుటుంబ సభ్యులకు సంబంధించిన భూకబ్జాల విషయంలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపించాలని నాటి మంత్రి మల్లారెడ్డి తొడగొట్టి మరీ సవాల్ విసిరారు. ఈ వివాదం అప్పటినుంచి ఇప్పటిదాకా వారిద్దరి మధ్య అగ్గి రాజేస్తూనే ఉన్న తరుణంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం మల్లారెడ్డికి శరాఘాతంగా మారింది. కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన కొద్దిరోజులకే ఎమ్మెల్యే మల్లారెడ్డికి కంటిమీద కనుకు లేకుండా పోయింది. తన ఆస్తులను కాపాడుకునేందుకు కాంగ్రెస్‌లో చేరాలని సంప్రదింపులు జరిపినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో డీకేతో భేటీ సందర్భంగా తన కొడుకును కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని విజ్ఞప్తి చేసినట్టు సమాచారం.

జమిలి ఎన్నికలకు రామ్‌నాథ్ కమిటీ ఒకే..

18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిందన్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది.జమిలి సాధ్యా సాధ్యాలపై రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది.

నేటినుంచి 'టిజి' అమలు

హనుమకొండ(జనంసాక్షి): టీజీ పదంలో తెలంగాణ ఆత్మగౌరవం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రవాణా సంస్థలో ఇక టిఎస్ బదులు టిజి అని రానుందన్నారు. హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో వాహనాల నెంబర్ ప్లేట్ పై ఏపీ బదులుగా టీజీ గా మార్చుకున్నాం. జూన్ 2 రాష్ట్రం విడిపోయే సమయంలో టీజీ అని గెజిట్ ఇస్తే గత ప్రభుత్వం టీఎస్ గా మార్చిందన్నారు పొన్నం. శుక్రవారం నుంచి ప్రతి బండి టీజీ అని రిజిస్ట్రేషన్ అవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మరోవైపు ప్రమాదాలు జరగకుండా హెవీ వెహికల్స్ డ్రైవర్లకు మరోసారి ఫిట్ నెస్ టెస్టులు చేస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఆర్టీసీ పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బయటపెట్టిన ఈసీ

అప్‌లోడ్ చేసింది. ఎవరు ఎన్ని బాండ్లు ఎంత మొత్తానికి కొనుగోలు చేశారనే వివరాలు ఇందులో ఉన్నాయి. పార్ట్-1లో ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన వారి వివరాలు; పార్ట్-2లో బాండ్లను ఎన్‌క్యాష్ చేసుకున్న పార్టీల వివరాలతో పాటు తేదీ, మొత్తాలకు సంబంధించిన డేటాను పొందుపరిచారు.

'పది'లో నిముషం నిబంధన ఎత్తివేత

హైదరాబాద్(జనంసాక్షి): 10వ తరగతి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొంత కాలం నుంచి అమలులో ఉన్న నిమిషం నిబంధనను ఎత్తివేసింది. పరీక్షా కేంద్రానికి హాజరయ్యేందుకు 5 నిమిషాల గ్రేస్ ట్రైం ఇచ్చింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు కాస్త టెన్షన్ లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 10వ తరగతి పబ్లిక్

త్వరలోనే టెట్

హైదరాబాద్(జనంసాక్షి): మెగా డీఎస్సీకి ముందే టెట్ నిర్వహించేందుకు సర్కారు పచ్చజెండా ఊపింది. గత నెల 29న రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 11062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 4 నుంచి అర్హత గల అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను సైతం స్వీకరిస్తోంది. అయితే డీఎస్సీ రాయాలంటే ముందుగా టెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది.

దిగొచ్చిన పెట్రో ధరలు

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్రం కీలక నిర్ణయం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అధిక ఇంధన ధరలతో అవస్థలు పడుతున్న వాహనదారులకు ఉపశమనం కలిగించే ప్రకటన చేసింది. పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.2 చొప్పున తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు సవరించిన ఈ ధరలు శుక్రవారం ఉదయం 6గంటల నుంచి అమలులోకి వస్తాయని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ తెలిపింది.

మమతకు తీవ్రగాయం

కోల్‌కతా(జనంసాక్షి): పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తీవ్ర గాయాల య్యాయి. ఆమె తల నుదుటిపై భారీ గాయమైంది. ఈ విషయాన్ని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ.. ఎక్స్' ట్విటర్'లో వెల్లడించింది.మమతా తలకు గాయమైన ఫోటోను షేర్ చేసింది. ఆసుపత్రి బెడ్‌పై మమతా పడుకొని ఉండగా.. ఆమె తల నుదుటి భాగాన గాయమైనట్లు స్పష్టంగా తెలుస్తోంది. ముఖం మీదుగా మెడ వద్దకు రక్తం కారుతూ కనిపిస్తున్నారు. 'మా చైర్‌పర్సన్ మమతా బెనర్జీ గాయపడ్డారు. దయచేసి ఆమెకోసం ప్రార్థించండి' అంటూ ట్వీట్ చేశారు. అయితే మమతా బెనర్జీ గురువారం ఇంట్లో ప్రమాదవశాత్తు గాయపడినట్లు.. దీంతో వెంటనే ఆమెను కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రికి తరలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఏక్షణంలోనైనా ఎన్నికల కోడ్

ప్రకటించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. నేడో, రెపో షెడ్యూల్ ప్రకటించవచ్చని పేర్కొంటున్నాయి. ప్రకటన తేదీల్లో మార్పు ఏమైనా ఉన్నా ఈ వారంలో షెడ్యూల్ విడుదల కావడం ఖాయమంటూ రిపోర్టులు పేర్కొంటున్నాయి. కాగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా వెలువడనుంది. జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం బృందం పరిశీలన అనంతరం నోటిఫికేషన్ వెలువడాల్సి ఉందని, అయితే ఎన్నికల సంఘం బుధవారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించడంతో ఇక నోటిఫికేషన్ వెలువడడమే తరువాయి అని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం బృందం బుధవారం అక్కడ పర్యటించింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. భద్రతా పరిస్థితిని సమీక్షించిన అనంతరం జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలా? లేక వేర్వేరుగా నిర్వహించాలా? అనే దానిపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

నేడు మల్కాజ్‌గిరిలో మోదీ రోడ్‌షో

హైదరాబాద్(జనంసాక్షి): ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన ఖరారైంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. కేరళ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయంకు రేపు సాయంత్రం 4:50 గంటలకు ప్రధాని చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా మల్కాజ్‌గిరికి వెళ్లనున్నారు. సాయంత్రం 5:15 గంటల నుంచి 6:15 గంటల వరకు మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ వరకు 1.2 కిలోమీటర్లు మోదీ రోడ్‌షో నిర్వహించనున్నారు. రోడ్‌షో అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకోనున్న ఆయన రాత్రికి అక్కడే బస చేయనున్నారు.శనివారం ఉదయం 10:45 గంటలకు రాజ్‌భవన్ నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్న ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నాగర్‌కర్నూల్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 12:45 వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన ముగించుకుని ఒంటి గంటకు నాగర్‌కర్నూల్ నుంచి హెలికాప్టర్‌లో కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు మోదీ తిరుగు ప్రయాణం కానున్నారు.ఈ నెల 18న మరోమారు ప్రధాని మోదీ రాష్ట్రానికి రానున్నారు. జగిత్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. ఈ నెల 5, 6 తేదీల్లోనూ ప్రధానమంత్రి తెలంగాణలో పర్యటించారు. అధికారిక కార్యక్రమాలతో పాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అదిలాబాద్, సంగారెడ్డిలో నిర్వహించిన విజయ సంకల్ప సభల్లో మోదీ పాల్గొన్నారు. మళ్లీ రాష్ట్రంలో మూడు రోజుల పాటు ప్రధాని పర్యటన ఖరారైంది.

కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్, బల్వీందర్

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత ఎన్నికల సంఘం కొత్త ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేష్ కుమార్, బల్వీందర్ సంధులను ఎన్నికల సంఘం నియమించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కమిటీతో సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎన్నికల కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ రాజీనామా చేయడం, అనుప్ చంద్ర పాండే పదవీ విరమణ కారణంగా ఈ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ అయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ గురువారం సమావేశమైంది. కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాక ముందే.. కమిటీ సభ్యుల్లో ఒకరైన కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధరీ పేర్లను బయటపెట్టారు. ఈసీలుగా మాజీ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు మీడియాకు వెల్లడించారు. నూతన ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధిర్‌తో పాటు కేంద్రహోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధిర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది. తొలుత నాకు 212 పేర్లను పంపించారు సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను చెప్పారు. చివరకు పంజాబ్‌కు చెందిన సంధూ, కేరళకు చెందిన జ్ఞానేశ్‌ను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి. ఎంపిక కమిటీలో సీజేఐ సభ్యులుగా ఉండాలి' అని ఆయన పేర్కొన్నారు.గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల సంఘంలో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి.

నివురుగప్పిన నిప్పులా భారత్-చైనా సరిహద్దు

వాషింగ్టన్(జనంసాక్షి): భారత్-చైనా మధ్య సాయుధ ఘర్షణ జరిగే అవకాశాలున్నాయని అమెరికా నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈమేరకు అమెరికాకు చెందిన డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ ముప్పు అంచనాల వార్షిక నివేదికను ఇటీవల విడుదల చేసింది.ఇప్పటికే ఇరు దేశాలు భారీ సంఖ్యలో దళాలను సరిహద్దులకు తరలించాయని పేర్కొంది. "ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు ఇబ్బందికరంగానే ఉంటాయి. సరిహద్దు వివాదం దీనికి ప్రధాన కారణంగా నిలుస్తుంది. 2020 తర్వాత సరిహద్దుల వద్ద చెప్పుకోదగ్గ ఘర్షణలు చోటు చేసుకోలేదు. కానీ, దళాలను మాత్రం భారీగా మోహరించారు. ఇలాంటి సమయంలో చోటు చేసుకొనే అపోహలు, తప్పుడు అంచనాలతో సాయుధ ఘర్షణ ముప్పు పొంచిఉంది" అని డీఎన్ఐ తన నివేదికలో వెల్లడించింది.డ్రాగన్ సైబర్ ఆపరేషన్లకు కూడా పదునుపెడుతుందని అంచనా వేసింది. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకొనే అవకాశాలున్నాయని హెచ్చరించింది. 2020 ఘర్షణ తర్వాత నుంచి భారత్-చైనా సరిహద్దుల్లోన్ప్రాజెక్టులను చాలా దూకుడుగా చేపడుతున్నాయని అమెరికా నివేదికలో పేర్కొన్నారు. ఇరువైపులా ఎల్‌సీఏ వెంట 50,000 మందిని మోహరించినట్లు వెల్లడించారు.ఇస్లామాబాద్ వైపు నుంచి ఏమాత్రం బలమైన కవ్వింపు చర్యలు చోటుచేసుకొన్నా.. భారత్-పాక్ మధ్య సాయుధ ఘర్షణ మొదలయ్యే అవకాశాలున్నట్లు డీఎన్ఐ రిపోర్టు వెల్లడించింది. "భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు 2021 తర్వాత నుంచి కొంత తగ్గాయి. ఈ సమయంలో భారత్ దేశీయ అంశాలపై దృష్టిసారించగా.. పాక్ అంతర్గతంగా మిలిటెంట్ దాడుల కారణంగా ఆందోళన చెందుతోంది. ఈ సమయాన్ని ఏ వర్గం ద్వైపాక్షిక సంబంధాలను బలపర్చుకోవడానికి వినియోగించుకోలేదు. భారత వ్యతిరేక సాయుధ గ్రూపులను బలపర్చిన సుదీర్ఘ చరిత్ర పాక్‌కు ఉంది.ఇప్ప

భారత్ తొలి చంద్రయాన్ మానవ సహిత మిషన్

వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్‌కు సన్మానం

న్యూఢిల్లీ, మార్చి 14 (జనంసాక్షి) : ఢిల్లీలోని దౌలకువా స్ప్రింగ్ డెల్స్ స్కూల్ వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్ కు ఘనంగా సన్మానం చేసిన యాజమాన్యం. గగన్ యాన్ మిషన్ లో నలుగురు వ్యోమగాములలో ఒకరిగా అంగద్ ప్రతాప్ ఎంపికయ్యాడు. స్ప్రింగ్ డేల్స్ స్కూల్ లో బాల్యం నుంచి 2000 సంవత్సరం ఇంటర్మీడియట్ బ్యాచ్ వరకు అంగద్ ప్రతాప్ చదువుకున్నారు. ఆ తర్వాత ఉన్నత చదువులు పూర్తి చేసుకుని 2004లో ఇండియన్ ఎయిర్ ఫోర్సులో పైలట్ పదవి బాధ్యతలు చేపట్టారు. పాఠశాలలో చదువుకునే సమయంలోనే అంగద్ పట్టుదల, అంకితభావం మరియు కష్టపడి పని చేసే వ్యక్తిత్వంతో పాటు క్రమశిక్షణగా మెలిగే విద్యార్థి అంటూ స్ప్రింగ్ డీల్స్ స్కూల్ మేనేజింగ్ బోర్డు చైర్మన్ శంకర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా వ్యోమగామి అంగద్ ను స్కూల్ తరపున మేనేజింగ్ బోర్డ్ చైర్మన్ శంకర్ రెడ్డి, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు ట్రయంఫ్ ఓవర్ ది మూన్- జూనియర్ స్కూల్ ప్రదర్శన, అలాగే సోరింగ్ హై- గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్ విజయాలను ప్రదర్శించే విజువల్ ప్రెజెంటేషన్ చేశారు. వ్యోమగామి అంగద్ మాట్లాడుతూ తను చదివిన స్కూల్ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుని ..భవిష్యత్ తరాలైన ప్రస్తుత స్కూల్ విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ క్రమశిక్షణతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడే విజయం సంకల్పిస్తుందన్నారు. పాఠశాల

భూగర్భగనులలో పైకప్పు ప్రమాదాలను

ముందస్తుగా గుర్తించే ఆధునిక సాంకేతికత

- సింగరేణి చైర్మెన్ అండ్ ఎండి ఎన్.బలరామ్
- ఉన్నతాధికారులకు వివరించిన ఆస్ట్రేలియా బృందం
- ప్రయోగాత్మకంగా ఒక గనిలో ఏర్పాటుకు పరిశీలన

గోదావరిఖని, మార్చి 14, (జనం సాక్షి): భూగర్భ గనులను నూరు శాతం ప్రమాదరహిత గనులుగా రూపొందించడం కోసం సింగరేణి యాజమాన్యం అంతర్జాతీయస్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను పరిశీలిస్తోందని, మేలైన సాంకేతికతను వినియోగించడానికి సింగరేణి సిద్ధంగా ఉందని సంస్థ చైర్మెన్ అండ్ ఎండి శ్రీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. భూగర్భ గనులలో పైకప్పుకూలి జరిగే ప్రమాదాలను నివారించడం కోసం ఆస్ట్రేలియా దేశానికి చెందిన నోమ్ అనే సంస్థ కొత్తగా రూపొందించిన ఆధునిక పరికరాల పనితీరును గురువారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్ లో పరిశీలించిన తరువాత పై ఆయన ఉన్నత స్థాయి అధికారులతో చర్చించారు. భూగర్భగనులలో రక్షణ చర్యలు ఎన్నో తీసుకున్నప్పటికీ అకస్మాత్తుగా పైకప్పు కూలి కార్మికులు మృతిచెందిన సంఘటనలు గతంలో అనేకం జరిగాయి. కాగా ఆస్ట్రేలియాకి చెందిన ప్రముఖ పరిశోధన సంస్థ నోమ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పై కప్పు ప్రమాదాలు జరగకముందే ముందస్తు హెచ్చరికలు జారీ చేసే ఒక యంత్ర విభాగాన్ని రూపొందించారు. దీనివలన పైకప్పు ప్రమాదం జరగకముందే గనిలోని కార్మికులను అధికారులు హెచ్చరిస్తూ ఫ్లాష్ లైటింగ్ ద్వారా కానీ సైరన్ ద్వారా గాని ఇది అప్రమత్తం చేస్తుంది. దీనివలన ప్రమాదాన్ని నివారించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకొని, ప్రాణ నష్టం జరగకుండా చూసే అవకాశం ఏర్పడుతుంది. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సింగరేణి సంస్థలో కూడా వినియోగించాలని కోరుతూ ఆస్ట్రేలియాకి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాథన్ ఓవెన్, జనరల్ మేనేజర్ కేసన్ ఫిన్ లెన్ సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్ బలరాం, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి) ఎస్డిఎం సుభానికి డెమో స్టేషన్ ద్వారా వివరించారు. దీనిపై డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి వెంకటేశ్వర్ రెడ్డి వివరిస్తూ ప్రమాదాల నివారణకు ఇప్పటికే సింగరేణి సంస్థ అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందని, భూగర్భంలో పైకప్పు కిందికి జారడం పైన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే ఈ కొత్త సాంకేతికత వల్ల ప్రమాదాలను నూరు శాతం అరికట్టే అవకాశం ఉందన్నారు. జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి) ఎస్. డి.ఎం సుభాని మాట్లాడుతూఆస్ట్రేలియా బృందం వారు ఇచ్చిన డెమోనిస్ట్రేషన్ ను పరిశీలించామని, దీనిపై ఉన్నత స్థాయిలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

మూత్రపిండాల వ్యాధుల బారిన యువత

- విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్

హైదరాబాద్, మార్చి 14 (జనంసాక్షి) : యువత మూత్రపిండాల వ్యాధి బారిన పడుతున్నారని విరించి హాస్పిటల్ నెఫ్రాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ నాయక్ తెలిపారు. దీనికి 'క్రానిక్ కిడ్నీ డిసీజ్ ఆఫ్ అన్ నోన్ ఆరిజిన్' కారణమన్నారు. ఇది మూత్రపిండాల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతుందన్నారు. దీని మూలాలు అస్పష్టంగా ఉన్నప్పటికీ యువకులలో తీవ్రమైన ఆనారోగ్యానికి దారి తీస్తుందన్నారు. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమన్నారు. కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విరించి హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణమన్నారు. భారతదేశంలో 2020లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందన్నారు. అనేక ఇతర వ్యాధులకు కూడా మధుమేహమే కారణమని చెప్పారు. క్రానిక్ కిడ్నీ డిసిజ్ (సీకేడీ) చికిత్సలో ప్రధానంగా లక్షణాలను గుర్తించాలన్నారు. మందులు, షుగర్, బీపీ, రక్తహీనత, రీనల్ రీప్లేస్మెంట్ థెరపీ పై దృష్టి పెడుతుందన్నారు. ఆర్ఆర్టీ ఉత్తమ రూపం మూత్రపిండ మార్పిడి అన్నారు. డయాలసిస్‌లో హీమోడయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్ ఉన్నాయన్నారు. ఏ డయాలసిస్ అనేది రోగి అవసరాలపై ఆధారపడి ఉంటుందన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా 22న రాష్ట్ర సదస్సు

హైదరాబాద్, మార్చి 14 (జనంసాక్షి) :కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిఎంరేకంఆ ఈ నెల 22న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు వామపక్షాలు ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం మార్చి 14న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. కేంద్ర బిజేపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలకు ముందే '' పౌరసత్వ సవరణ చట్టం-2019" (సిఏఏ) కేంద్ర ప్రభుత్వం అమల్లోకి వచ్చింది. ఈ చట్టం మత రాజకీయ దురుద్దేశ్యాలతో కూడుకొని వున్నది. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో పాటు, సీఏఏను నిరసిస్తూ రాష్ట్ర వ్యాపితంగా విస్తృతంగా క్యాంపెయిన్ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇందులో భాగంగా 2024 మార్చి 22న సాయంత్రం 5.30 గంటలకు సుందరయ్య విజ్ఞానకేంద్రం, కళానిలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించి కార్యాచరణను రూపొందిస్తామని నాయకులు తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలను పక్కదోవ పట్టించడానికి మతోన్మాద విధానాలను ముందుకు తెస్తున్నదని, వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నదని, దాడులకు పాల్పడుతున్నదని, ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయోజనాలకోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతున్నదని, ఈడీ, ఐటీ దాడులు చేయించి ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నదని వామపక్ష నేతలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల్లో చూపుతూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సంపదను వారికి దోచి పెడుతున్నదని, కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్‌లు తెచ్చిందని, నల్ల చట్టాలను తెచ్చి రైతుల నడ్డి విరుస్తున్నదని, బీజేపీ మతోన్మాద, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య మరియు డీజీ నరసింహారావు, సీపీఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నుండి రమ మరియు హనుమేష్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి గోవర్ధన్, ఎం శ్రీనివాస్, ఎంసీపీఐ నుండి జి రవి, ఎస్‌యుసీఐ(యు) నుండి మురహరి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నుండి వేములపల్లి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

జీడబ్ల్యుఎంసి కమిషనర్‌గా అశ్విని తానాజీ వాకడే

వరంగల్ ఈస్ట్, మార్చి 14 (జనం సాక్షి) : జీడబ్ల్యుఎంసి కమిషనర్ గా అశ్విని తానాజీ వాకడేను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్న అశ్విని తానాజీ వాకడే ను బల్దియా కమిషనర్ గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ కమిషనర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఉస్మానియా ఆస్పత్రి వైద్యురాలు మనీషా సాహెకు సన్మానం

హైదరాబాద్, మార్చి 14 (జనంసాక్షి) : టీఎన్జీయూస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.యమ్.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి ప్రొఫెసర్ ఆఫ్ న్యూఫ్రాలజీ డాక్టర్. మనీషా సాహెను ఘనంగా సన్మానించుకున్నారు. 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రతి సంవత్సరం 10 మంది పెద్దలను వారి వారి వృత్తిలో సేవ చేస్తూ కార్యనిర్వాహణ చేస్తున్నందుకు వారిని గుర్తించి సన్మానించారు. హైదరాబాద్ జిల్లా ఆనవాయితీ అనివార్యాల కారణాల వలన డాక్టర్ మనిషా సహాయ ఆరోజు రానందుకు ఈరోజు ఉపాధ్యక్షులు ఉమర్ఖాన్ చేతుల మీదుగా డాక్టర్ మనిషా సాహెయ్‌ని సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, డాక్టర్ రాకేష్ సహేయ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు వైదీక్ శాస్త్ర, ఆసుపత్రి యూనిట్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం, కార్యదర్శి టీ.లక్ష్మి, సభ్యులకు పి. రాజు, డి.వి.కులకర్ణి, ఎస్.అనూప్ కుమార్, శ్రీమతి బి శోభ, ఎస్.మధుసూదన్ మహమ్మద్ నజీర్, ఎన్.సురేఖ, ఎమ్. అఖిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాన్ మాట్లాడుతూ సమాజంలో సేవ చేసే వారిని గుర్తించి సత్కరించడం హైదరాబాద్ జిల్లా ప్రత్యేక అని అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవ సందర్భంగా విచ్చేసిన అతిథులు అందరికీ నమస్సుమాంజలి తెలిపారు.

ఎమ్మెల్యే సారు.. వారిని కాంగ్రెస్‌లోకి తీసుకోకండి!!

- వద్దంటుంటే ప్రాదేయపడి వస్తామనే వారిని ఏమనాలి
- డోర్నకల్ మండలంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మారాలనుకునే వారిపై గరం..గరం..

డోర్నకల్, మార్చి 14(జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీలో పనిచేసే వివిధ పార్టీపదవులు, ప్రజాప్రతినిధులుగా పదవులు అనుభవించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ పట్టణ అధ్యక్షులు సుమీర్ చంద్ జైన్ తేల్చి చెప్పారు.డోర్నకల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారిని తీసుకుంటే కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేయడం వలన ఎమ్మెల్యే ఎలక్షన్ లో 53 వేల ఓట్ల మెజార్టీ వచ్చిందని, ఇప్పుడు చేరాలని రకరకాల ప్రయత్నాలు చేస్తున్న వారంతా అవకాశవా దులని, కాంగ్రెస్‌ను ఓడించడానికి కష్టపడిన వారేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని పార్టీ సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మానం కాపీని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కు పంపినట్లు తెలిపారు. అధికారం ఎటువైపు ఉంటే అటు వచ్చేవారిని, వద్దంటున్న ప్రాదేయపడి మీ..పార్టీలోకి వస్తామంటూ బ్రతిమిలాడే వారిని ఏమనాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు భూక్య తారాచంద్ నాయక్, శీలం శ్రీను, బుట్టి అశోక్, సాధనాల వెంకటేశ్వర్లు, ఖాదర్ బాబా, బుట్టి విజయ్ కుమార్, కిట్టు, చౌడం మహేష్, దేశపోయిన చొక్కాలు, బరిగల రాంబాబు, ఫరీద్, ఆర్వి ప్రవీణ్, దాసరి విజయ్, వినోద్, వీరస్వామి, పాషా, సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై జనంసాక్షి ఉక్కుపాదం

- బంగారు వ్యాపారి భూ కబ్జాపై కదిలిన అధికార యంత్రాంగం
- ఫ్రీ కాస్ట్ తొలగింపు, హద్దులు గుర్తించి పిల్లర్లు పాతిన వైనం

జనంసాక్షి ఎఫెక్ట్

ఆర్మూర్,మార్చి 14 (జనం సాక్షి): బంగారం లాంటి భూమి కబ్జా అంటూ జనం సాక్షిలో దిన పత్రికలో వచ్చిన వరుస కథనాలకు అధికార యంత్రాంగం స్పందించింది. ఎన్ హెచ్ 44 ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కామారెడ్డి ఆదేశాల మేరకు పిఏ పవన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారి స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసిన కంచెను తొలగించారు.జాతీయ రహదారికి సంబంధించిన భూమేనని జనాలకు తెలిసేందుకు పిల్లర్లను పాతారు.గత రెండు నెలలుగా జాతీయ రహదారి 44ను ఆనుకొని సర్వే నెంబర్ 196, 197, 199 లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నష్టపరిహారం పొందిన బంగారు వ్యాపారి మళ్లీ భూ కబ్జాకు పాల్పడిన ఘటనను వెలికి తీసింది. జాతీయ రహదారి అధికారులు, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేసి నివేదిక సమర్పించడంలో జాప్యంలోని పొరపాట్లను గుర్తించి ప్రభుత్వ భూములను కాపాడటంలో ముందడుగు వేసింది. బంగారు వ్యాపారి వ్యవహార శైలి పోతే లక్షలు.. వస్తే కోట్ల భూమి.. అనేంతలా అత్యాశగా వ్యవహరిస్తూ నష్టపరిహారం పొందిన మళ్లీ భూమి తనదేనంటూ కబ్జాకు పాల్పడడం దుశ్చర్యకు పరాకాష్టగా నిలిచింది. జాతీయ రహదారి అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ బందోబస్తు ఏర్పాటుతో కబ్జా చేసిన ఫ్రీ కాస్ట్ ను తొలగించి, ఎన్ హెచ్ 44 గుర్తును తెలిపేలా పిల్లర్లు పాతి, ప్రజల అవసరాలకు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వారి ఆధీనంలోకి తీసుకున్నారు.

భూ కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం

ఎన్ హెచ్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కబ్జాకు గురైన స్థలంలోని ఫ్రి కాస్ట్ కంచెను తొలగించాం.ఎన్ హెచ్ యాక్ట్ 2002 ప్రకారం భూకబ్జాకు పాల్పడిన వ్యక్తికి నోటీసులు అందించాం.ఎటువంటి స్పందన రాకపోవడంతో రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలతో, జాతీయ రహదారుల బృందం భూకబ్జా స్థలాన్ని స్వాధీన పరచుకొని, పిల్లర్లు పాతడం జరిగింది. జాతీయ రహదారికి సంబంధించిన స్థలాన్ని ఎవరు కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం. జాతీయ రహదారి స్థలంపై కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– జాతీయ రహదారి అధికారి పవన్

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15 మార్చి 2024

దళితుల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు కాన్షీరామ్

యుగయుగాలుగా తరతరాలుగా భారతదేశ అన్ని పీడిస్తున్న సమస్య హక్కుల వివక్షత. భారతదేశాన్ని కుల వివక్షత నుంచి విముక్తి చేయటానికి ఎందరో మహానుభావులు తమదైన శైలిలో ఎన్నో ఉద్యమాలు చేశారు. వారిలో ప్రముఖులు జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహూ మహారాజ్, పెరియర్ ఇ.వి.రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్ వంటి వారు భారతదేశాన్ని కుల వివక్షత నుంచి విముక్తిపరచుటకై ఎన్నో అధ్యయనాలు చేశారు. వీరి బాటలోనే నడిచిన మరో ప్రముఖ సామాజిక రాజకీయ వేత్త కాన్సీరామ్. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ బలమైన రాజ్యాంగం రచించినప్పటికీ రాజ్యాధికారాని ఉన్నత కులాల వారు మాత్రమే చలాయిస్తున్నారు. బడుగు బలహీన వర్గాలు వారైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారు 85% ఉన్నప్పటికీ వారు ఓటర్ లాగే మిగిలిపోతున్నారు కానీ పరిపాలనలో భాగస్తులు కావడం లేదు అనే ఉద్దేశంతోటి, కింది కులాల వారికి రాజ్యాధికారం దక్కాలని ఉద్దేశంతో ఉద్యమాన్ని ప్రారంభించిన మహనీయుడు కాన్షిరాం.కన్షిరామ్ (1934-2006) భారతదేశంలోని ప్రముఖ రాజకీయ నాయకుడు, దళితుల హక్కుల ఛాంపియన్, మరియు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) స్థాపకుడు. దళితుల రాజకీయ శక్తిని సమీకరించడానికి, సామాజిక న్యాయం సాధించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు.1934 లో పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ లోజన్మించారు.1970లలో రాం మనోహర్ లోహియా స్థాపించిన సోషలిస్ట్ పార్టీలో చేరారు. ఆ తర్వాత రామ్ మనోహర్ లోహియా విధి విధానాలు నచ్చక 1970 వ సంవత్సరంలో బహుజన సమాజ్ అనే సంస్థను స్థాపించారు. 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారు. బహుజన సమాజ్ పార్టీ ద్వారా దళితులలో వెనుకబడిన వర్గాలలో ముస్లింలలో రాజకీయ చైతన్య నింపారు. కాన్షిరాం బహుజన్ సమాజ్ సిద్ధాంతం ప్రకారం భారతీయ సమాజం హిందువులు మరియు ముస్లిం అనే రెండు వర్గాలుగా విభజించబడలేదు, బహుళ జాతి సమాజంగా విభజించబడింది. బహుజనులు అంటే దళితులు ముస్లింలు మరియు

ఇతర వెనుకబడిన వర్గాలు భారతీయ జనాభాలో ఎక్కువ మందిని కలిగి ఉన్నారు. అంటే 85% మంది కానీ వారు రాజ్యాధికారానికి దూరం అవుతున్నారు. వారిని రాజకీయ చైతన్యంతో రాజ్యాధికారం చేపట్టే ఉద్దేశంతో బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించటం జరిగిందని అనేక ప్రసంగాల్లో తెలియజేశారు.1993 లో ఉత్తరప్రదేశ్ లో బీఎస్పీ పార్టీ కీలక పాత్ర పోషించింది ఆ సంవత్సరం జరిగిన శాసనసభ ఎన్నికలలో బీఎస్పీ 67 స్థానాలు గెలుచుకొని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. 1995లో కాన్షీరాం రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత కాన్సీరామ్ సామాజిక న్యాయం కోసం పోరాటం చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మాయావతిని కాన్సిరాం తన రాజకీయ వారసురాలుగా ఎంచుకున్నారు మాయావతి నేతృత్వంలో బహుజన్ సమాజ్ పార్టీ ఉత్తరప్రదేశ్లో అధికారంలోకి వచ్చి దళిత హక్కుల కోసం పోరాటం కొనసాగించంది. దళితుల ఓట్లను ఒకే తాటిపైకి తీసుకురావడంలో విజయం సాధించారు.బీఎస్పీని భారతదేశంలోని ప్రధాన రాజకీయ శక్తులలో ఒకటిగా మార్చారు.ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో బీఎస్పీ అధికారంలోకి రావడానికి దోహదపడ్డారు. కుటుంబ రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించబడ్డారు.బీఎస్పీలో అవినీతి పెరిగిందని ఆరోపణలు ఎదుర్కొన్నారు.దళితుల రాజకీయ శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషించారు.సామాజిక న్యాయం కోసం పోరాడే రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. బీఎస్పీని దళితుల రాజకీయ పార్టీగా స్థాపించారు.పార్టీ రాజ్యాంగంలో "బహుజన సమాజ్" సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారు.దళితులతో పాటు, ముస్లింలు, మద్దతును కూడా పార్టీకి పొందేందుకు కృషి చేశారు.కన్షిరామ్ భారతీయ రాజకీయాలపై తనదైన ముద్ర వేశారు. దళితుల హక్కుల కోసం పోరాడటంలో ఆయన చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ గుర్తుంచుకోతగిన వ్యక్తి 2006లో కాన్సీరామ్ మరణించినప్పటికీ ఆయన భావాలు బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలు ఇప్పటికే కొనసాగుతూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ బహుజన్ సమాజ్వాస్ పార్టీ ని పోటీ చేసి ఎన్నికలలో బహుజనులను ప్రభావితం చేయుటలో తనదైన ప్రతిభను కనపరిచారు దీనికి గల కారణం కాన్సిరాం రాజకీయాల్లో బహుజనులకు వేసిన పెద్దపీట బహుజన్ సమాజ్ పార్టీ రాబోయే ఎన్నికల్లో కూడా బహుజనులు తమదైన శైలిలో చైతన్యవంతులవుతూ నేడున్న ప్రాంతీయ రాజకీ య పార్టీలు అత్యధిక ఉన్నత కులాల వారి చేతిలో ఉండటం బహుజనులకు ఎన్నికలలో ఆ పార్టీ లోనే సీట్లు కేటాయించకపోవడం ఇంకా బహుజనలో రాజకీయపరమైన చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఇప్పుడిప్పుడే వెనకబడిన దళిత ముస్లిం మైనార్టీ సామాజిక వర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని కాంక్ష రావటం కొంతమంది సమాజ్ పార్టీ వైపు అడుగులు వేయటం గర్వకారణంగా చెప్పవచ్చు.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

విద్వేషం విధ్వంసానికి దారి!

విద్వేషంతో ఏమీ సాధించలేము. విద్వేషం అనేది ఒక వ్యవస్థను, నాగరిక సమాజాన్ని విధ్వంసానికి గురిచేస్తుంది. నేడు ప్రపంచం విద్వేషం ను కాదు, ప్రేమ, శాంతి ని కోరుతున్నది. ఇజ్రాయిల్ విద్వేషం తో గాజా ను, అక్కడి ప్రజలను నాశనం చేసింది. పాలస్తీనీయులను పగ పట్టినట్లు చేసింది. వందలాది మంది పసి పిల్లలు, వైద్యం, తిండి లభించక అల్లాడి పోయిన, మృత్యువు వాత పడిన దృశ్యాలు చూసాము. ఇంకా గాజా ఆకలి కేకలు ప్రపంచానికి వినిపిస్తూనే ఉన్నాయి.అటు రష్యా కూడ ఉక్రెన్ మీద రెండు ఏండ్ల తో విద్వేషపూరిత యుద్ధం చేస్తున్నది. మన భారతీయులు కూడ దీని వల్ల ఎంతో నష్టపోయారు.

మణిపూర్ పట్టలేదు!

మన దేశం లోని మణిపూర్ పరిస్థితి కూడ రెండు వర్గాల ప్రజల మధ్యన నెలకొన్న విద్వేషం తో నేటికీ రగులుతూనే ఉన్నది. వందలాది మంది మరణించారు. ప్రార్థన మందిరాలు, విద్యా సంస్థలు, గృహాలు, ఆస్తులు విద్వేశాల ఫలితంగా విధ్వంసానికి గురి అయ్యాయి. యువతుల నగ్న ఊరేగింపు, అత్యాచారం, మనుషుల్లో విద్వేషం కారణంగా మృగాలు చేరి ఎంతటి, నీచపు స్థితికి పరిస్థితి ని దిగజార్చాయో స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రపంచం అంతా ఖండించింది. మన పీఎం ఇంతవరకు మొత్తం దేశం నా కుటుంబం అని చెప్పుకుంటారు, కాని మణిపూర్ కుటుంబం దగ్గరికి వెళ్లి ఓదార్చలేదు! ఎందుకు? ఆయనే సమాధానం చెప్పాలి!భారత్ లో మొదటి సారి 378 రోజుల రైతుల ఆందోళనలు,750 మంది ఊపిరి కోల్పోయిన పరిస్థితి ని దేశం, ప్రపంచం చూసింది. ఇప్పుడు మరో సారి ఆందోళన ప్రారంభం అయి 28 రోజులు దాటినా ప్రభుత్వం వారిమీద ద్వేషం తో వారి ఎమ్మెస్పి, తదితర డిమాండ్లను అంగీకరించడం లేదు. పైగా శత్రువుల మీద దాడి చేసినట్లు, డ్రోన్ల తో స్మోక్ బాంబులతో,రబ్బర్ బుల్లెట్ల తో దాడులు చేయడం జరుగుతుంది. సిఏఏ ను అమలు చేయడం కూడా దేశంలోని ఒక సామాజిక వర్గం వారిని విద్వేషం తో ఇబ్బంది పెట్టడం, అవమానాలకు గురిచేయడం కోసమే అంటే అతిషయోక్తి కాదు!మైనారిటీ ల మీద విద్వేషం, ఆదివాసీలు, దళితుల మీద విద్వేషం తో దాడులు, అత్యాచారాలు, హత్యాచారాలు, గత పది ఏండ్లుగా చర్విత చరణంగా ఇదే పరిస్థితి ఉంది.గణఅంకాలు ఒక్క సారి పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయి.

ఉసి గొలిపే రాజకీయాలు!

కేవలం విద్వేషాలు ఉసిగొలిపే రాజకీయాలు ఇప్పుడు దేశంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతల ద్వారా పార్లమెంట్ ఎన్నికలు త్వరగా జరుగనున్న నేపథ్యంలో విస్తరించే కుట్ర జరుగు తుంది. ఇప్పటికే నేతల మాటలు, ఉపన్యాసాలు మనం చూస్తున్నాము. విద్వేషం అనేది పర్యావరణ విధ్వంసం కన్నా మనిషి జీవితాన్ని అతలా కుతలం చేస్తుంది. విద్వేషం అనేది మనిషి మనుగ డను పూర్తిగా సర్వనాశనం చేస్తుంది. మనుషుల్లో ప్రశాంతతను లేకుం డా చేస్తుంది. అందుకే విద్వేషరాజకీయాలకు దూరం గా ఉండ డమే కాదు! అలాంటి రాజకీయాలకు మనుగడ లేకుండా చేయాలి! బుద్ధి జీవులు అందుకు చిత్తశుద్ధి తో సిద్ధం కావాలి! కంకణ బద్దులు కావాలి!

విద్వేషం ఒక జీవన విధ్వంసం!

విద్వేషం అనేది ఒక జీవన విధ్వంసానికి దారి లాంటిది. మన దేశంలో, ప్రపంచంలో ఇందుకు సంబంధించి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.బుల్ డోజర్లతో ఒక సామాజిక వర్గం ఇండ్లు కూల్చడం, వారిని పూర్తిగా రోడ్డు మీదికి తీసుకుని రావడం లాంటి సంఘటనలు, ఇద్దరు యువకులను వారికి సంబంధం లేని ఆరోపణలతో ఒక జీవులో బందించి సజీవ దహనం చేయడం, ఇద్దరు ఆదివాసీలను గొడ్డు మాంసం తిన్నారని హత్య చేయడం, ఒక ఆదివాసీ యువకుడి మీద మూత్రం పోసి, కొట్టడం, లాంటి సంఘటనలు, ఒక యువతి పైన పట్ట పగలు ముగ్గురు బీజేపీ ఐటి సెల్ యువకులు యూనివర్సిటీ కాంపెస్ లో అత్యాచారం చేయడం, నిన్నటికి నిన్న ఢిల్లీలో రోడ్డు మీద నమాజ్ చదువుతున్న వారిని ఒక ఏసీపీ బూటు కాలుతో తన్నుకుంటూ, హంగామా చేయడం, నడుస్తున్న రైలులో ఒక సామాజిక వర్గం కు చెందిన ఇద్దరిని పేరు అడిగి మరీ కాల్చి చంపిన కానిస్టేబుల్ చర్య, విద్వేషం కాకుంటే, ఇంకేమిటి? ఇంత విద్వేషం అంతా అధికారం కోసమే కదా?

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మోడీ ప్రభుత్వ ఎత్తుగడను వ్యతిరేకించండి!

11 డిసెంబర్ 2019న పార్లమెంటు ఆమోదించిన పౌరసత్వ (సవరణ) చట్టం (సిఏఏ)ని శీఘ్రంగా అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ, అది కొనసాగించలేకపోయింది. నాడు దేశవ్యాప్తంగా భారీ నిరసనల కారణంగా దానిని నిలిపివేయవలసి వచ్చింది. అదేవిధంగా ప్రపంచ మహమ్మారి కరోనా కూడా కొంత కలిసి వచ్చింది. ఇప్పటి వరకు, పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) కి సంబంధించి సుప్రీంకోర్టులో వివిధ కేసులపై మోడీ ప్రభుత్వం స్పందిస్తూ, సిఏఏ కి సంబంధించిన రూల్స్ ఇంకా రూపొందించబడలేదు అని తెలియజేసింది. ఈ నేపథ్యంలోనే, రామ మందిర ప్రతిష్ఠాపన కొనసాగింపుగా, ఎన్నికల నోటిఫికేషన్ ముందు రోజున ముస్లింలకు వ్యతిరేకంగా గరిష్ట మెజారిటీ హిందుత్వ వాదాన్ని రెచ్చగొట్టి సృష్టించే లక్ష్యంతో, 11 మార్చి 2024న, మోడీ ప్రభుత్వం. పౌరసత్వ సవరణ చట్టం(సి ఏ ఏ)పై పెండింగ్‌లో ఉన్న అనేక కేసులపై సుప్రీంకోర్టు ఇంకా నిర్ణయం తీసుకోనప్పటికీ, పౌరసత్వ సవరణ చట్టం రూల్స్, 2024 నోటిఫికేషన్‌తో ముందుకు వచ్చింది.

సహజంగానే, పౌరసత్వసావరణ చట్టం(సి ఏఏ)2014కి ముందు భారతదేశానికి వచ్చిన ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ నుండి 6 ముస్లిమేతర కమ్యూనిటీలకు (బౌద్ధులు, క్రైస్తవులు, జైనులు, హిందువులు, పారసీకులు, సిక్కులు)భారతీయ పౌరసత్వాన్ని పొడిగిస్తుంది, అయితే ముస్లింలను పూర్తిగా మినహాయించింది. 2019-20లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలు, సంస్థలు మరియు ఉద్యమాలు బహుముఖంగా విస్తృతంగా జరిగాయి. ముస్లింలను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్న ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించాయి. అంతేకాకుండా ఉద్యమకారులు దీని వెనుక ఉన్న మతతత్వ హిందూ రాజ్య లేక దేశ ఎజెండాను బహిర్గతం చేసారు. 2019 పౌరసత్వ సవరణ చట్టం(సిఏఏ) పౌరసత్వ చట్టం1955ను ఉల్లంఘించడమే కాకుండా, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వ హక్కుతోపాటు ఆర్టికల్ 25 నుండి 28 వరకు వివరించిన విధంగా రాజ్యాంగం యొక్క లౌకిక స్వభావాన్ని బలహీనపరుస్తుంది. భారత రాజ్యాంగం ప్రకారం, పౌరసత్వం మతపరమైనదికాదు- రాజ్యాంగం మతం పట్ల తటస్థమైనది . పౌరసత్వానికి మతాన్ని చొప్పించడం రాజ్యాంగం యొక్క ప్రాథమిక లక్షణానికి విరుద్ధంగా ఉంటుంది. ఆర్ఎస్ఎస్ ఆదేశాల ప్రకారం ఆర్టికల్ 370 రద్దు, కూల్చివేసిన బాబ్రీ మసీదు స్థలంలోనే రామమందిరాన్ని నిర్మించి ప్రారంభించడం, ఏకీకృత పౌరస్మృతి(యూనిఫాం సివిల్ కోడ్) మొదలైన ముస్లిం వ్యతిరేక మరియు ఇస్లామోఫోబిక్ ఎత్తుగడల పరంపర కొనసాగింపుగా, మోదీ పాలన ఇప్పుడు దాని 'మిషన్ 400' సాధించడానికి మెజారిటీ పోలరైజేషన్‌ను వేగవంతం చేస్తోన్నది.అంటే రాబోయే ఎన్నికల్లో పార్లమెంటులో 400 సీట్లను కైవసం చేసుకోవడం దాని లక్ష్యం. ఇప్పుడు, సార్వత్రిక ఎన్నికల ముందు, మోడీ ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం(సి ఏ ఏ) నిబంధనలను హడావిడిగా నోటిఫై చేయడంతో, భారతదేశం అంతటా నిరసనలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని ప్రతిపక్షాల పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ రాష్ట్రాల్లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏను) అమలు చేయబోమని ప్రకటించాయి. అయితే, ఇప్పటికే నోటిఫై చేసిన నిబంధనల ప్రకారం ఇది కష్టంగా కనిపిస్తోంది. పౌరసత్వ సవరణ చట్టం(సి ఏ ఏ) రూల్స్, 2024 ప్రకారం, పౌరసత్వ సవరణ చట్టం అమలు ప్రక్రియ మొత్తం కేంద్రంలోని కార్పొరేట్-కాషాయ ఫాసిస్ట్ పాలన యొక్క దృఢమైన పరిపాలనా పట్టులో ఉంది. దరఖాస్తులను స్వీకరించడం నుండి, వాటి ప్రాసెసింగ్ నేపథ్యంతో పాటు పౌరసత్వం మంజూరు చేయడం వరకు, పౌరసత్వం మంజూరు చేయడం వంటి మొత్తం ప్రక్రియలు, సెన్సస్ ఆపరేషన్స్ అధికారులు, ఇంటిలిజెన్స్ బ్యూరో(ఐబి) అధికారులు, పోస్ట్ మాస్టర్ జనరల్ మరియు ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ అధికారులతో కూడిన కమిటీలకు అప్పగించబడతాయి. అన్నీ ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి. కేంద్రం రాష్ట్రాన్ని సంప్రదించాల్సిన 2009 పౌరసత్వ నిబంధనలు ఇప్పుడే నోటిఫై చేయబడిన పౌరసత్వ సవరణ చట్టం నిబంధనల ప్రకారం పూర్తిగా ఉల్లంఘించబడ్డాయి.

నిస్సందేహంగా, నయా ఉదారవాద కాలంలో ఫాసిజం ప్రపంచ స్థాయిలో ఇస్లామోఫోబియాను దాని సైద్ధాంతిక ప్రాతిపదికగా సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నది. యూరోప్ అంతటా, అమెరికాలో, పాలస్తీనియన్ల జియోనిస్ట్ నిర్మూలనలో మరియు ఆసియాలోని అనేక దేశాలలో "డి-ఇస్లామైజేషన్" మరియు "ముస్లిం వ్యతిరేకత" అనేది మొత్తం నయా-ఫాసిస్ట్ పార్టీలు మరియు పాలక పాలనలలో ఇష్టమైన ఇతివృత్తంగా మారింది. మరియు భారతదేశంలో, ఈ దుర్మార్గపు చర్యలో ఆర్ఎస్ఎస్/ భాజపా గత కాలం నుండి పెద్ద ఆచార్యుడుగా వ్యవహరిస్తున్నారు. భారత్‌లోని పొరుగు దేశాల్లో మైనారిటీలపై జరుగుతున్న అణచివేతపై మొసలి కన్నీరు కారుస్తున్న ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు, మయన్మార్ నుంచి అత్యంత వేధింపులకు గురవుతున్న రోహింగ్యా శరణార్థులు, పాకిస్థాన్‌కు చెందిన అహ్మదీలు, తమిళనాడులోని శిబిరాల్లో మగ్గుతున్న వేలాది మంది శ్రీలంక శరణార్థులు భారత పౌరసత్వం కొరకు ఉన్నారు . ఇందులో ప్రమేయం ఉన్న ఆర్ఎస్ఎస్ /భాజపా ఫాసిస్ట్ ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేయడం మరియు ఈ ముస్లిం వ్యతిరేక చర్యను ప్రతిఘటించడం మరియు ఓడించడం ప్రజాస్వామ్యవాద మరియు అభివృద్ధి కాముకుల ప్రజలందరిపై ఉంది.

పౌరసత్వ సవరణ చట్టం (సి సి ఏ) యొక్క పరిణామాలు ఎన్ ఆర్ సి (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్, ఇది అస్సాంలో మాత్రమే 4 మిలియన్ల పౌరసత్వాన్ని తీసివేయగలదని భావిస్తున్నారు) అది భారతదేశాన్ని మార్చగలదు (ఇప్పుడు మతం ఆధారంగా "ప్రజాస్వామ్య తల్లి"గా పౌరసత్వం మార్కెట్ చేయబడుతోంది), ఫాసిస్ట్ భయాందోళనల యొక్క నిజమైన గదిలోకి, లక్షలాది మంది ప్రజలు కనీస స్థితిలేని, శరణార్థులు ఉన్నారు. వారికి మానవ ప్రాథమిక మానవ హక్కులు కూడా లేని "ఆశ్రయం కోరేవారు" లేదా "చొరబాటుదారులు" అవుతున్నారు. ఫాసిస్ట్ రాజ్యాధికారం మరియు కాషాయ కార్పొరేట్ గుండాల వీధి అధికారం రెండింటి దయతో, గుండాలచే నిర్వహించబడుతున్నది. భారతదేశంలోని చాలా మంది ముస్లిం వలసదారులు బలవంతంగా బహిష్కరించబడతారని లేదా ఇప్పటికే పని చేయడం ప్రారంభించిన తరలింపు కేంద్రాలు నిర్బంధ కేంద్రాలు("డిటెన్షన్ సెంటర్ల)లో" ఉంచబడతారనే భయం కూడా అణగారిన ముస్లిం వర్గాల్లో ఉంది.

పీజే జేమ్స్
సిపిఐ (ఎం ఎల్)రెడ్‌స్టార్ జనరల్ సెక్రటరీ
స్వేచ్ఛానుసరణ: మన్నవ హరిప్రసాద్,
పోలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ (ఎం.ఎల్)
రెడ్ స్టార్

పాయల్ మాటే ఫైనల్!

పాయల్ శంకర్ మాటకే బీజేపీ హై కమాండ్ విలువ ఇచ్చింది. సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావును పక్కనపెట్టి.. ఇటీవల బీఆర్ఎస్ నుంచి పార్టీలోకి వచ్చిన గొడెం నగేశ్ కు టికెట్టు కేటాయించింది. టికెట్ల కేటాయింపులో తన పాత్ర ఏమీ లేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే చెబుతున్నా.... శంకర్ తెరవెనుక మంత్రాంగం వల్లనే నగేశ్ పార్టీలో చేరిన నాలుగు రోజుల్లోనే బీజేపీ టికెట్టు సాధించినట్టు స్పష్టమవుతున్నది. అయితే ఇప్పుడు సోయం బాపురావు నెక్స్ట్ స్టెప్ పై ఆసక్తి నెలకొన్నది. ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరుగుతుండగా... హస్తం హై కమాండ్ మాత్రం ఆయనకు అవకాశం ఇచ్చేది లేదని స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

ఆది నుంచీ విభేదాలు

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావుల మధ్య ఎప్పటి నుంచో విభేదాలు ఉన్నాయి. అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సోయం ఓడిపోయారు. అప్పుడే కాంగ్రెస్ నుంచి వచ్చిన సోయం బాపురావు 2019లో బీజేపీ టికెట్టు సాధించి ఎంపీగా ఎన్నికయ్యారు. అయితే పార్టీలో పాయల్ శంకర్ అధికారాలకు కత్తెర వేయాలని సోయం బాపురావు ట్రై చేసినట్టు ఆరోపణలున్నాయి. అంతేకాకుండా ఇచ్చోడకు సంబంధించిన ఓ భూ వివాదంలో పాయల్ శంకర్ కొడుకుపై సోయం బాపురావు కేసు పెట్టేందుకు సైతం సిద్ధమయ్యారు. ఆ వివాదం ఎలాగోలా ముగిసినా.. వీరిద్దరి మధ్య విభేదాలు మాత్రం బలపడ్డాయి.

కొంపముంచిన 'ఎంపీ ల్యాడ్స్' వ్యాఖ్యలు

సొంత ఇల్లు కట్టుకోవడానికి, కొడుకు పెండ్లి చేసుకోవడానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు వాడుకున్నాను అని ఓ సమావేశంలో సోయం బాపురావు చేసిన వ్యాఖ్యలే ఆయనకు టికెట్టు రాకపోవడానికి ఒక కారణంగా తెలుస్తున్నది. ఈ వ్యాఖ్యలను ఆయన ప్రత్యర్థులు వైరల్ చేశారు. ఆ తర్వాత తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కావాలనే దానిపై రాద్దాంతం చేస్తున్నారని సోయం బాపురావు వివరణ ఇచ్చినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ వ్యాఖ్యలతోపాటు సోయంబాపురావు వ్యవహార శైలిని బీజేపీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి.. ఆయన కు టికెట్టు రాకుండా చేసినట్టు తెలుస్తున్నది.

గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒప్పించి...

సోయం బాపురావుకు టికెట్టు రాకుండా, ఇతరులకు వచ్చేలా పాయల్ శంకర్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలను ఒప్పించినట్లు తెలుస్తున్నది. సోయం బాపురావుకు ఈ సారి టికెట్టు ఇచ్చే అవకాశాలు తక్కువేనని మొదట అధిష్ఠానం ద్వారా సంకేతాలు ఇప్పించినట్లు తెలిసింది. దీంతో పలువురు ఎస్టీ నేతలు ఆదిలాబాద్ టికెట్టు కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. అభినవ్ సర్దార్, రాజేశ్ బాబు వంటి వారు క్షేత్రస్థాయిలో ప్రచారమూ ప్రారంభించేశారు. ఆదివాసీ శ్రీ లేఖ పేరుతో ఫ్లెక్సీలుకూడా ఏర్పాటయ్యాయి. అయితే వీరిలో ఎవరికి టికెట్టు వచ్చినా మిగతా ఎమ్మెల్యేలు, ఢిల్లీ హైకమాండ్ నుంచి మద్దతు కష్టమేనని పాయల్ శంకర్ గ్రహించారు. అందుకు మాజీ మంత్రి, మాజీ ఎంపీ గొడెం నగేశ్ ను పార్టీలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ముందుగా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబులను ఒప్పించినట్లు తెలిసింది. ఆ తర్వాత ఢిల్లీ హైకమాండ్ తో చర్చలు జరిపించినట్లు సమాచారం. ఐదు రోజుల క్రితమే నగేశ్ కు టికెట్ కన్ఫామ్ చేశాక.. నాలుగు రోజుల క్రితం ఆయన పార్టీలో చేరినట్లు తెలుస్తున్నది. అయితే నగేశ్ పార్టీలో చేరడం నచ్చని కొందరు బీజేపీ 'సోకాల్డ్ సీనియర్లు' ఆయన అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. భైంసా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో ఎంఐఎంకు ఓటు వేశారంటూ తీవ్రంగా ప్రచారం చేశారు. ఆయనకు టికెట్టు ఇస్తే పార్టీకి సహకరించేది లేదని స్పష్టం చేశారు. అయినా వీటిని పరిగణనలోకి తీసుకోని అధిష్ఠానం.. నగేశ్ కే టికెట్టు కన్ఫామ్ చేసింది. ఆయనకు విజయాన్ని అందించే భారాన్ని నలుగురు ఎమ్మెల్యేలపై వేసినట్లు తెలిసింది.

- ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్ట్
9640466464

సం'భావన' సమర్పణ!

లీడరుకు లీడరుకూ మధ్య, పార్టీకి పార్టీకి నడుమ కోపతాపాలు, కడుపు మంటలు, దురాశా ద్వేషాలు ఎట్సెట్రా నేపథ్యంతో బూతులు రొటీన్. ఎలక్షన్ల టైంలోనైతే మరీనూ. నువ్వు తమలపాకుతో కొడితే, నేను తలుపు చెక్కతో కొడతానని హూంకరిస్తారు. ఎటొచ్చీ తెలివిగా ప్రజాప్రయోజనాల కోసమే అని చెప్పుకొస్తారు. తమలో ఉప్పొంగే లావాకు మరో రూపం ఇవ్వలేక తిట్ల డోసు పెంచుతారు. రూలింగ్ వారికి అపోజిషన్ వారు, అపోజిషన్ వారికి రూలింగ్ వారు ఇచ్చే సం"భావన" ఇది. దాచుకుంటే కడుపు ఉబ్బి పోతుందనే ఎప్పటికప్పుడు మోఖా చూసుకొని పరస్పరం సమర్పణ చేస్తుంటారు. సాంప్రదాయినీ, సుప్పినీ, సుద్ధపూసనీ-తగ్గేదేలే అనే వెండి, బుల్లి తెరల హైలైట్స్, ఆధ్యాత్మికవేత్తల "అయిపాయే" ముక్తాయింపులు తమ ముడిసరుకు అవుతాయి ఫాలోయర్స్ కు. సాధారణ జనంలో ఉనికిలో ఉండే తెలంగాణ అల్టిమేట్ తిట్ల నేతలకు నేతలకు మధ్య అల్టిమేటం అవుతున్నాయి. తెలంగాణ నెటివిటీ పాలనలోనూ వ్యాప్తి సుసంపన్నం కావాలి. విపక్షాలూ అందుకు పాటుపడాలి.

దేశంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ బెస్ట్ కమ్యూనికేటర్లు. వాళ్ళ ఉపన్యాసాలు సగటు పౌరుల మదికి నేరుగా చేరుతాయి. తమ "లైను" ఏదైనా, అందుకు తగ్గట్టుగా జనాన్ని మలుచుకుంటారు. కేసీఆర్ పరంగా ఈ అంశం 2001 నుంచి తెలంగాణలో బాగా ఎస్టాబ్లిష్ అయింది. కనుచూపు మేరలో, చెవిని తాకే చేరువలో ఇలా ఇంక ఎవరున్నారు? అనే ప్రశ్న/సందేహానికి ఎనుముల రేవంత్ రెడ్డి జవాబయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా మెజారిటీ పబ్లిక్ ను తన వాక్పటిమతో సమ్మోహన పరిచారు. తెలంగాణ నేటివిటీ ఉట్టిపడే కేసీఆర్ యాస/భాషకు ఏమాత్రం తీసిపోకుండా జన భాషనే రేవంత్ ప్రయోగించారు.

ఇద్దరు వ్యక్తుల మధ్య, సమూహంలో, ఊరిలో ప్రజలు సంభాషించుకునే విధంగానే ప్రసంగాలు చేశారు. ఆ విధంగా పబ్లిక్ తో ఎంతలా అంటే కేసీఆర్ సర్కారునే దించేసేంతలా బాగా కనెక్ట్ అయ్యారు. కోటానుకోట్ల మంది తన స్పీచులు వినేలా, సరాసరి 93 లక్షల మంది ఓట్లు వేసేలా ఆకట్టుకున్నారు. ఆ ఊపులో ఒక్క ఉదుటున సీఎం అయ్యారు. తిట్ల దండకంలో కేసీఆ

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు దొరకడం లేదు

- మల్కాజిగిరిలో ప్రధాని రోడ్ షోను విజయవంతం చేయాలి
- ఈటల రాజేందర్

మల్కాజిగిరి, మార్చి14(జనం సాక్షి)

భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాలని మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.శుక్రవారం నరేంద్ర మోడీ మల్కాజిగిరిలో రోడ్‌షో చేయనున్న నేపథ్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నరేంద్ర మోడీ నాయకత్వంలో 10 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని ఆయన వివరించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు రోజుకు 8 కిలోమీటర్ల హైవేలు నిర్మించే వారిని ప్రస్తుతము రోజుకు 28 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మాణం అవుతున్నాయని గుర్తు చేశారు. గతంలో 75 విమానాశ్రయాలు ఉంటే సురక్షితంగా దేశ విదేశాలకు ప్రయాణం చేయడానికి, భారతదేశానికి పెట్టుబడులు రావడానికి అత్యాధునిక టెక్నాలజీతో ప్రస్తుతం వాటిని 150 కి చేర్చిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. రామ మందిర నిర్మాణాన్ని మోడీ నాయకత్వంలో నిర్మించి పూర్తి చేసి జాతికి అంకితం చేశారని పేర్కొన్నారు.కిసాన్ బంధు, ప్రతి మనిషికి 5 కేజీల బియ్యం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని అన్నారు. ఇంటింటికి మరుగుదొడ్లు కట్టించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడిన వ్యక్తి నరేంద్ర మోడీ అని అన్నారు.దేశంలో బాంబుల మోతలు లేకుండా ప్రజలు సురక్షితంగా ఉండాలంటే మరోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు మల్కాజిగిరిలో పోటీ చేయడానికి అభ్యర్థులు దొరకడం లేదని ఆ పార్టీలు డబ్బున్న నాయకులను వెతుకుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో 12 ఎంపీ స్థానాలు బిజెపి వేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రచార రథాలను ప్రతి కాలనీకి తిప్పి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా శుక్రవారం సాయంత్రం మీర్జాల్ గూడ చౌరస్తా నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు జరిగే ప్రధాని రోడ్ షోను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఎంపీగా ఈటల రాజేందర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

కార్పొరేటర్ రంగా నరసింహ గుప్త

ఎల్బీనగర్, మార్చి 14 (జనం సాక్షి)

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా అన్నారు. చైతన్యపురి డివిజన్‌లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మద్దతుగా ఎన్నికల ప్రచార రథాన్ని చైతన్యపురిలో స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా జండా ఊపి ప్రచారాన్ని ప్రారంభించారు.

ధరణి పోర్టల్ వ్యవస్థను సరిచేసి రైతులకు న్యాయం చేస్తాం

ధరణి కమిటీ చైర్మన్ కోదండరాంరెడ్డి

శామీర్ పేట్ మార్చి 14 (జనం సాక్షి):

గతంలో 50 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమి ధరిణి లోపల వల్ల బ్లాక్ లిస్ట్‌లో పెట్టారని సుమారు 1050 ఎకరాలు భూమిలో తాతల కాలం నుండి రైతులు సాగు చేసుకుంటున్న వారికీ రిజిస్ట్రేషన్ చేయ్యకుండా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరి నాయకులకు బ్లాక్ లిస్టులో ఉన్న భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ధరిణి కమిటీ చైర్మన్ కోదండ రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ధరణి కమిటీ చైర్మన్ కోదండరాం రెడ్డి, లీగల్ అడ్వైజర్ సునీల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధరిణి పోర్టల్ వల్ల చాలా మంది రైతులు మోసపోయారని ధరణి వల్ల గత ప్రభుత్వ నాయకులే బాగుపడ్డారని తెలిపారు. ధరణిలోపాలను ఆదిగమించడానికి ధరణి పోర్టల్ నూతన కమిటీని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు ఏర్పాటు చేశామని అన్నారు. ధరణి వల్ల మోసపోయిన సన్న కారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న నిర్ణయం వల్ల అందులోని లోపాలను వెలికి తీసి సాఫ్ట్వేర్ సమస్యలు, నూతన చట్టాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులకై పర్యవేక్షణ.. పరిష్కారం దిశగా అడుగులు

'కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి

జవహర్ నగర్, మార్చి 14, (జనం సాక్షి):

జవహరు నగర్‌ను సుందరమైన నగరంలా తీర్చిదిద్దుతామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని 28వ డివిజన్‌లో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ నిహారికగౌడ్ సమక్షంలో అభివృద్ధి పనులకై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పిస్తు కార్పొరేషన్ ను ప్రగతి బాటలు పట్టిస్తామని అన్నారు. ఎన్డీఎఫ్ గ్రాంట్ కింద మంజూరైన రూ. 39లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మాధవచారి, ఏఈ రాజశేఖర్, కాలనీవాసులు నరేందర్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జవహర్ నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి

- కార్పొరేషన్ ప్రగతి పనులకు రూ. 39 లక్షలు మంజూరు
- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్

జవహర్ నగర్, మార్చి 14, (జనం సాక్షి):

జవహర్ నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరుగ్యారంటీ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి మంజూరైన నిధులు రూ. 39 లక్షల ఉత్తర్వుల పత్రాలను గురువారం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో వజ్రష్ యాదవ్ ను కలిసి పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, ఉచిత కరెంటు, గ్యాస్, మహిళలకు బస్సులో ప్రయాణం వంటి పథకాలు పేద ప్రజలకు ఊరటనిస్తున్నాయన్నారు. అత్యధికంగా పేదప్రజలే ఉన్న జవహర్ నగర్ కు ఇందిరమ్మ ఇళ్ళు అత్యధికంగా మంజురయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, నాయకులు వెంకటేశ్వర్లు, నగేష్ పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల మహిళలతోపాటు మానవాళికి ఆదర్శం

- విద్యార్థులు మొల్లను ఆదర్శంగా తీసుకొని తెలుగు భాషపై పట్టు సాధించాలి
- డాక్టరు శారద వెంకటేష్

తాండూరు మార్చి 14(జనం సాక్షి)

కవయిత్రి మొల్ల మహిళలతోపాటు మానవాళికి ఆదర్శమని డాక్టర్ శారద వెంకటేష్ పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల సొసైటీ రంగారెడ్డి,వికారాబాద్ జిల్లా సాహితి మణి దీపం కవయిత్రి మొల్ల శతావధాని డాక్టర్ మలుగు అంజయ్య కవయిత్రి మొల్ల కళావేదిక ఆధ్వర్యంలో మల్ల జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గురువారం తాండూరు పట్టణం విశ్వవేధ పాఠశాల సమావేశ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ శారద వెంకటేశం శతావధాని మలుగు అంజయ్య పాల్గొన్నారు. వెంకట్ వంశరాజు రచించిన సీత రాళ్ళు పుస్తకం ముఖ్య అతిథులు చేఆవిష్కరించారు. కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ శారద వెంకటేశం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సొసైటీ పాల్గొని మాట్లాడుతూ మొల్ల మహిళల కే కాదు మానవాళికి ఆదర్శమన్నారు.మొల్ల పడ్డ కష్టాలు వర్ణనాతీతంమన్నారు.మొల్ల రామాయణము సరళమైన భాషలో రామాయణాన్ని రచించి మహిళలందరికీ ఆదర్శంగా నిలిచిన శిరోమణి అన్నారు.శ్రీకంఠ మల్లేశ్వరిని యొక్క భక్తితో రామచంద్రునిపై రామాయణాన్ని రచించి నేటికీ కూడా ఆమె రచించిన రామాయణం యొక్క సువాసన వెదజల్లుతుందని అన్నారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని తెలుగు భాష పై పట్టు సాధించి పద్యాలు అవలోకగా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త డాక్టర్ మలుగు అంజయ్య పాల్గొని మాట్లాడుతూ తెలుగు లోతనదైన ముద్రతో మహిళా శిరోమణిగా రామాయణ కృతికర్తగా పేరుపొందిన మొల్ల జయంతి వేడుకలు జరపడం అభినందనీయమన్నారు.మల్ల రామాయణాన్ని విశ్వవ్యాప్తం చేయాలని దానికి సాహిత్య ప్రియులు తెలుగు భాషా పండితులు మొల్లమాంబ అభిమానులు విద్యార్థులు ఆచరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు భాషకు కృషిచేసిన భాషా పండితులు కవయిత్రులకు ఐదుగురికి మొల్ల సాహిత్య అవార్డ్స్ అందజేశారు. సన్మాన గ్రహీతలు డాక్టర్ శారద వెంకటేశం, కంఠం గీత భాష ఉపాధ్యాయురాలు జడ్‌పిహెచ్ఎస్, సిరిపురం మర్పల్లి మండలం నవనీత, బేకరీ అరుణ, బన లక్ష్మి మొల్ల జయంతి సందర్భంగా మొల్ల జీవిత చరిత్ర పైన విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో వ్యాసరచన ,డ్రాయింగ్‌లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ముఖ్య అతిథులచే అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవేద పాఠశాల విద్యార్థిని మొల్ల వేషధారణ, సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థినిలు చక్కగా లవకుశ వేషధారంతో అలరించారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు కే.వి.ఎం వెంకట్ ప్రజాపతి ప్రధాన కార్యదర్శి వెంకట్ వంశరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోటిక విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్ గోవిందరావు, వ్యాఖ్యాత కోటం చంద్రశేఖర్, రాజు గౌడ్ పది పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు ఉన్నతాధికారులతో సైబరాబాద్ సిపి ప్రత్యేక సమావేశం

శేరిలింగంపల్లి, మార్చి 14 (జనం సాక్షి):

పార్లమెంట్ ఎన్నికలు త్వరలోనే జరగనున్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతీ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కమిషనరేట్ పరిధి వివిధ జోన్‌ల డిసిపి స్థాయి అధికారులు, అడిషనల్ డిసిపిలు, పోలీస్ నోడల్ ఆఫీసర్లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లతో పాటు వికారాబాద్ జిల్లాకు చెందిన పోలీస్ అధికారులతో సిపి అవినాష్ మహంతి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపి అవినాష్ మహంతి మాట్లాడుతూ రాను నా పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలకు పూర్తిస్థాయిలో అధికారులు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. వీలైనంత త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలవడం ఉందని, అధికారులంతా పూర్తి సంసిద్ధంగా ఉండాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఎన్నికలకు సంబంధించిన నియమావళి గురించి సమాచారం అందించడం జరిగిందని, నియమావళి ప్రకారం ప్రతి అధికారి ఎన్నికల విధులను నిర్భయంగా నిర్వర్తించాలని సిపి సూచించారు. పోలీసు యంత్రాంగం పూర్తి నిష్పక్షపాతంగా తమ విధుల నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సిపి సూచించారు. ఆయా పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అవసరాన్ని బట్టి చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసుకోవాలని డిసిపి స్థాయి అధికారులకు సిపి సూచించారు. అక్రమంగా మద్యాన్ని సరఫరా చేసే వారి పైన, నగదును తరలించే వారి పైన, మాదకద్రవ్యాల సరఫరా ఇతరత్రా ప్రలోభాలకు గురించే అంశాల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సిపి తెలియజేశారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనబలహాలను మోహరించడం ద్వారా పరిస్థితులను అదుపులో ఉంచడానికి ఎన్నికల అధికారులు కృషి చేయాలి అన్నారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా భద్రతాధికారులు ప్రత్యేక చొరవ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్, మాదాపూర్ డిసిపి డాక్టర్ జి వినీత్, బాలనగర్ డిసిపి శ్రీనివాసరావు, మేడ్చల్ డిసిపి నితికా పంత్, శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ విభాగం డిసిపి సాయిశ్రీ, క్రైమ్స్ విభాగం డిసిపి కె. నరసింహ, ఎన్నికల విభాగం అడిషనల్ డీసీపీ రవికుమార్, అడిషనల్ డిసిపిలు, ఏసీబీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరి పుత్రులకు తాగునీటి సమస్య పరిష్కరిస్తా

- బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు మార్చి 14(జనం సాక్షి)

గిరి పుత్రులకు తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు మండలంలోని మైసమ్మ తాండలో తాండవాసులు నిర్వహించిన శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాండలో గల పలు సమస్యలపై స్పందిస్తూ త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం అతి త్వరలో బోర్ వేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తాండూర్ నియెకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తండాకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా ఆర్‌టిసి డిపో మేనేజర్‌తో మాట్లాడి త్వరలో బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువకులు పాల్గొన్నారు.

ఉమెన్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న ప్రొఫెసర్ రోహిణి రెడ్డి

- ఉమెన్ ఎక్సలెన్సీ అవార్డు అందుకోవడం హర్షణీయం
- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్, ప్రొఫెసర్ తొండాపు రోహిణి రెడ్డి

ఇబ్రహీంపట్నం, మార్చి 14 (జనం సాక్షి) :

మెగాసిటీ నవకళా వేదిక ఆధ్వర్యంలో నగరంలోని రవీంద్ర భారతిలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్, ప్రొఫెసర్ టి. రోహిణిరెడ్డి ఉమెన్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా నవకళా వేదిక ద్వారా ఫీల్డ్ ఆఫ్ అకాడమిక్ అండ్ పాలిటిక్స్ ఉమెన్స్ ఎక్సలెన్సీ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించినప్పుడే మహిళా సాధికారిక సాధ్యమవుతుందన్నారు. మహిళలు సర్వతోముఖాభివృద్ధి చెందిన ప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. మహిళలు చదువుకు ంటేనే ఆ కుటుంభం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని అప్పుడే సమాజాభివృద్ధి సిద్ధిస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్ రావు, అధ్యక్షులు దైవాజ్ఞ శర్మ, అంతర్జాతీయ దయాబెటిస్ నిపుణులు నక్కన శోభాదేవి, హైకోర్టు అడ్వకేట్ డి.ఎల్ పాండు, శ్రీనిధి సెక్యూర్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ సపోర్ట్ మేనేజర్ కంజర్ల ఈశ్వర్ చారి, వివిధ రంగాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయాలి

బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ టికెట్ ఈసారి నాకు కేటాయిస్తారని ఆశించానని గత రెండు పర్యాయాలు నాకు టికెట్ కేటాయించిన ప్పటికీ చివరి నిమిషంలో కొత్త అభ్యర్థులకు ఇచ్చిన నేపథ్యంలో ఈసారి పార్టీ తప్పకుండా తమకే ఇస్తుందని ఆశించాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ అన్నారు. గురువారం శాంతి కుమార్ జనం సాక్షితో మాట్లాడుతూ ఈసారి పార్టీ నుండి ఊహించని నిర్ణయం వచ్చిందని, అనుకూల నిర్ణయం రానందుకు నిరాశ తినడం లేదని తెలిపారు. పెద్ద లక్ష్యాలు ఒక్కసారికే నెరవేరక పోవచ్చని, కానీ ఈ పోరాటంలో అంతిమ విజయం మనదేనని ఇది ఒక మలుపు మాత్రమే ముగింపు కాదన్నారు. ఎప్పటిలాగే అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాననీ , బీసీల కొరకు అంకిత భావంతో కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం వహిస్తున్న బిజెపి యే మనకి మెరుగైన మార్గం చూపిస్తుందన్నారు. ముచ్చటగా మూడోసారి మళ్ళీ నరేంద్ర మోడీని ప్రధానిని చేయడానికి మనమందరం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి



ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందాలి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చి 14 (జనం సాక్షి) :

తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన పార్లమెంట్ నియోజకవర్గంగా బాసిల్లుతున్న చేవెళ్ల పార్లమెంటు గడ్డపై కాంగ్రెస్ పతాకాన్ని ఎగరవేసి తీరాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలి దాసు జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గచ్చిబౌలి నియోజ కవర్గం పరిధి నలగండ్ల అపర్ణ సైబర్ క్లబ్ హౌస్‌లో గురువారం ఏర్పా టు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి శేరిలింగంపల్లి భారతీ నగర్ డివిజన్ల కార్యకర్తలు, నాయకులతో కలిసి వాలిదాసు సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కీలకమైనదని, క్రియాశీల రాజకీయాలకు ఇది నేతృత్వం వహిస్తుందని, అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి కంకణ బద్ధులై ముందుకు సాగా వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. నిరుపేద బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందాలని.. వారి అభ్యున్నతికి కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని... అందుకే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై శేరిలింగంపల్లి నియోజ కవర్గ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడై ముందుకు కథలాలని జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను పార్టీ నాయకులతో కలిసి జగదీ శ్వర్ గౌడ్ చర్చించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్య స్థాపనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని... ముఖ్యమంత్రిని స్ఫూర్తిగా తీసుకొని తాను పుట్టిపెరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తన సర్వశక్తులు ఒడ్డి ముందుకు సాగుతానని వాలిదాసు ధీమాను వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింగ్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి, లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు జంజీర్, గచ్చిబౌలి డివిజన్ ఆధ్యక్షులు భారత్, గఫూర్, పులిపాటి శ్రీనివాస్, నర్సింహ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, ముత్యం రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదురాజ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్, విజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, మల్లికార్జున్, శివ గౌడ్, అమరెందర్ రెడ్డి, రాజేష్, విజయభాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయక్, యాదయ్య గౌడ్, వీరేంశం గౌడ్, ఖాన్, వెంకట్ రెడ్డి, జావిద, మల్లేష్, వెంకటేష్, రవి, మహిళలు సావిత్రి, వహీదా, రాజలక్ష్మి, రామా, శిరీష, కుమారి, వర్ష, రేణుక పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15 మార్చి 2024

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి రోగాలు దరి చేరవు

జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి రోగాలు దరి చేరవని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం నారాయణపేట మండలం జాజాపూర్, ఊట్కూరు మండలం తిప్రాస్ పల్లి గ్రామాలలో శానిటేషన్ పనులు త్రాగునీటి సరఫరాపై తనిఖీ చేశారు. గ్రామాల్లో పచ్చగా పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి రోగాలు దరిచేరవని ప్రతిరోజు శానిటేషన్ పనులు చేయాలన్నారు.వేసవి వస్తున్నందున త్రాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఇంకా గ్రామాలలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ఆన్లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు. జిల్లాలోని కొత్తపల్లి మండలం లింగాలు చేడు నుంచి అలాగే ఊటుకూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, వీటితో పాటు మాగనూరు మండలం వర్కూరు రీచ్ నుండి టిప్పర్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకుంటే మరుసటి రోజు డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు. కాగా గత ఫిబ్రవరి 1నుండి 29 వరకు మొత్తం 4725 ట్రిప్పుల ఇసుక జిల్లా ప్రజలకు డెలివరీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు ఇసుక కొరకు ఎవరికీ మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వరాదని ఇసుక బుక్ చేసుకోనుటకు ఈ వెబ్సైట్ ద్వారా బుక్ చేసుకోవాలని తెలిపారు. సాండ్ బుక్ చేసుకున్న వాళ్ళు డెలివరీ అయిన తర్వాత ఓటిపి చెప్పాలని తెలిపారు.

ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా విధులను నిర్వహించాలి

వనపర్తి బ్యూరో మార్చి 14 (జనం సాక్షి)

ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని ప్రజావాణి హాల్లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తితో కలిసి నోడల్ అధికారులు, సెక్టరియల్ అధికారులు, ఎస్-ఎస్టి/ఎఫ్ఎస్టి బృందాలు, పోలీస్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యతలపై అవగాహనా, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసు అధికారులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. బైండోవర్ కేసుల అంశంలో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా, జాగ్రత్తగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎఫ్వో నవీన్, ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్, అందరు నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు,ఫ్లైయింగ్ సర్వేవలెన్స్, విజిలన్స్, వీడియో బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హన్వాడ మండలం వేపూరు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, వేపూర్ గ్రామ అధ్యక్షులు యాదవ రెడ్డిల ఆధ్వర్యంలో, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీకు భరోసా ఇస్తుందని, మీకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలను పార్టీ కల్పిస్తుందన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మన్ యాదవ్, డిసిసి సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో పార్టీ ప్రతిష్టిత పెంచాలి

- ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డినీ గెలిపించి కెసిఆర్‌కి కానుకగా ఇద్దాం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి14(జనం సాక్షి)

నైతిక విలువలతో పార్టీ ప్రతిష్టిత పెంచాలని, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డినీ గెలిపించి కెసిఆర్‌కి కానుకగా ఇద్దామని మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో బిఆరెస్ జడ్పిటిసి, ఎంపీటీసీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ

సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఉన్న ఓటర్స్ అందరూ మన అభ్యర్థి నవీన్ రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవీన్ రెడ్డిని గెలిపించి అదే స్ఫూర్తితో రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్ర ప్రజలకోసం పోషించడం నాకు ఇష్టం అని అన్నారు. స్థానిక సంస్థల హక్కుల కోసం పాటుపడతానని మీరంతా నాకు సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనకు టికెట్ కేటాయించిన కెసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశములో ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్ రామి రెడ్డి, మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన అవసరమని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టర్ సమావేశపు మందిరంలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వివిటి, వివిఎస్టి, ఎంసిసి, టీం లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు శిక్షణకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృతీ చేసుకోవచ్చన్నారు. జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ తో పాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టి పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. వీడియో సర్వే లైన్స్ టీమ్స్ అభ్యర్థులకు సంబంధించిన ర్యాలీలు, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు, బ్యానర్లు, తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ట్రేనర్‌తో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూముల రక్షణ కోసం ఉద్యమానికి సిద్ధంకండి

సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్ డిమాండ్

గద్వాల నడిగడ్డ, మార్చి 14 (జనం సాక్షి)

భూదాన్ బోర్డ్ రద్దు చేసి కొట్లవిలువ చేసే భూదాన్ భూములను అన్యాక్రాంతం జరుగుతున్నాయనీ వాటిని రక్షించుటకు ఉద్యమించాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. సర్వోదయ మండలి గద్వాల జిల్లా మహా సభ పట్టణంలోని టిఎన్జిఓ కార్యాలయంలో గురువారం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వోదయ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ .శంకర్ నాయక్, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ వై .గిరిప్రసాద్ మాట్లాడుతూ రద్దు చేసిన భూదాన్ బోర్డ్ కార్యాలయమును గాంధీ భవన్‌లో నడుపుతూన్న బోర్డ్ మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి భూదాన్ భూముల అక్రమ దందా, వ్యాపారం లెక్కతేల్చి అక్కడి నుంచి తరిమేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. సర్వోదయ మండలి జిల్లా అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులుగా చిన్న కృష్ణ, ధనుంజయ్, కృపాకర్,ప్రధాన కార్యదర్శిలుగా రంగన్న ,భుచ్చన్న, వెంకటేష్, సుధాకర్, లిప్రతినిధిగా మహేష్, కోశాదికారిగా మహేశ్వర్ రెడ్డితో పాటు యాదగిరి, లక్ష్మి రెడ్డి,నరేష్, జయన్న,ప్రకాష్, ఖాసిం,వినోద్, సత్యరాజ్, ఉప్పెర్ కృష్ణ, లింగన్నతో పాటు 15 మందిని జిల్లా కౌన్సిల్ సభ్యులను ఏక్రీవంగా ఏనుకొనుట జరిగిందనీ వారు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

అలంపూర్ మార్చి 14(జనం సాక్షి)

అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గులాబీ జెండాను నిలబెట్టి పరువు కాపాడింది జోగులాంబ గద్వాల జిల్లా అని, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీని కూడా అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కోరారు. ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశానికి గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ తరఫున నవీన్ కుమార్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు ప్రజాప్రతినిధులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1439 ఓటర్లు ఉండగా అందులో 1050 మంది బీఆర్ఎస్ తరపున ఎన్నికైన వారు ఉన్నారని అన్నారు. ప్రత్యర్థి పార్టీలు మన దరిదాపుల్లో లేవని ఎన్నిక ఏకపక్షమే అని అన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు లోను కాకుండా నవీన్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గద్వాల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీని కూడా గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు సమిష్టిగా పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఐదో శక్తి పీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను

దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కలిసి పని చేద్దాం..ప్రజా సమస్యలు పరిష్కరిద్దాం

ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

కొల్చారం మార్చి 14 (జనం సాక్షి)

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి ప్రజా సమస్యల పరిష్కరిద్దామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కొరబోయిన మంజుల కాశీనాథ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. వేసవికాలం తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. సమస్య తీవ్రతను బట్టిపై స్థాయికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. దుంపలకుంట నుంచి సంగాయిపేట వరకు ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేసి చుట్టుపక్కల గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చాలని సూచించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం గ్రామాలలో జరుగుతున్న సమస్యలు చర్చించి పరిష్కరించే వేదికగా ఎమ్మెల్యే తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అన్ని గ్రామాలకు మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రోటోకాల్ పాటిస్తూ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మొట్టమొదటిసారిగా మండల సర్వసభ్య సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డిని జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల, మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కొరబోయిన మంజుల కాశీనాథ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి నివేదికలను చదివి సభకు వినిపించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మాట్లాడుతూ తాము గెలిచిన నాటి నుంచి ఏ ఒక్క రూపాయి పని చేయలేదని ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మీనరసింహులు, తాసిల్దార్ మమ్మద్ గఫర్ మియా, ఎంఈఓ నీలకంఠం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు ఉదయ వేమారెడ్డి, ఎంపీటీసీ ఎల్లయ్య, ఆయా శాఖల అధికారులు మైపాల్ రెడ్డి, సుశీల్వ, హైమద్, ఇర్ఫాన్ హుస్సేన్, శ్వేత కుమారి, లక్ష్మీనర్సమ్మ, డాక్టర్ హర్షిత, శ్రీకాంత్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు, మందు పదార్థాల నుండి దూరంగా ఉండండి

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల నడిగడ్డ, మార్చి 14 (జనం సాక్షి)

జిల్లా ప్రజలు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం జిల్లా ఐడిఓసిలోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలు కళాశాలల వద్ద మాదకద్రవ్యాలను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. ఇందుకు గాను ప్రతి పాఠశాల కళాశాలల్లో నలుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా యువతను మత్తు పదార్థాలకు దూరం చేయడానికి వైద్య, విద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్రాప్ బుకింగ్ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంట పొలాలలో గంజాయి సాగు చేస్తున్నట్లయితే అట్టి సమాచారాన్ని వెంటనే ఎక్సైజ్ పోలీస్ శాఖల అధికారులకు తెలియపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. జిల్లాను గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ రఫీ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటలక్ష్మి, వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, మెడికల్ ఆఫీసర్ డా. హేమలత, కలెక్టర్ కార్యాలయ తహసీల్దార్ నరేష్, సిడిపిఓ కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ఎంపీలుగా పోటీ చేసే అర్హత లేదా

- బీసీలను మోసం చేసిన పార్టీలకు తగిన గుణపాఠం చెప్తాం
- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 65% ఉన్న బీసీలలో ఏ ఒక్కరికి కూడా ఎంపీగా పోటీ చేసే అర్హతలు లేదా అని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస్ సాగర్ ప్రధాన రాజకీయ పార్టీలను ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే సీట్లను కేటాయించి బీసీలను అవమానపరిచాయని, బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకోవడమే ఆ పార్టీల లక్ష్యంగా కనిపిస్తుందని, ఈ ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో 65 శాతం ఉన్న బీసీలను ఏమాత్రం పట్టించుకోకుండా, వాళ్ళ అభిప్రాయం పరిగణలోకి తీసుకోకుండా మూడు ప్రధాన రాజకీయ పార్టీలు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి పార్లమెంట్ అభ్యర్థులుగా సీట్లను ప్రకటించడాన్ని చూస్తే బీసీలను అవమానిస్తున్నట్లు కనిపిస్తుందని, హాయ్ ఆ పార్టీలకు సమాజం బీసీ సమాజం ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తుందన్నారు. ఆయా పార్టీలో బీసీలు లేరా, వాళ్లకు గౌరవం లేదా బీసీలు ఎంపీలుగా పోటీ చేసే అర్హత లేదా అని ఆయన ప్రశ్నిస్తూ ఎన్నో ఏళ్లుగా పార్టీలను నమ్ముకుని, పార్టీ చెప్పే

కార్యక్రమాలను విజయవంతం చేస్తూ వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని నమ్మిన సిద్ధాంతాల కొరకు పాటుపడిన వ్యక్తులకు కాదని, పార్టీలు మారిన వారికి సీట్లు ఇచ్చాయని, ఈ అన్ని పార్టీలు బీసీ సమాజ్ నుంచి వ్యతిరేకతను మూట కట్టుకుంటున్నాయని ఈ ఎన్నికల్లో బిసి వాదం అంటే ఎంతో రుచి చూపిస్తామన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో బీసీ సమాజ్ అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల మద్దతుతో మన ఓటు మనమే వేసుకుందామానే నిదానంతో ముందుకెళ్తూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ వాదాన్ని బలంగా తీసుకెళ్లి బీసీల సత్తాను అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు తెలిసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మి కాంత్ సారంగి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు డీకే నాయి, జాండ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి. శేఖర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.సత్యం, ఆకుల శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభయమివ్వు..ఆంజనేయ

అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

అభయమివ్వు ఆంజనేయ అంటూ గురువారం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ తమ ఇష్ట దైవం అప్పన్నపల్లి అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. పార్టీ ఆదినాయకత్వం తనకు టికేట్ కేటాయించిన సందర్భంగా స్వామి వారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగ్గురు సివంగులే!

- జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర
- బలమైన సామాజిక వర్గాల నుంచి ప్రాతినిధ్యం

జగిత్యాల మార్చి 14 (జనంసాక్షి ప్రతినిధి) :

సామాజిక రాజకీయ ఆర్థిక అంశాలపై మహిళలు పట్టు బిగిస్తున్నారు. సాంప్రదాయాలు కట్టుబాట్లను పాటిస్తూనే భర్తలను వెంటబె ట్టుకొని రాజకీయాల్లో తమదైన పాత్ర పోషిస్తున్నారు. ఆకాశంలో సగం అవకాశం సగం అనే చందమామ కథలకు కాలం చెల్లింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలు కులాల కుమ్ములాటల మధ్య జరగ బోతున్నాయి. రాజకీయ పార్టీలు ప్రతి సీటును ఎంతో అమూల్య మైనదిగా భావిస్తున్నాయి. పార్లమెంటు సీట్లు గెలవడం కోసం పార్టీలు కుల సమీకరణాలను తెరపైకి తెస్తున్నాయి. ఈ నేపథ్యం లో నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్లో జిల్లాకు చెందిన ముగ్గురు మహిళా ప్రజాప్రతినిధులు అభ్యర్థుల గెలుపు ఓటమి లో కీలకం కానున్నారు. ముగ్గురి టార్గెట్ ఒకటే అవమానం జరిగిన చోట రెండింతలు జోడించి గుణపాఠం చెప్పడమే... పులకేసి పుంగి భజయించడానికి సిద్ధమవుతున్నారు. బల మైన సామాజిక వర్గానికి చెందిన జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి ల రాజకీయ ప్రస్థానం పై జనం సాక్షి ప్రత్యేక కథనం.

దావ వసంత :

మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధి జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా నాలుగు సంవత్సరాల పదవి కాలంలో అనేక రాజకీయ ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే హేళన చేసిన చెక్కుచెదరని చిరునవ్వు సహనం కోల్పోని నైజం. నమ్ముకున్న పార్టీకి సేనాధిపతిగా పనిచేస్తూ అధిష్టాన వద్ద వందకు వంద మార్కులు సంపాదించుకున్న మహిళ నాయకురాలు. పైసా రాబడి లేని జిల్లా పరిషత్ ను ఎలా నడిపించాలో ఈమె రాష్ట్రంలోని జిల్లా పరిషత్తులకు రోల్ మోడల్. ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకొని కుల అహంకారంతో జిల్లా ప్రథమ పౌరురాలుగా ఉన్న వసంతను అనేక వేదికల వద్ద తక్కువ చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. కంట తడి పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి సొంత పార్టీలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్న వసంత పార్లమెంట్ ఎన్నికల్లో నమ్ముకున్న పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయనున్నారు. పట్టభద్రురాలైన వసంత భర్త సురేష్ కూడా ఇదే పార్టీల పని చేస్తున్నారు. నాలుగేళ్లుగా జిల్లా పరిషత్ పై చిన్న మచ్చ కూడా పడనీయని నాయకత్వం వసంతది. ప్రస్తుతం టిఆర్ఎస్ ఖాళీ అవుతున్న తరుణంలో వసంత కూడా అనేక అవకాశాలు వచ్చాయి. కవితకు కరుడుగట్టిన అభిమానిగా చివరి వరకు బిఆర్ఎస్ లోనే ఉంటానని రాజకీయ విలువలు ఉంటేనే నాయకురాలుగా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పనిచేస్తున్నారు.

డాక్టర్ బోగ శ్రావణి :

పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకురాలు. వృత్తిలో ఉన్నప్పుడు అనూహ్యంగా బిఆర్ఎస్‌లో వచ్చిన అవకాశంతో మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టారు . ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు శ్రావణి కి మధ్య ఓ చిన్నపాటి రాజకీయ యుద్ధమే నడిచింది. అడుగడుగున అవమానాల గురైన శ్రావణి మూడు సంవత్సరాలు మున్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగారు. చిన్న చిన్న కారణాలతో ఎమ్మెల్యే వేధింపులు భరించలేక మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేశారు. మహిళలకు రాజకీయాలు ఎందుకు అనే కోణంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చివరకు కట్టుబొట్టును కూడా కామెంట్ చేశాడని శ్రావణి ఆరోపణ. దీంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై ఇప్పటికీ ప్రతికారంతో రగిలిపోతుంది. శ్రావణి ఎపిసోడ్ తో పద్మశాలి సామాజిక వర్గం కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై గుర్రు గా ఉంది. జగిత్యాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేసి 40వేలకు పైగా ఓట్లు సాధిం చి తన సత్తా చాటుకుంది. రాజకీయ నాయకురాలుగా ప్రూఫ్ చేసుకుంది. ఇప్పటికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేరు ఎత్తితే ఒంటి కాలు మీద లేస్తుంది. భర్త కుటుంబ సభ్యుల ప్రోత్బలంతో జిల్లా బిజెపిలో కీలక పాత్ర పోషిస్తుంది.

అడువాల జ్యోతి :

పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఆడవాళ్ళ జ్యోతి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అంటే గిట్టదు. శ్రావణి తో ఖాళీ అయిన మున్సిపల్ చైర్పర్సన్ పదవిని తిరిగి తమ సామాజిక వర్గానికి కేటాయించాలని ప్రధాన డిమాండ్ తో భార్యాభర్తలిద్దరు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముందుకు వెళ్లారు. ఎమ్మెల్యే నిరాకరించడంతో నిరాశకు గురైన ఆడవాళ జ్యోతి తన సామాజిక వర్గంతో కలిసి వ్యూహాత్మకంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కనుసన్నల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కూర్చిని దక్కించుకున్నారు. తన సామాజిక వర్గం పై చిన్న చూపు చూసిన ఎమ్మెల్యేకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. పార్లమెంట్ ఎంపీగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డికి వెన్నుదన్నుగా గెలుపు కోసం కీలక పాత్ర పోషించనున్నారు. డిగ్రీ వరకు చదువుకున్న ఆడువాల జ్యోతికి మాట వినినితనం ఎక్కువ. ఈ మహిళా నాయకురాలు వ్యవహారం కూడా టిట్ ఫర్ టాట్ లాగా ఉంటుంద ట. . చులకన చేసిన అవమానపరిచిన జరిగిన చోటే సమాధానం చెప్పే నైజం ఆమె సొంతం. వచ్చే ఎన్నికల్లో కూర్చుని మడత పెడుతున్నటుందట. జిల్లాకు చెందిన ముగ్గురు నాయకురాళ్లు సివంగులే!

ఆమె శ్రామిక మహిళల పక్షం

రోసా లక్సెంబర్గ్... జర్మన్ విప్లవకారిణి. అనేక విప్లవ సంస్థల స్థాపనలో కీలక పాత్ర పోషించారు. పోలిష్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ, స్పార్టకస్ లీగ్, జర్మనీ కమ్యూనిస్ట్ పార్టీలు స్థాపించి శ్రామికుల పక్షాన నిలిచారు. రాజకీయ సిద్ధాంతకర్తగా, మార్క్సిజం, మానవతావాద సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయంలో తన వంతు కృషి చేశారు. ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని అంతర్జాతీయంగా సాధించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. మరో నాలుగు రోజుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోబోతున్న తరుణంలో ఆమె జయంతి కూడా రావడం విశేషం. ఈ సందర్భంగా ఆమె పరిచయం...

రోసా 1871, మార్చి 5వ తేదీనా రష్యా పాలనలో ఉన్న పోలాండ్‌లోని దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. ఐదుగురు పిల్లలలో రోసా అందరికంటే చిన్నది. జార్ చక్రవర్తి నియంతృత్వ పాలను వ్యతిరేకంగా ఆనాడు ఎన్నో ఉద్యమాలు జరిగేవి. ఆడా, మగా తేడా లేకుండా ఎంతో మంది ఆ ఉద్యమాలకు ప్రభావితమయ్యారు. అలాంటి వారిలో రోసా కూడా ఒకరు. ఆమె హైస్కూల్‌లో ఉండగానే రహస్య ఉద్యమాల్లో పాల్గొనేది. అంతే కాదు జైలు జీవితం కూడా అనుభవించింది. అనేక నిర్బంధాల వల్ల 1889లో జ్యూరిచ్‌కు వలసవెళ్లింది. అక్కడే లా అండ్ పొలిటికల్ ఎకానమీ పూర్తి చేసి 1898లో డాక్టరేట్ పొందింది.

అంతర్జాతీయవాదాన్ని నొక్కి చెప్పింది

జ్యూరిచ్‌లో రోసా అంతర్జాతీయ సోషలిస్ట్ ఉద్యమంలో పాల్గొంది. అక్కడే వాలెంటినోవిచ్ ప్లెఖనోవ్ , పావెల్ ఆక్సెల్రోడ్ వంటి రష్యన్ సోషల్ డెమొక్రటిక్ ఉద్యమ నాయకులను కలిసింది. అయితే అతి తక్కువ కాలంలోనే ఆమె వారితో విభేదించింది. తర్వాత తన తోటి విద్యార్థి లియో జోగిచెస్‌తో కలిసి పని చేసింది. పోలిష్ సోషలిస్ట్ పార్టీని, పోలిష్ స్వాతంత్ర్యానికి మద్దతు ఇచ్చినందుకు ఆమె అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. సహచరులు ఆమెను సవాలు చేస్తూ పోలిష్ సోషల్ డెమొక్రటిక్ పార్టీని స్థాపించారు. ఇది తర్వాత పోలిష్ కమ్యూనిస్ట్ పార్టీకి కేంద్రంగా మారింది. అయితే ఆమె జాతీయవాద ఆకాంక్షలను తక్కువగా అంచనా వేసి సోషలిస్ట్ అంతర్జాతీయవాదాన్ని నొక్కి చెప్పింది. ఇది లెనిన్ సిద్ధాంతంతో ఆమె విభేదించే ప్రధాన అంశాలలో ఒకటి.

తిరస్కరణకు గురయ్యింది

1898లో ఆమె జర్మన్ పౌరసత్వం పొందేందుకు గుస్తావ్ లుబెక్‌ను వివాహం చేసుకుంది. తర్వాత రెండవ ఇంటర్నేషనల్‌లోని అతిపెద్ద, అత్యంత శక్తివంతమైన పార్టీతో కలిసి పనిచేయడానికి బెర్లిన్‌లో స్థిరపడింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు, పార్లమెంటరీ రాజకీయాలను ఉపయోగించి క్రమబద్ధమైన విధానం ద్వారా సోషలిజాన్ని వేగంగా సాధించవచ్చని ఆమె వాదించింది. అయితే దీని కోసం ఆమె రాసిన సోజియల్ రిఫార్మ్ తిరస్కరణకు గురయ్యింది. దీనిలో ఆమె మార్క్సిస్ట్ సనాతన ధర్మాన్ని, విప్లవం ఆవశ్యకతను సమర్థించింది. పార్లమెంటు ఒక బూర్జువా బూటకం తప్ప మరేమీ కాదని వాదించింది. రెండవ అంతర్జాతీయ సిద్ధాంతకర్త అయిన కార్ల్ కౌత్స్కీ ఆమెతో ఏకీభవించారు.

అనుభవాల నుండి పాఠాలు

1905 నాటి రష్యన్ విప్లవం రోసా జీవితాన్ని మరో మలుపు తిప్పిందని చెప్పవచ్చు. ప్రపంచంలో విప్లవం పుట్టే దేశం కేవలం జర్మనీ మాత్రమే అని ఆమె అప్పటి వరకు నమ్మింది. అయితే రష్యా కూడా విప్లవానికి మంచి అవకాశం ఉన్న దేశం అని ఆమె అప్పుడే అర్థం చేసుకుంది. వార్సా వెళ్లి పోరాటంలో పాల్గొని జైలు పాలైంది. ఈ అనుభవాల నుండి ఆమె ఎన్నో నేర్చుకుంది. వాటి ద్వారా ఆమె మాసెన్‌స్ట్రైక్, పార్టీ అండ్ గెవెర్క్‌చాఫ్టెన్(1906 సామూహిక సమ్మె,

పరిశోధనాత్మక అంశాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్

మేడిపల్లి జనం సాక్షి : నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు పరిశోధనాత్మక మరియు వైజ్ఞానిక అంశాలపై అవగాహన కల్పించేలా పాఠశాల వాతావరణం ఉండాలని ట్రాస్మా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జె.నాగరాజు గౌడ్ అన్నారు. గురువారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని బీఎంఆర్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచం మొత్తం సైన్స్ వైపు చూస్తుందని అందుకే మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సైన్స్ ను మెరుగు పరుచుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బీ. మల్లారెడ్డి,కారస్పాండేంట్ జైపాల్ రెడ్డి, ట్రాస్మా ఉప్పల్ మండల అధ్యక్షుడు దన్ పాల్ సాగర్,వివిధ పాఠశాలల కారస్పాండేంట్స్ శ్యామ్, ఎస్ కే మదర్,అలితాఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాల జాతరను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి: మార్చి 14 (జనంసాక్షి) :

కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, రాత్రింబవళ్ళు కష్టపడి పనులు పూర్తిచేసి జాతర విజయ వంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

గురువారం కొమ్మాలలో మార్చి 21వ తేదీ నుండి 29వ తేదీ వరకు గీసుగొండ మండలంలోని కొమ్మాలలో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఏర్పాట్లపై కొమ్మాల లోని దేవస్థాన సమీపంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సంబంధిత అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ లక్షలాదిగా వచ్చే భక్తుల సౌకర్యార్థం కొమ్మాల స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర సౌకర్యార్థం మంజూరి చేసిన పనులు జాతర దగ్గర పడుతున్నా ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని రెండు మూడు రోజులు రాత్రింబవళ్లు కష్టపడి పనులు పూర్తిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను రేవూరి ఆదేశించారు.

ప్రత్యేకంగా ఈ జాతరకు రాజకీయ పవబండ్లు వస్తాయని జాతరలో ఏలాంటి గొడవలు శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నందున పోలీసుల శాఖ వారు ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని రాజకీయ పార్టీలకు సూచనలు చేసి ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జాతర విజయవంతం చేయుటకు కృషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి కోరారు. జాతరకు వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా టాయిలెట్లు నీటి సదుపాయం,విద్యుత్ సదుపాయం మొదలగు జాతర పనులు పారిశుధ్యం వంటి పనులు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారుసమీక్షకు ముందుగా కొమ్మాల నుండి అనంతరం వరకు నిర్మించనున్న బీ టీ రోడ్ పనులకు ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకు స్థాపన చేశారు. ముగిసిన తర్వాత జాతర పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే స్వయంగా తిరిగి పరిశీలించారు అనంతరం దేవాలయ ప్రధాన ద్వారం వద్ద టెంకాయ కొట్టి జాతర ప్రారంభించారు. తమ్ముడు ఈ కార్యక్రమంలో గీసుకొండ ఎంపీపీ బి సౌజన్య కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు

చెన్నూర్, మార్చి, 14 (జనం సాక్షి)బీ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే సమావేశ గృహాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి దంపతులు వేద పండితులతో పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. అనంతరం సమావేశ కార్యాలయంలో సత్య నారాయణ వ్రతం ప్రత్యేక పూజ కార్యక్రమాలలో కుమారుడు యువ నాయకులు గడ్డం వంశీకృష్ణ పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రగతి భవనం ప్రజాభవంగా మార్చిన విధంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, ఈరోజు నుండి ప్రజల సమస్యలు పరిష్కరించే కార్యాలయముగా అందుబాటులో ఉంటుందని ఇక్కడికి నియోజకవర్గ ప్రజలు ఎవరు వచ్చినా వారి సమస్యలు రిజిస్టర్లో వ్రాసి వెళ్లే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్కు పెరుగుతున్న ఆదరణ

పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చూస్తాం

స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా

జనగామ బ్యూరో (జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో గాను ఉపయోగపడుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని అన్ని వర్గాల చూపు కాంగ్రెస్ వైపు ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్చార్జి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సింగపురం ఇందిరా, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చంద్ర రెడ్డి అన్నారు. గురువారం రఘునాథ్ పల్లి మండలం కంచనపల్లి గ్రామంలో గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు బీఆర్ఎస్ నాయకురాలు కేమిడి రమ్య రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నేతలు ఇందిర నాయకత్వంలో పార్టీలోకి వచ్చారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సుస్థిరత పాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఇచ్చిన మాట నెరవేసే సత్తా కాంగ్రెస్కే ఉందన్నారు ఆర్ గ్యారెంటీలో ఇప్పటికే ఐదు అమలు చేయడం జరిగిందని త్వరలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని ఆమె వివరించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఆమెను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, సుభాష్ చంద్ర రెడ్డి, నీలం యువరాజు, విజయ్ మేరీ, వల్లాల పురుషోత్తం, సోమాజి, ఈశ్వరయ్య, పృథ్వి, రాజ్ కుమార్, కొమురవెల్లి మండలంలోని వివిధ ఎంపీటీసీలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావుకు

నివాళులర్పించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని

పాడే మోసిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు జాటోత్ రాంచంద్రనాయక్

పెద్దవంగర మర్చి (జనం సాక్షి) పెద్దవంగర మండలం వడ్డే కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి వరంగల్ చెన్నూరు టైగర్ మాజీ శాసన సభ్యులు, సుపరిచితులు డాక్టర్ నేమురుగొమ్ముల సుధాకర్ రావు, అనారోగ్యంతో మృతి చెందగా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన... పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి,వారు మాట్లాడుతూ, డాక్టర్ సుధాకర్ రావు ఎమ్మెల్యేగా మరియు డాక్టర్ గా పాలకుర్తి ప్రజలకు సేవలు అందించాలని. వైద్యరంగంలోని వాళ్ల పూర్తి ప్రజలకు అందదండగా ఉండి వెళ్ళలేని సేవలందించారు. అన్నారు. అంత్యక్రియలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ మాలోత్ కవిత. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. మాజీ జిల్లా అధ్యక్షులు తక్కళ్లపెల్లి రవీందర్ రావు. సమ్మరావు బోధకుంట్ల వెంకటేశ్వర్లు. మధుసూదన చారి,ధర్మారావు. వివిధ మండలం నాయకులు తదితరులు, ఉన్నారుబి

మంత్రినీ సన్మానిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

మంత్రి పొన్నంకు ఘన సన్మానం చేసిన రెడ్డి సంఘం నాయకులు

భీమదేవరపల్లిబీమార్చి 14(జనంసాక్షి) :

రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గురువారం మండలానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్కు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన ముఖ్యమంత్రి,మంత్రి వర్గానికి సహకరించిన పోన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఘనంగా రెడ్డి సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పాడి గణపతి రెడ్డి, విసం సురేందర్ రెడ్డి ,ముదిరెడ్డి అశోక్ రెడ్డి, తీగల మల్లారెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి,చాడ సత్య నారాయణరెడ్డి, కొత్త వాసుదేవ రెడ్డి , మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

పూల మొక్క అందజేత

వరంగల్ ప్రతినిధి, మార్చి 14 (జనం సాక్షి)

బల్దియా నూతన కమిషనర్‌గా గురువారం పదవి బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడే గురువారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యను కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్వేత తల్లిదండ్రులకు ఈటెల పరామర్శ

కాప్రా: ఇటీవల ఆస్ట్రేలియాలో భర్త చేతిలో దారుణ హత్యకు గురైన శ్వేత మధగాని కుటుంబ సభ్యులను కాప్రా సర్కిల్, బృందావన్ కాలనీ లోని శ్వేత తల్లిదండ్రుల నివాసంలో గురువారం మాజీ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పరామర్శించారు. శ్వేత తల్లిదండ్రులు మధగాని బాలిశెట్టి గౌడ్, మాధవిలుకు ధైర్యంగా ఉండాలని చెప్పారు, శ్వేత పార్థివ దేహాన్ని ఆస్ట్రేలియా నుండి తెప్పించేందుకు అధికారులతో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15 మార్చి 2024
తెలంగాణ

ఒక సంవత్సరంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

బెట్టే తండా ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్. మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలక వీడు (జనంసాక్షి):
మండల పరిధిలోని బెట్టే తండా గ్రామంలో 33.83 కోట్లతో నిర్మించనున్న,ఎత్తిపోతల పథకాన్ని గురువారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,రాష్ట్ర మంత్రులు నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పాలకీడు మండలంలో సాగర్ ఆయకట్టు చివరి ప్రాంత రైతుల కష్టాలు తీర్చడానికి ఈ లిఫ్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు, మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.ఈ గ్రామంతో పాటు హనుమయ్య గూడెం, కోమటికుంట,పాత్యతాండ గ్రామాల రైతుల 2041 ఎకరాలకు మూసీ నది నుంచి నీటి సౌకర్యం లభించనుంది అన్నారు.మారుమూల ప్రాంతమైన గిరిజన తండాకు రాష్ట్ర మంత్రుల బృందం రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ,ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతుల కష్టాలు తీర్చడానికి ఉత్తమ్ ఈ లిఫ్టును శాంక్షన్ చేయడం పట్ల ఈ ప్రాంత రైతాంగం తరపున, స్థానిక నాయకులు మోతిలాల్ నాయక్, ఎంపీపీ గోపాల్,పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు ధన్య వాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరు స్తుందని,ఇందిరమ్మ ఇండ్లను ఈ నాలుగు

గ్రామాల్లో అవసరం మేరకు పూర్తిగా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఒక సంవత్సరంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్మన్ దీపిక యుగంధర్, స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోని పాలకీడు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని వేదిక ద్వారా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయా గ్రామాల ప్రజలకు మండల నాయకత్వం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతులే కల్పన దిశగా పనిచేస్తా

ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

సుజాతనగర్, మార్చి 14(జనంసాక్షి):
ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి ఆదర్శ వంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతానని, అందుకు అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, ప్రజలు సంపూర్ణ సహకారం అందించా లని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశిరావు అన్నారు. మండలం లోని సుజాతనగర్, గొల్లగూడెం నిమ్మలగూడెం, కొత్త అంజనాపురం, పాత అంజనాపురం, నాయకుల గూడెం, రాఘవాపురం, దేగలమడుగు, సీతంపేట బంజర తదితర గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రూ. 25 పనులకు గాను 81 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం కూనంనేని శంకు స్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడాతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంపై ప్రత్యేక ద్రుష్టి సారించి ప్రజలకు అవసం మైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖల మంత్రులకు, అధికారులకు నివేదిక అందించామని తెలిపారు. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం ఉండేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ప్రభుత్వం నుంచి విడుదలవుతున్న నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీతంపేట నుండి రాఘవపురం లింకు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం నిధులు మంజూరుకు ప్రతి పాదనలు పంపామన్నారు అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రేషన్ కార్డులు ప్రభుత్వ పథకాలను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో ఎక్కడ అవినీతి జరగకుండా లంచాలు లేకుండా చూస్తామని చెప్పారు మండలంలో జరుగు తున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపిస్తే ఉపేక్షించేది లేదని, పదికాలాలపాటు నీలినించివుండేలా నిర్మాణాలు జరగాలన్నారు. పనుల నాణ్యతగా జరిగేలా పర్యవేక్షిం చాల్సిన భాధ్యత అధికారులదే కాదని ప్రజలు సైతం ద్రుష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తాసిల్దార్ జి శిరీష, ఎంపిడివో వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు డిఈ సత్యనారాయణ, నందయ్య ఏ డి ఏ యాసిన్ ఆర్ఐ టి.బాబు, సర్పంచ్ బండి రమేష్, ఏఈ మల్లికార్జున్, ఎంపీఓ ఖాన్, పంచాయతీరాజ్ ఏఈ శివలాల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నిలోఫర్ ఎలక్ట్రికల్ ఏఈ కిషన్ ఏవో నర్మదా ఎంపీటీసీ భూక్యా పద్మావతి, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కొమారి హన్మంతరావు, సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్ పొదల శ్రీను సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు రావు, రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి పాపారావు ధర్మారావు టౌన్ ఏఐటిసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ దుర్గాప్రసాద్ సెక్రటరీ చెరుకూరి రామారావు కాట్రవుల రాములు మదన్ సింగ్ కృష్ణ, కొమారి భాగం కృష్ణ కృష్ణ, భూక్యా శ్రీను, భూక్య కృష్ణ, భూక్యా రమేష్, శేఖర్, వివిధ పార్టీల నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేన్సర్ రోగుల సేవలకు సీఎం రేవంత్ చేయూత

బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి లీజు గడువు పెంపు : సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నామ, బాలకృష్ణ

ఖమ్మంజిల్లా బ్యూరో, మార్చి14(జనంసాక్షి)
తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి 24 సంవత్సరాలు గా రోగులకు విశిష్ట సేవలందిస్తోంది. కేన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ , బోర్డు సభ్యుడు నామ నాగేశ్వరరావు, ఇతర బోర్డు సభ్యులు వైద్య సిబ్బంది సహాయ సహకారాలతో దేశంలోనే అత్యున్నత కేన్సర్ హాస్పిటల్ లో ఒకటిగా పేరొందింది. గత ఇరవై నాలుగు ఏళ్లుగా కేన్సర్ రోగు లకు వైద్య సేవలు అందిస్తున్న హైదరాబాద్ నగరం లోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ భూమి లీజు గడువును మరో 30 సంవత్సరాల పాటు పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, సమాజ సేవకుడు, మానవతావాది , పేదల పక్షపాతి, కేన్సర్ ఆసుపత్రి ట్రస్టు బోర్డు డైరెక్టర్ నామ నాగేశ్వరరావు గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అతని నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ళు కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ల ప్రస్థానం.కేన్సర్ రోగులకు సేవలందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ కు లీజు గడువు పెంపు పట్ల నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. 24 ఏళ్లుగా కేన్సర్ రోగులకు బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి అందిస్తున్న సేవలు, రీసెర్చి ఇనిస్టిట్యూట్ లో కేన్సరు పై సాగుతున్న పరిశోధనల గురించి నామ నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. బసవతారకం హాస్పిటల్ సేవలను అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి నామ సేవలను కొనియాడారు. ఆసుపత్రి ట్రస్టు చైర్మన్, సినీనటుడు నందమూరి బాలకృష్ణ ,బోర్డు డైరెక్టర్ల తరుపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఖమ్మం పట్టణంతోపాటు పార్లమెంటులో పెట్టించిన ఘనత మన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావుదే. పార్లమెంటులో నామ చేసిన పోరాటంతోనే కేంద్రప్రభుత్వం పార్లమెంట్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. దీంతోపాటు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ఖమ్మం ఎంపీ, లోక్ సభ పక్ష నాయకుడు నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దీనికోసం రాజీలేని పోరాటం సాగించారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంతోపాటు తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ఎంపీగా, లోక్ సభ పక్ష నేతగా సమర్ధంగా పనిచేస్తూనే పేదల కోసం నామ నాగేశ్వరరావు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక వైపు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ట్రస్టు డైరెక్టరుగా రోగులకు సేవలు అందిస్తూనే మరో వైపు తన సొంత నిధులతో తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్టును ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలను వివిధ రకాల సంక్షేమ పనులకు విరాళంగా అందిస్తున్నారు. వేలాదిమంది పేద విద్యార్థుల చదువుల కోసం నామ ఆర్థిక సాయం అందిస్తున్నారు. విద్యార్థి దశలో చదువుకునేందుకు తాను పడిన కష్టాలు ఎవరూ పడకూడదని నామ నాగేశ్వరరావు పేద విద్యార్థుల చదువుకు చేయూత అందిస్తూ పేదల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎన్నెన్నో స్వచ్ఛంద సేవలు చేస్తున్న నామ నాగేశ్వరరావును మనమందరం ఆశీర్వదిద్దాం.కుమారుడి పెళ్లికి రావాలని సీఎం రేవంత్ కు నామ ఆహ్వానం.

ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆకస్మిక తనిఖీ

ఖమ్మం అర్బన్,మార్చ్ 14(జనంసాక్షి):
ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం శాంతి నగర్ జూనియర్ కాలేజీ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహారీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించ కూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.

అంతరాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమన్వయ సమావేశం

రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ప్రణాళిక..

సమావేశంలో రాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు, నిఘా వర్గాలు

ఖమ్మంజిల్లా బ్యూరో, మార్చ్ 14 (జనంసాక్షి):
రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఇరు రాష్ట్రాల పోలీసులు సమిష్టి కృషితో ముందుకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలంగాణ, ఆంధ్రరాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర సరిహద్దు పోలీసుల మధ్య భద్రతా ఏర్పాట్లపై మైలవరం ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మైలవరం ఏసీపీ యస్. మురళీ మోహన్, నందిగామ ఏసీపీ డా,బి. కిరణ్ కుమార్, ఏస్బీ ఏసీపీ పార్థసారథి (కృష్ణ జిల్లా) ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కల్లూరు ఏసీపీ రఘు, వైరా ఏసీపీ రహెమాన్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు జిల్లాలుగా ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఇరు రాష్ట్రాల సమన్వయంగా పని చేసి, సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం,నగదు.నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు చర్చించారు. ప్రధానంగాఅంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సరిహద్దులో పటిష్ట నిఘా పెట్టడంతో పాటు మద్యం, నగదు సరఫరాపై నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రణకు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార మార్పిడితో కట్టడి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా సరిహద్దు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో ఇరు జిల్లాల, రాష్ట్రాల అధికారులు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వారిని నియంత్రించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. సరిహద్దులో హైవే పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ పెంచాలని, పోలీస్ అధికారులు వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారు. ఇరు రాష్ట్రాల పోలీసులు పరస్పర సహాయ సహకారాలు అందించుకుంటూ ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా సరహద్దుల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చెక్ పోస్టులను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసుకొని నిరంతరాయంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు.

సైనిక స్కూల్లో సీటు సాధించిన జోష్నిక

కల్లూరు, మార్చి 14 (జనం సాక్షి)
28 జనవరి 2024న సైనిక్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలను ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మార్చి 14 న విడుదల చేసింది. ఈ పరీక్ష ఫలితాల్లో సీనియర్ అధ్యాపకులు మాథ్స్ (గునుకుల) ఈశ్వరరావు సారధ్యంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థిని కటికి జోష్నిక దేవి 271/300 మార్కులతో , ఆల్ ఇండియా ర్యాంక్ 714 సాధించి సైనిక్ స్కూల్ కోరుకొండ, ఆంధ్ర ప్రదేశ్ నందు అర్హత సాధించింది. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైనిక్ స్కూల్ ఫలితాల్లో అరుదైన ర్యాంకు సాధించటంతో కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, మండలంలోని ప్రముఖులు అభినందనలతో పాటు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన కటిక నరసింహారావు మౌనిక దంపతుల కుమార్తె జోష్నిక దేవి మండలంలోని శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసించడంతో సీటు సాధించిందని తెలిపారు. అదేవిధంగా పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన కాకిత రామారావు మనమరాలు జోష్నిక కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వరరావు మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్ నుండి 25 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష రాశారని అందులో 17 మంది అర్హత సాధించారని తెలిపారు. 1:3 నిష్పత్తిలో ఐదుగురు కి సీట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ధర్మసోత్ గోవర్ధన్ (207), కేలోత్ భవనీత్(198), ఖమ్మంపాటి ప్రణయ్ తేజ(193), కంచర్ల ఫిలిప్ వర్మ (188) ,భూక్య విగ్నేష్ (163)లకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గాయత్రి కోచింగ్ సెంటర్ పై నమ్మకంతో పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఉజ్వల భవిష్యత్తుకు పని చేస్తామని తెలియజేశారు.

నేడు హౌసింగ్ కాలనీ పనులకు మంత్రులు శంకుస్థాపన

మంత్రుల సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

హుజూర్ నగర్, మార్చి13 (జనంసాక్షి):
పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట దగ్గర హౌసింగ్ కాలనీ పనుల శంకుస్థాపన పైలాన్ ఆవిష్కరణ కొరకు ఇరిగేషన్, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు వస్తున్న సందర్భంగా జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ నెంబర్ యరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెల్లి రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్ రాజా, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, నాయకులు ఎడ్ల విజయ్, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, ఆటో యూనియన్ నాయకులు చింతకాయల గోపి, ఏసు, కేశరాజు గోపి, బైరు సతిష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకైజిల్లా వ్యాప్తంగా నేటి నుండి సాముహిక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 385018 పశువులకు నేటి నుండి వచ్చే నెల 14 వరకు నెలరోజుల పాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించడానికి పశువైద్య, పశుసంవర్ధక శాఖ ద్వారా 260 మంది సిబ్బందితో 63 టీముల ద్వారా సకల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ టీకా కార్యక్రమాన్ని జిల్లా సమస్త పశుపోషకులు సద్వినియోగం చేసుకొని, తమ పశువులు ప్రమాదకరమైన ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు. నాలుగవ విడతలో చేపడుతున్న ఈ కార్యక్రమం నిర్వహణలో రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని పశువైద్యులకు పశుపోషకులకు కొన్ని సూచనలు చేశారు. పశువుల వివరాలు, లబ్దిదారుల వివరాలను విధిగా భారత్ పశుదాన్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు.టీకా సమయంలో ఏమైనా అవాంచనీయ సంఘటనలు జరిగినచో వెంటనే స్పందించాలని,అందుకోసం అత్యవసర మందుల కిట్ ని వెంట ఉంచుకోవాలని అన్నారు.టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

ఉద్యోగులు ఐక్యతతో పనిచేయాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఉద్యోగులు ఐక్యతగా పనిచేస్తూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ మెరుగైన సేవలందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్ లను అదనపు కలెక్టర్ రెవెన్యూ లతతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, విధులలో మెరుగైన సేవలందిస్తున్నారని అన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తమవంతు కృషి చేస్తానని అన్నారు.జిల్లాకు అవార్డులు అందుతున్న తరుణంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎస్ కె.జానిమియా, కార్యదర్శి దున్న శ్యామ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్డుతో ప్రజల ఇబ్బందులు

- ఎదురెదురుగా వాహనాలు వస్తే దాటుకొని వెళ్ళలేని పరిస్థితి
- రోడ్డును వెడల్పు చేయాలని ప్రజల విజ్ఞప్తి

మునగాల, మార్చి 14(జనంసాక్షి):
మునగాల మండలం బరాఖత్ గూడెం హైవే రోడ్డు వెంట బరాఖత్ గూడెం నుండి రాయినిగూడెం మీదుగా మిర్యాలగూడ వెళ్లే మార్గంలో మునగాల మండలంలోని గ్రామాలు, చిలుకూరు మండలంలోని గ్రామాలు, గరిడేపల్లి మండలంలోని గ్రామాలు ఈ మూడు మండలాల గ్రామాలు కలుపుతూ వెళ్లే రోడ్డు ప్రజల నిత్యం ప్రయాణాలు చేస్తూ ఉంటారు. ఎన్ హెచ్ 65 అనుకొని ఉన్న ఈ రోడ్డు ప్రజలు అనేక వాహనాల మీద ప్రయాణం చేస్తూ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బరాఖత్ గూడెం నుండి ఊరి బయట వరకు ఈ రోడ్డు చాలా ఇరుకు గాను, ప్రమాదకరం గాను ఉన్నది. ఎదురుగా వాహనాలు వస్తే దాటుకొని వెళ్లలేని పరిస్థితి ఉన్నది. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఎవరో ఒకరు వెనుకకు వెళ్లాలి. అదే సమయంలో చిన్న చిన్న వాహనాలు వస్తే ఎటు తొలగలేని పరిస్థితి ఉన్నది. వ్యవసాయ పనులప్పుడు, ధాన్యం చేతికొచ్చినప్పుడు ఆ రైతుల బాధ వర్ణనాతీతం. ట్రాఫిక్ జామ్ అయితే ఒక అర్ధగంటో, గంటలోనూ క్లియర్ చేసుకొని వెళ్తారు. కానీ రైతులు దాన్యం లోడ్ వేసుకొని వెళ్లే పరిస్థితిలో కనీసం కొద్ది రోడ్డు దాటి వెళ్ళడానికి సుమారుగా మూడు గంటల పైగా సమయం పడుతుంది. ఈ రోడ్డుపైన నిత్యం బైకులు, ఆటోలు, రైతుల యొక్క ట్రాక్టర్లు భారీ వాహనాలు వెళ్తూ ఉంటాయి. ఆ రోడ్ల వెంట ఇండ్లు ఉన్న ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ పరిస్థితి నుండి బయటపడేయాలని, ఈ రోడ్డుని వెడల్పు చేసి ప్రజలకు మంచి సౌకర్యం కల్పించాలని మూడు మండలాల ప్రజలు కోరుతున్నారు.

రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా

టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం..

దిల్లీ(జనంసాక్షి): భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఖీవశ్రీతిజీనిఇవ ఎనిటబీబబితీతివబ) స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ (ఖజీతీజీఎనీబీనిబి ఉశ్రీనీఎజీశ్రీ) తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది. ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లు; స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.

నెక్ గుడ్ల ధరలు

	ఒకటి	వంద
హైదరాబాద్	₹ 4.10	₹ 410
వరంగల్	₹ 3.92	₹ 392

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹60,600	₹66,110

చెన్నై

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹61,350	₹66,930

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹80,000

భారీ నష్టాల నుంచి లాభాల్లోకి..

ముంబయి(జనంసాక్షి): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ.. గురువారం నాటి ట్రేడింగ్ సెషన్ లాభాల్లో ముగిశాయి. ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. వరుస నష్టాలు ఎదుర్కొంటున్న స్మాల్ క్యాప్ (3 శాతం), మిడ్ క్యాప్ సూచీలు (2 శాతం) రాణించాయి. అదానీ గ్రూప్ స్టాక్స్ సైతం ఇవాళ లాభపడ్డాయి. అదానీ ఎనర్జీ 10 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 10 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 11 శాతం చొప్పున లాభపడ్డాయి. ఉదయం సెన్సెక్స్ 72,570.10 వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే కొనుగోళ్ల మద్దతుతో కోలుకుంది. ఇంట్రాడేలో 73,364.30 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 335.39 పాయింట్ల లాభంతో 73,097.28 వద్ద ముగిసింది. నిఫ్టీ 148.95 పాయింట్ల లాభంతో 22,146.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.82గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్నాలజీ, విప్రో, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 84.63 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు ధర 2,174 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గోపాల్ స్నాక్స్ ఇవాళ 13 శాతం డిస్కౌంట్‌తో ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.401 కాగా.. రూ.351 వద్ద ఎన్ఎస్ఈలో, రూ.350 వద్ద బీఎస్ఈలో లిస్టయ్యింది. తర్వాత కాస్త పుంజుకుని రూ.365 వద్ద ముగిసింది. రూ.652 కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు రాగా.. 9.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది.



రెండు ప్రీపెయిడ్ ప్లాన్ల గడువు పెంచిన బీఎస్ఎన్ఎల్

(జనంసాక్షి): ఒక్కో యూజర్‌పై వచ్చే ఆదాయాన్ని పెంచుకోవడానికి సాధారణంగా టెలికాం సంస్థలు ప్రీపెయిడ్ ప్లాన్ల గడువును కుదిస్తుంటాయి. కానీ, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ సంస్థ అనూహ్యంగా రెండు ప్లాన్ల కాలపరిమితిని ఇటీవల పెంచడం గమనార్హం. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఈ పథకాలను కంపెనీ సుదీర్ఘకాలంగా తమ కస్టమర్లకు అందిస్తోంది. బీఎస్ఎన్ఎల్ తమ 4జీ నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎక్కువమంది యూజర్లను ఆకర్షించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీఎస్ఎన్ఎల్ రూ.699 ప్లాన్ గడువును 130 రోజుల నుంచి 150 రోజులకు పెంచింది. రూ.999 వ్యాలిడిటీని 200 రోజుల నుంచి 215 రోజులుగా చేసింది. ఈమేరకు ఇప్పటికే వెబ్‌సైట్, యాప్‌లో మార్పులు చేసింది. రూ.699 ప్లాన్‌లో రోజుకు 0.5జీబీ డేటా, 100 ఎసెమ్మెస్‌లు; అపరిమిత వాయిస్ కాలింగ్ వంటి ఫీచర్లు ఉంటాయి. తొలి 60 రోజుల పాటు 'పర్సనలైజ్డ్ రింగ్ బ్యాక్ టోన్ (ఖఖీఐ)' కూడా లభిస్తుంది. రూ.999 ప్లాన్‌లో ఎలాంటి డేటా, ఎసెమ్మెస్ ప్రయోజనాలు ఉండవు. అపరిమిత వాయిస్ కాలింగ్, రెండు నెలల పాటు పీఆర్‌బీటీ లభిస్తాయి. కొన్ని రోజుల క్రితమే బీఎస్ఎన్ఎల్ రూ.99 ప్లాన్ గడువును 18 రోజుల నుంచి 17 రోజులకు కుదించింది.

శామ్‌సంగ్ గెలాక్సీ ఏ55, ఏ35

(జనంసాక్షి): భారత్‌లో శామ్‌సంగ్ ఇటీవల గెలాక్సీ ఏ55, ఏ35 స్మార్ట్‌ఫోన్లను ఆవిష్కరించింది. తాజాగా వాటి ధరలతో పాటు పూర్తి ఫీచర్లను వెల్లడించింది. 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 5,000ఎంఏ్ బ్యాటరీ, ఎగ్జినోస్ ప్రాసెసర్ వంటి ఫీచర్లు ఉన్న ఈ ఫోన్ల పూర్తి వివరాలేంటో చూద్దాం.. గెలాక్సీ ఏ55 మెటల్ ఫ్రేమ్‌తో వస్తోంది. కీలక సమాచారాన్ని భద్రపర్చుకునేలా శామ్‌సంగ్ నాక్స్ వాల్ట్ అనే ఫీచర్ దీంట్లోని ప్రత్యేకత. 1,000 నిట్స్ గరిష్ఠ బ్రైట్‌నెస్, 120ఊళి రీఫ్రెష్ రేటుతో 6.6 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ+ ఓలెడ్ డిస్‌ప్లేను పొందుపర్చారు. ఎగ్జినోస్ 1,480 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఇచ్చారు. ఆండ్రాయిడ్ 14 ఓఎస్‌తో పనిచేయనుంది. 50ఎంపీ ఓఐఎస్ మెయిన్, 12ఎంపీ అల్ట్రావైడ్, 5ఎంపీ మ్యాక్రో సెటప్‌తో కూడిన కెమెరాను అమర్చారు. సెల్ఫీల కోసం ముందు భాగంలో 32 ఎంపీ కెమెరా ఇచ్చారు. 25వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,000ఎంఏహెచ్ బ్యాటరీని పొందుపర్చారు. వైఫై 6, ఎన్ఎఫ్‌సీ, బ్లూటూత్ 5.3 వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. జీపీఎస్, గ్లోనాస్, ఃవతిటనీబీ, గెలీలియో, క్యూజెడ్ఎస్ఎస్ వంటి లోకేషన్ టెక్నాలజీ ఉంది. యాక్సిలరోమీటర్, ఫింగర్‌ప్రింట్, గైరో, జియోమెట్రిక్, హాల్, లైట్, వర్చువల్ ప్రాక్సిమిటీ వంటి సెన్సార్లు ఉన్నాయి. దీంట్లో మొత్తం మూడు వేరియంట్లున్నాయి. 8జీబీ + 128జీబీ ధర రూ.39,999, 8జీబీ + 256జీబీ దర రూ.42,999, 12జీబీ + 256జీబీ ధర రూ.45,999. బ్యాంకు రాయితీలు, క్యాష్‌బ్యాక్‌లు, అమెజాన్ వోచర్, శామ్‌సంగ్ వ్యాలెట్‌తో పేమెంట్స్, ఎక్స్ఛేంజ్ వంటి ఆఫర్లను వాడుకుంటే ధర మరింత దిగొస్తుంది. ఆసమ్ ఐస్‌బ్లూ, ఆసమ్ నేవీ రంగుల్లో ఫోన్ లభిస్తుంది. మార్చి 18 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. రూ.999తో ముందుగా ఆర్డర్ చేయొచ్చు.

గెలాక్సీ ఏ35 ఫీచర్లు, ధరలు..

గెలాక్సీ ఏ35లోనూ కీలక సమాచారాన్ని భద్రపర్చుకునేలా శామ్‌సంగ్ నాక్స్ వాల్ట్ అనే ఫీచర్ ఉంది. 1,000 నిట్స్ గరిష్ఠ బ్రైట్‌నెస్, 120ఊళి రీఫ్రెష్ రేటుతో 6.6 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ+ ఓలెడ్ డిస్‌ప్లేను పొందుపర్చారు. ఎగ్జినోస్ 1,380 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఇచ్చారు. ఆండ్రాయిడ్ 14 ఓఎస్‌తో పనిచేయనుంది. 50ఎంపీ ఓఐఎస్ మెయిన్, 8 ఎంపీ అల్ట్రావైడ్, 2ఎంపీ మ్యాక్రో సెటప్‌తో కూడిన కెమెరాను అమర్చారు. సెల్ఫీల కోసం ముందు భాగంలో 13 ఎంపీ కెమెరా ఇచ్చారు. 25వాట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,000 బ్యాటరీని పొందుపర్చారు. వైఫై 6, ఎన్ఎఫ్‌సీ, బ్లూటూత్ 5.3 వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. జీపీఎస్, గ్లోనాస్, ఃవతిటనీబీ, గెలీలియో, క్యూజెడ్ఎస్ఎస్ వంటి లోకేషన్ టెక్నాలజీ ఉంది. యాక్సిలరోమీటర్, ఫింగర్‌ప్రింట్, గైరో, జియోమెట్రిక్, హాల్, లైట్, వర్చువల్ ప్రాక్సిమిటీ వంటి సెన్సార్లు ఉన్నాయి. దీంట్లో రెండు వేరియంట్లున్నాయి. 8జీబీ + 128జీబీ ధర రూ.30,999, 8జీబీ + 256జీబీ దర రూ.33,999. ఆఫర్లతో ధర మరింత తగ్గుతుంది. ఆసమ్ ఐస్‌బ్లూ, ఆసమ్ నేవీ, ఆసమ్ లిలాక్ రంగుల్లో ఫోన్ లభిస్తుంది.

టిక్‌టాక్ నిషేధానికి

అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం



వాషింగ్టన్: చైనాకు చెందిన సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్ నిషేధానికి సంబంధించిన బిల్లును అమెరికా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదించింది. బిల్లుకు మద్దతుగా 352 మంది ఓటేశారు. 65 మంది మాత్రమే వ్యతిరేకించారు. అనంతరం ఇది సెనేట్‌కు చేరనుంది. 'విదేశీ నియంత్రిత యాప్‌ల నుంచి అమెరికన్లకు రక్షణ' పేరిట తీసుకొచ్చిన దీన్ని భారత సంతతికి చెందిన డెమోక్రాటిక్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి, రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రతినిధి మైక్ గల్లాఘే కలిసి రూపొందించారు."ఈ బిల్లు టిక్‌టాక్ నిషేధానికి సంబంధించింది కాదు. దాన్ని నియంత్రిస్తున్న బైట్‌డ్యాన్స్ గురించి. టిక్‌టాక్ యాజమాన్యం పూర్తిగా దాని చేతిలోనే ఉంది. ఆ కంపెనీ చైనా కమ్యూనిస్ట్ పార్టీ అధీనంలో పనిచేస్తోంది. బైట్‌డాన్స్ ఎడిటర్-ఇన్-చీఫ్ సీసీపీలో అత్యున్నత హోదాలో ఉన్నారు. అంటే పరోక్షంగా టిక్‌టాక్‌ను సీసీపీ నియంత్రిస్తోంది. టిక్‌టాక్ కార్యకలాపాలు కొనసాగించుకోవచ్చు. కానీ, సీసీపీ నియంత్రణలో మాత్రం కాదు. అందుకే టిక్‌టాక్ నుంచి బైట్‌డ్యాన్స్ దాని మెజారిటీ వాటాలను ఉపసంహరించుకోవాలి. బిల్లులో ఈ అంశాలను మాత్రమే పొందుపర్చాం" అని కృష్ణమూర్తి వివరించారు. సీపీపీ నియంత్రణలోని టిక్‌టాక్ అమెరికాలో కార్యకలాపాలు కొనసాగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మాజీ ఉపాధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి మైక్ పెన్స్ అన్నారు. సెనేట్ దీనికి వెంటనే ఆమోదం తెలిపి అధ్యక్షుడు బైడెన్‌కు పంపాలని సూచించారు. ఈ బిల్లు ఆమోదంతో టిక్‌టాక్‌పై నిషేధం విధించబోతున్నట్లు కాదని మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ అన్నారు. దేశ భద్రత, సమాచార గోప్యతను కాపాడేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని మాత్రమే సూచిస్తోందన్నారు. టిక్‌టాక్ వల్ల ప్రయోజనాలూ ఉన్నాయని తెలిపారు. కానీ.. దాని అల్గారిథమ్, అందులో నిక్షిప్తమయ్యే సమాచారం ఇతరుల చేతుల్లోకి వెళ్లొద్దనే ఉద్దేశంతోనే ఈ బిల్లును తీసుకొచ్చామని వివరించారు. ప్రపంచంలో టిక్‌టాక్‌ను నిషేధించిన తొలి దేశం భారత్. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తోందని.. వ్యక్తులపై నిఘా పెడుతోందని గుర్తించిన ప్రభుత్వం 2020లోనే ఈ యాప్‌పై చర్యలు తీసుకుంది. ఆ తర్వాత పలు దేశాలూ అదే బాటలో పయనించాయి. అమెరికాలోనూ ట్రంప్ హయాంలో దీని నిషేధంపై చర్చ జరిగింది. తాజాగా ఆయన ఈ విషయంలో మాట మార్చారు. టిక్‌టాక్ నిషేధం వల్ల ఫేస్‌బుక్ అయాచిత లబ్ధి పొందుతుందనేది ఆయన వాదన. అయితే, తాజాగా ఆయన సొంత పార్టీ నుంచి మెజారిటీ సభ్యులు ప్రతినిధుల సభలో బిల్లుకు అనుకూలంగా ఓటు వేయడం గమనార్హం. టిక్‌టాక్‌కు అమెరికాలో 150 మిలియన్లకు పైగా యూజర్లు ఉన్నారు. దీన్ని చైనాకు చెందిన బైట్‌డ్యాన్స్ అనే సంస్థ నిర్వహిస్తోంది. ఈ యాప్ వద్ద ఉన్న అమెరికన్ల సమాచారం చైనా చేజిక్కించుకునే అవకాశం ఉందని కొంతకాలంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో బైట్‌డ్యాన్స్ సంస్థ టిక్‌టాక్‌ను అమ్మేయాలని అమెరికా ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. లేదంటే దానిపై నిషేధం విధిస్తామని హెచ్చరించింది. తాజాగా ఆ దిశగా రూపొందించిన బిల్లు ప్రతినిధుల సభలో నెగ్గింది.

స్వయంగా యుద్ధ ట్యాంకు నడిపిన కిమ్

సియోల్(జనంసాక్షి): ఉత్తర కొరియా ఈ మధ్య కాలంలో నిరంతర యుద్ధ సన్నద్ధత, ఆయుధాల ప్రయోగ పరీక్షలతో వార్తల్లో నిలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికా, పొరుగుదేశం దక్షిణ కొరియాకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తోంది. స్వయంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఎప్పటికప్పుడు సైనిక సన్నద్ధతను పర్యవేక్షిస్తు న్నారు. తాజాగా ఆయన సొంతంగా ఓ యుద్ధ ట్యాంకును నడిపినట్లు ఆ దేశ అధికారిక మీడియా కేసీఎన్ఏ వెల్లడించింది. వాటికి సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. సైనికుల్లో స్ఫూర్తి నింపేందుకు స్వయంగా కిమ్ రంగంలోకి దిగినట్లు కేసీఎన్ఏ పేర్కొంది. ఇటీవల అభివృద్ధి చేసిన 'ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ట్యాంకుల' పనితీరును సైనికులతో ఆయన పర్యవేక్షించినట్లు తెలిపింది. అమెరికా, దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాలు గురువారంతో ముగియనున్నాయి. వీటిని ఉత్తర కొరియా తమపై ఆక్రమణకు సన్నాహకంగా అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిస్పందనగా ట్యాంకులతో తమ పాటవాన్ని ప్రదర్శిస్తోంది. భారీ యుద్ధ ట్యాంకులతో చేసిన విన్యాసాల్లో ఉత్తర కొరియా సైన్యం అత్యంత కఠిన పరిస్థితుల్లో శత్రువులను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్లు కేసీఎన్ఏ వెల్లడించింది.

'అమెరికాలోని యూఎస్'..

– అంటై బైడెన్ వ్యాఖ్యలు.. రిపబ్లికన్ల విమర్శలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి ఇబ్బందికర వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని యూఎస్‌లో తక్కువ ద్రవ్యోల్బణం ఉందన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రత్యర్థి రిపబ్లికన్లకు ప్రచారాస్త్రంగా మారాయి. అమెరికాలో దేశాలు ఉన్నాయా? దేశం గురించి ఆయన మర్చిపోయారని విమర్శలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. " నిత్యావసర ధరల కంటే వేగంగా వేతనాలు పెరుగుతున్నాయి. అమెరికాలోని యూఎస్‌లో ఏ దేశంలో లేనంత తక్కువ ద్రవ్యోల్బణం ఉంది. దాన్ని మరింత తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం" అని బైడెన్ వ్యాఖ్యానించారు. బుధవారం విస్కాన్సిన్ రాష్ట్రంలోని మిల్వాకీలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న తన ప్రభుత్వ ఆర్థిక విధానాలను సమర్థించుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై విమర్శలు రావడంతో పలువురు నెటిజన్లు బైడెన్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. ఉత్తర అమెరికా ఖండంలో అని చెప్పబోయి.. అమెరికా

అని ఉంటారని ట్వీట్లు చేస్తున్నారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల అమెరికా అధ్యక్షుడు బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల నివేదిక వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. 81 ఏళ్ల వయసున్న బైడెన్‌కు జ్ఞాపకశక్తి సరిగా లేదని పేర్కొన్నారు. జీవితంలోని కీలక సంఘటనలను సైతం గుర్తుకు తెచ్చుకోలేకపోయారని తెలిపారు. ఈ నివేదికను బైడెన్ తీవ్రంగా ఖండించారు. గత నెలలో నిర్వహించిన ఆరోగ్య పరీక్షల్లో ఆయన ఫిట్‌గా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో మరోసారి ఎన్నికల బరిలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోటీపడేందుకు సిద్ధమయ్యారు.

చౌకైన లేజర్ ఎయిర్ డిఫెన్స్

వ్యవస్థను ఆవిష్కరించిన బ్రిటన్

సాధారణంగా గగనతలం నుంచి వచ్చే డ్రోన్లు, యుద్ధ విమానాలు, క్షిపణులు వంటి వాటిని ఎదుర్కొనడానికి వినియోగించే ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థలు అత్యంత ఖరీదైనవి. వీటిల్లో వాడే ఒక్కో క్షిపణి ధర లక్షల డాలర్లలో ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారంగా బ్రిటన్ అత్యంత చౌకైన లేజర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను రూపొందించింది. పదిసెకన్ల పాటు వినియోగించే ఒక్క షాట్‌కు అయ్యే ఖర్చు 13 డాలర్లు (రూ.1,077) మాత్రమే..! అదే అమెరికా ప్రస్తుతం వినియోగిస్తున్న ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలో ఒక్కో క్షిపణి ఖరీదు 2 మిలియన్ డాలర్లు. బ్రిటన్ రక్షణ శాఖ ఈ లేజర్ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్‌కు 'ది డ్రాగన్ ఫైర్' అనే పేరుపెట్టింది. దీనికి సంబంధించిన వివరాలను ఇటీవల వెల్లడించింది. జనవరిలో స్కాట్లాండ్ సమీపాన పరీక్షించినట్లు కొన్నాళ్ల కిందట ఎక్స్ పోస్టులో పేర్కొంది. గగనతల రక్షణ వ్యవస్థల్లో ఇది పెనుమార్పులు తీసుకొస్తుందని రక్షణశాఖ అభిప్రాయపడింది. సుదూర ప్రదేశాల్లో నాణెం అంత వస్తువును కూడా డ్రాగన్ ఫైర్ లక్ష్యంగా చేసుకోగలదని బ్రిటన్ తెలిపింది. కచ్చితంగా ఎంత దూరంలోని లక్ష్యాలను ఛేదిస్తుందనే విషయం మాత్రం తెలియజేయలేదు. ఇది ఇనుము వంటి వాటిని గాల్లోనే కోసేస్తుందని వెల్లడించింది. వార్‌హెడ్‌లపై ఇది మంచి పని తీరును కనబరుస్తోందని పేర్కొంది. ప్రస్తుతం ఇజ్రాయెల్ ఐరన్ బీమ్ పేరిట ఓ గగనతల రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఒక్కసారి దీనిని ఉపయోగిస్తే అయ్యే ఖర్చు కేవలం 2 డాలర్లే గతంలో ఆ దేశ ప్రధాని ప్రకటించారు. త్వరలోనే దీన్ని సైన్యంలోకి ప్రవేశపెట్టేందుకు టెల్‌అవీవ్ యత్నాలు చేస్తోంది.

జాతీయం అంతర్జాతీయం జనంసాక్షి

రూ.ఐదుకోట్లు ఇవ్వకపోతే..

చిన్నారుల్ని చంపేస్తాం..!

డిమాండ్ చేసిన మానవమృగాలు

అబుజా(జనంసాక్షి): నైజీరియా వాయవ్య ప్రాంతంలో సాయుధ వ్యక్తులు ఓ పాఠశాల నుంచి సుమారు 287మంది విద్యార్థులను అపహరించుకుపోయి వారం రోజులు దాటింది. వారిని విడుదల చేసేందుకు ఆ దుండగులు డబ్బులు డిమాండ్ చేశారు. ఆ నగదు ఇవ్వకపోతే పిల్లల్ని చంపేస్తామని బెదిరించారు. ఈ మేరకు స్థానికులు మీడియాకు వెల్లడించారు. 'ఒక గుర్తుతెలియని నంబర్ నుంచి ఆ దుండగులు ఫోన్ చేశారు. ఒక బిలియన్ నైరాలు(రూ.5.15 కోట్లు) ఇవ్వాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్ జరిగిన రోజు నుంచి 20 రోజుల వ్యవధిలో ఆ మొత్తం ఇవ్వాలి. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేకపోతే.. అందరినీ చంపేస్తామని బెదిరించారు' అని ఆందోళన వ్యక్తం చేశారు. గతవారం పాఠశాల కార్యకలాపాలు ప్రారంభం కాబోతున్న తరుణంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయుధాలు ధరించి మోటారు సైకిళ్లపై వచ్చినవారు విద్యార్థుల్ని చుట్టుముట్టి, గాల్లోకి కాల్పులు జరుపుతూ భయభ్రాంతులకు గురిచేశారు. అపహరణను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని కాల్చిచంపారు. 287 విద్యార్థుల్ని సమీప అడవుల్లోకి తీసుకుపోయారు. చిన్నారుల్లో పన్నెండేళ్లలోపు వారే కనీసం 100 మంది వరకు ఉన్నారు. నైజీరియాలో పిల్లల అపహరణ ఉదంతాలు గతంలోనూ ఉన్నా, ఇంత భారీసంఖ్యలో జరగడం కలకలం రేకెత్తిస్తోంది. అపహరణకు గురైనవారి ఆచూకీ కోసం భద్రత బలగాలు గాలిస్తున్నాయి. 2021లో ఒక ప్రైవేటు పాఠశాల నుంచి సాయుధులు 140 మంది విద్యార్థులను కిడ్నాప్‌చేశారు. వారు డిమాండ్ చేసిన మొత్తాన్ని గడువులోగా ఇవ్వకపోవడంతో ఐదుగురు విద్యార్థుల ప్రాణాలు తీసినట్లు అప్పట్లో వార్తా కథనాలు వచ్చాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
15 మార్చి 2024
తెలంగాణ

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) :
మంథని – కాటారం ప్రధాన రహదారిపై ఆరెంద గ్రామ మూలమలుపు పెద్దగా వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ ను ఆదేశించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. మల్హార్ రావు మండల పర్యటన అనంతరం మంథని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో అరెంద మూలమలుపు వద్ద రహదారి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆదివారం పేట నుండి అడవి సోమనపల్లి వరకు 45 కోట్ల నిధులతో చేపట్టిన రహదారి పనులను ఆయన పరిశీలించారు.రహదారి నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో వెంకటాపూర్ నుండి దామరకుంట మధ్య ప్రజల సౌకర్యార్థం మధ్యలో వంతెన నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆరెంద మూలమలుపు వద్ద విశాలంగా రహదారిని విస్తరించాలని కాంట్రాక్టర్ కు, ఆర్ అండ్ బి ఈ ఈలకు సూచనలు చేశారు. మధ్యలో ఓ కూడలిని ఏర్పాటు చేయాలని, గ్రీనరీ ని ఏర్పాటు చేసే విధంగా రహదారి మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. మూలమలుపు వద్ద ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా దూరం నుండి డివైడర్లను విశాలంగా నిర్మించాలని సూచించారు. భారీ వాహనాలు ఎలాంటి ఆటంకం లేకుండా వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

మూడు నెలల లోపే ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల్లోకి తీసుకువచ్చాం

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని ప్రయాణ ప్రాంగణంలో మంథని నుండి దిల్ సుక్ నగర్ వరకు నూతన రాజధాని ఏసీ బస్సును ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మంథని మహాదేవపూర్ కాళేశ్వరం ప్రయాణ ప్రాంగణాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మూడు నెలల లోపే ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి తీసుకువచ్చా మన్నారు. నూతనంగా 1000 బస్సులను వివిధ డిపోలకు అందజేసి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా చేశామన్నారు. 23 కోట్ల మహిళా మణులు డిసెంబర్ నుంచి నేటి వరకు బస్సులలో ప్రయాణించారని తెలిపారు.

విప్లవోద్యమ చరిత్రలో రాములు చిరస్థాయిగా ఉంటారు..

● మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం.. ● ప్రజాపంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిలి శ్రీనివాస్..

గోదావరిఖని, మార్చి 14, (జనంసాక్షి) :
విప్లవోద్యమ చరిత్రలో రాములు చిరస్థాయిగా ఉంటారని..రాములు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు.గోదావరిఖనిలోని యు.రాములు స్మారక స్తూపం వద్ద ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు, అమరుడు యు.రాములు 20వ వర్ధంతి సభ గురువారం నిర్వహించారు.రాములు స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి జెండాను ఆవిష్కరించారు.ఈ సభలో ముఖ్యవక్తగా సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సంఘటిత అసంఘటితరంగ కార్మికవర్గ హక్కుల కోసం రాములు చివరిదాకా పోరాటం చేశారన్నారు. సింగరేణిలో గని కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. సింగరేణిలో జరుగుతున్న ప్రైవేటీకరణ వ్యతిరేకంగా అనేక సమ్మెలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. రాములు పేరు విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా ఉంటుందన్నారు. ఆయన ఆశయాలను తుదికంటా కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని శ్రీనివాస్ పేర్కొన్నారు. వర్ధంతి సభ కార్యక్రమంలో రాములు సహోదరుడు యు.శీనివాస్,పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల

రమేష్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, పీవైఎల్ రాష్ట్ర నాయకులు భూషణవేణి కృష్ణ,పీఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు రమాదేవి, మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు శంకర్, మార్త రాములు, పెండ్యాల రమేష్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మీ, మార్త రాధ, గూడూరి వైకుంఠం, కట్ట తేజేశ్వర్, ఇనుగాల రాజేశ్వర్, తూళ్ల శంకర్, కొయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, కొట్టే తిరుపతి, కొట్టే స్వరూప, పెండ్యాల ఓదెలు, కలవల రాయమల్లు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఇవ్వాలి..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 14 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి గత ప్రభుత్వానికి ఎన్నో మార్లు మున్నూరు కాపు రాష్ట్ర నాయకత్వం వినపత్రాలు అందజేసిన కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని వేములవాడ మున్నూరు కాపు పడమర సంఘ అధ్యక్షుడు బింగి శ్రీనివాస్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల హామీలో భాగంగా మేము అధికారంలోకి వస్తే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు రోజుల క్రితం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ ఎమ్మెల్యేగా మున్నూరు కాపు వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే కావడం, రాష్ట్ర ప్రభుత్వంపై కొంతమేర ఒత్తిడి తీసుకువచ్చి కార్పొరేషన్ కు కృషి చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

క్వార్టర్స్ కోల్పోతున్న కార్మికులకు కౌన్సెలింగ్‌లో కేటాయించాలి..

● చిరు వ్యాపారులకు అదే స్థలంలో షెడ్లు నిర్మించాలి.. ● ఏఐటియుసి ఉపప్రధాన కార్యదర్శి ఎల్లాగౌడ్ డిమాండ్..

గోదావరిఖని, మార్చి 14, (జనంసాక్షి) :
సింగరేణి ఆర్‌జీ-వన్ ఏరియాలోని సెక్టార్-వన్‌లో రోడ్డు వెడల్పులో క్వార్టర్స్ కోల్పోతున్న కార్మికులకు సెక్టర్-టూ కాకుండా సెక్టార్-వన్‌లో కౌన్సెలింగ్ ద్వారా ఖాళీగా ఉన్న క్వార్టర్స్ కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ సింగరేణి యాజమాన్యాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు వెడల్పు చేయడం మంచిదే ఐనప్పటికీని గత ముప్పై ఏళ్ల నుంచి సెక్టార్ వన్ లో ఉంటున్న కార్మికులు పిల్లలు పెద్దవాళ్లు కాగా, తల్లిదండ్రులు వృద్ధాప్యంలో వారి అవసరాల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి షెడ్లు నిర్మించుకున్నారని, వారికి యాజమాన్యం సెక్టార్-వన్‌లో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ కౌన్సెలింగ్ ద్వారా కేటాయించకుండా, సెక్టార్ టూ లో ఉన్న క్వార్టర్స్ కు వారిని వెళ్ళాలని అనడం సరైంది కాదని ఆయన అన్నారు.సెక్టార్ -న్‌లో ఎన్నో క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయని, వాటిని కౌన్సెలింగ్ ద్వారా వారికి కేటాయించాలని, అదే విధంగా వారికి సెటిలింగ్ అలవెన్సులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రోడ్డు వెడల్పు కార్యక్రమంలో చిరు వ్యాపారులకు చెందిన షెడ్లు కోల్పోతున్నందున వారికి షెడ్లను తిరిగి నిర్మించి ఇచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు.

కిడ్నీల సంరక్షణపై ఉద్యోగులకు అవగాహన..

-ఆరోగ్య అధికారి డాక్టర్ సుమన్..

గోదావరిఖని, మార్చి 14, (జనంసాక్షి) :
సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జెనరల్ మేనేజర్ చింతల శ్రినివాస్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా హాస్పిటల్ డివైసీఎంఓ డాక్టర్ ఆర్.కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో గురువారం జీడీకే.2వ గని ఆవరణలో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'కిడ్నీల సంరక్షణ చర్యలు', 'వేసవి కాలంలో తీసుకోవలసిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలు' గురించి ఆరోగ్య ఆధికారి డాక్టర్ ఎన్.సుమన్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ జీవ మనుగడకు మూత్ర పిండాలు శరీరంలోని ముఖ్యమైన అవయవా లలో ఒకటన్నారు. కిడ్నీలు రక్తంలో ఉన్న మలినాలను మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయన్నారు.రోజుకు 200 లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తాయన్నారు. ఇవి ఒంట్లో నీరు,లవణాల సమతుల్య దెబ్బతినకుండా చూస్తుంటాయన్నారు. రక్తపోటుని నియంత్రించడంలో కూడా మూత్ర పిండాలు ముఖ్యపాత్ర వహిస్తాయని సుమన్ పేర్కొన్నారు.కిడ్నీలు శరీరంలోని ఎముకల పటిష్టంగా ఉంచడానికి దోహదపడతాయన్నారు. మూత్రపిండాల అనారోగ్యానికి ముఖ్యకారణం మితిమీరిన రక్తపోటు, అదుపు తప్పిన మధుమేహం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఎక్కువగా మందులు వాడటం, మంచినీళ్లు తక్కువగా తీసుకోవడమేనన్నారు.

మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు:
రోజుకు కనీసం 30 నిమిషాల పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తద్వారా ఆరోగ్యకరమైన బరువుపై దృష్టి పెట్టడం,తాజా పళ్లు, కూరగాయలు, బీన్స్ వంటి ఆరోగ్యక రమైన ఆహార పదార్థాలు తీసుకోవడం,ఉప్పు, కొవ్వు పదార్థాలు, తీపిపదార్థాలు తక్కువగా తీసుకోవడం,ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం,ప్రతిరోజు అవసరమైనంత మోతాదులో అనగా 7 నుంచి 8 గంటల పాటు నిద్రించడం, డాక్టర్ల సలహా మేరకే మందులు వాడడం, రక్తపోటు మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలన్నారు.

వడదెబ్బ తలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:
ఎండాకాలంలో వడదెబ్బ తలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు, వడదెబ్బ ప్రథమ చికిత్స గురించి డాక్టర్ సుమన్ వివరించారు.వేసవికాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు సేవించాలన్నారు. ఎండలోకి వెళ్లాల్సి వచ్చినప్పుడు టోపీ లేదా తలపాగా లేదా గొడుగు, ద్విచక్ర వాహనా దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వేసవి కాలంలో శీతలపానీయాలు, మద్యం సేవించడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని సుమన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీకే.2వ గని ఇంచార్జ్ మేనేజర్ మాధవరావు, రక్షణాధికారి డి.వెంకటేశ్వర్లు , ఏఐటియుసి పిట్ సెక్రెటరీ రామస్వామి, సంక్షేమ అధికారి గణేష్, ఇతర ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మక్కాన్-మనాలి పెళ్లి సందర్భంగా..

- తబిత ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం..

రామగుండం, మార్చి 14, (జనంసాక్షి) : పట్టణంలోని తబిత ఆశ్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్-మనాలి ఠాకూర్ పెళ్లి రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అష్రఫ్‌ఖాన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దంపతులపై ఉన్న అభిమానాన్ని అష్రఫ్‌ఖాన్ చాటుకున్నారు.అలాగే ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరిన్ని జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలందరికీ అందాలని అష్రఫ్‌ఖాన్ ఆకాంక్షించారు.నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి మక్కాన్ కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో 20 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిశెట్టి సతీష్, 21వ డివిజన్ కార్పొరేటర్ సలీం బేక్, మాజీ కార్పొరేటర్ నస్రిన్ మహమ్మద్,కార్పొరేషన్ వాయిస్ ప్రెసిడెంట్ రషీద్, కార్పొరేషన్ జెనరల్ సెక్రెటరీ రాజమొగలి, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ యాసీన్, మైనారిటీ నాయకులు గౌస్‌బాబా, నాయకులు బాల్వన్‌సింగ్, 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో అర్డినేటర్ కిరణ్‌గౌడ్,14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ 21వ డివిజన్ నాయకు లు ఇసుఫ్‌ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టేకర్‌తాజ్, అంతర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్‌కుమార్ గౌడ్, బీసీ సెల్ రామగుండం పట్టణ అధ్యక్షులు సాదు రమేష్‌పటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇ మ్రాన్ అలీ, గౌస్ బాబా అసిఫ్, మొకిద్, ఇమ్రాన్, జనసేన ఇమ్రాన్, కాం గ్రెస్ పార్టీ అంతర్గం నాయకులు నాగరాజ్, సంతు గొర్రె రమేష్, మహిళా నాయకురాలు అనిత చావుదారి, లాయకత్ అలీ,రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్న రాజ్‌ఠాగూర్ దంపతులు..

గోదావరిఖని, మార్చి 14, (జనంసాక్షి) : రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వేద పురోహిత బ్రాహ్మణులచే నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు రామగుండం నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించాలని ఎమ్మెల్యే మనాలి- మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులకు పూజ కార్యక్రమం అనంతరం వివాహ వార్షికోత్సవం సందర్భంగా వేద బ్రాహ్మణులు ఆశీర్వచనాలు ఇచ్చారు.

సర్ సి.వి.రామన్ గణిత ఒలింపియాడ్ రాష్ట్రస్థాయి లో సత్తాచాటిన పారమిత విద్యార్థులు

కరీంనగర్ బ్యూరో, మార్చి 14 (జనంసాక్షి) :

ఇటీవల సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ గణిత ఒలింపియాడ్ లో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, పారమిత హెరిటేజ్ పాఠశాల 8 వ తరగతి కి చెందిన మాస్టర్ జి.ప్రేమ్ సాయి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ (జిల్లాలో 1వ ర్యాంక్), మాస్టర్ ఎండి. రేయాన్ అహ్మద్ (6వ తరగతి) రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ (జిల్లాలో 2వ ర్యాంక్) సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , సమన్వయకర్త రాము, గైడ్ టీచర్ లక్ష్యాద్రి, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జి.పి.ఉ.పా పచ్చునూర్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు..

విద్యార్థులు శ్రద్ధగా చదవాలి..

కరీంనగర్ , మార్చి 14 (జనంసాక్షి) :
పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జి.ప.ఉ.పాటశాల పచ్చునూర్ లో గురువారం రోజు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్ర.ఉ.కె. మధుకర్ మాటా ్లడుతూ... విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రతి ఒక్కరూ ఉన్నత శ్రేణి లో పాస్ కావాలని కోరారు. టీపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... విద్య ద్వారా ఈ సమాజం లోని పేదరికాన్ని లేకుండా చేయాలంటే అది ఒక విద్య ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని అందుకు విద్యార్థులు మంచి క్రమ శిక్షణ తో, కష్ట పడి కాకుండా ఇష్ట పడి చదువు కోవాలని అప్పుడే తమ గోల్ ను సాధించడం సాధ్యం అవుతుందని వారు తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరో హించాలి అంటే అది విద్య ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని దాని కోసం కొన్ని త్యాగం చేయడం నేర్చుకునేందుకు సిద్ధపడాలని అభిప్రాయ పడ్డారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు వి. కాత్యాయని, ఎన్. దేవ లక్ష్మి, కె.రవీందర్, లిల్లి సరోజన, విజయ కుమారి , డి. శ్రీనివాస రెడ్డి, ఎన్ వెంకట లక్ష్మి, ఆంజనేయులు, సత్యం, సిఆర్పి. శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, పి.ఎస్ ప్ర.ఉ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నగర పారిశుద్ధ్యం మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో నూతన స్వచ్ఛ ఆటోలను ప్రారంభించిన మేయర్ యాదగిరి సునీల్ రావు

నగరంలో 310 వాహనాలతో పారిశుధ్య నిర్వాహణ చేస్తున్నాం..

నూతనంగా ఒక్కొక్క వాహనానికి 8.50 లక్షలతో 6స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేశాం..

కరీంనగర్ బ్యూరో, మార్చి 14 (జనంసాక్షి) :
నగరంలో పారిశుధ్యాన్ని మరింత మెరుగు పరిచేందుకు మా పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీస్కుంటుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలో గురువారం రోజు నూతనంగా కొనుగోలు చేసిన 6 స్వచ్ఛ ఆటోలను పాలకవర్గ సభ్యులతో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు. ఒక్కొక్క వాహనానికి 8.50 లక్షల రూపాయల చెల్లించి 6 స్వచ్ఛ ఆటోలతో నగర పారిశుధ్యాన్ని మెరుగు పరిచేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. ఇప్పటికే 310 యంత్రాలు, వాహనాలతో నగరపాలక సంస్థ పారిశుధ్య నిర్వాహణ చేయడం జరుగుతుంది. నగరంలో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండటంతోనే నగరపాలక సంస్థ కు స్వచ్ఛతా ర్యాంకులు, సాయి మిత్ర సురక్షా చాలేంజ్ 4 కోట్ల నగదు బహుమతి లభించిందన్నారు. ఈ సంద ర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నగర పారిశు ధ్యంను మరింత మెరుగు పరిచేందుకు కార్మీకుల పై పని భారం తగ్గించేం దుకు నూతన పారిశుధ్య వాహనాలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పెరిగిన జనాభా, నగరీకరణకు అనుగుణంగా పారిశుధ్య నిర్వాహణ చేయడమే లక్ష్యంగా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. నగరంలో 310 వాహనాలతో నగరపాలక సంస్థ నగర పారిశుధ్య పనులు నిర్వహి స్తుందని, నగరంలో చెత్త లిఫ్ట్ చేసేందుకు 37 ట్రాక్టర్లను వాడటం జరుగు తుందని ఇందులో రెండు ట్రాక్టర్లకు యూజర్ చార్జెస్ వసులు చేస్తున్నట్లు నగరంలో పరిసర ప్రాంతాల్లో రోడ్ల పై చెత్త పడకుండ 13 స్టోరేజీ డంపర్ బిన్స్ వినియోగిస్తున్నామని అంతే కాకుండా 2 డంపర్ ప్లేసర్స్, 1 జేసీబీ, 1 డోజర్ లను వివిధ రూపాల్లో పారిశుధ్య నిర్వాహణ కు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించేందుకు 53 స్వచ్ఛ ఆటోలను వినియోగిస్తున్నామని 3కాంపాక్టర్ వాహనాలు, 99 కాంపాక్టర్ బిన్స్ వాడుతున్నామని వాడుతున్న కాంపాక్టర్ బిన్స్ కొన్ని చెడిపోవడంతో 100 కాంపాక్టర్ బిన్స్ కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో 5 స్వీపింగ్ యంత్రాలతో నగర రహదారులను శుభ్రం చేయడం జరుగుతుందని నగరంలో దొమల బెడదను అరికట్టేందుకు 4 ఫాగింగ్ యంత్రాలను వినియోగిస్తున్నామని తెలిపారు. కాకుండా 6 హైండ్ ఫాగింగ్ యంత్రాలను ప్రడి డివిజన్ కు ఒకటి ఉండేలా 60 మ్యాన్వల్ స్ప్రే మిషన్లు వాడటం జరుగుతుందని 1 ఎక్సోవేటర్, 1 జెట్టింగ్ మిషన్, 1 డీ సిల్టింగ్ మిషన్, యంత్రాలను నగరంలో వినియోగిస్తున్నామని 3 డీఆర్ఎఫ్ వాహనాలను 1 కాంపాక్టర్ వేక్లిల్, వినియోగిస్తున్నామని తెలిపారు. నగరంలో మహిళలు ఇబ్బందులు పడకుండ జన సంచార ప్రదేశాల్లో అందుబాటులో ఉంచేలా 1 షీ మోబైల్ టాయిలెట్ వాహనాన్ని వినియోగిస్తున్నామని వాటితో పాటు నూతనంగా పారిశుధ్య పనుల కోసం 18 స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేయగా 6 స్వచ్ఛ ఆటోలను గురువారం రోజు ప్రారంభం చేశామని పారిశుధ్య పనులను మెరుగు పరిచేందుకు అవసరాన్ని బట్టి వాహనాలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కంటే మాధవి మహేష్, బుచ్చిరెడ్డి, బండారి వేణు, గంట కళ్యాణీ శ్రీనివాస్, సల్ల శారద రవీందర్ నేతి కుంట యాదయ్య, సరిల్ల ప్రసాద్, దిండిగాల మహేష్, వాల రమణ రావు, తోట రాములు, గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్, సుధగోని మాధవి కృష్ణ

గౌడ్, బండ సుమ రమణ రెడ్డి, ఐలేంధర్ యాదవ్, షకీరా అంజూమ్ బర్కత్ అలీ, నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయానికి 10 లక్షలు ఎంపీ లాండ్ నిధుల నుండి శాంక్షన్ చేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, మార్చి 14 (జనంసాక్షి) :
బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ గతంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జాతర సందర్భంగా దేవాలయం సందర్శించి 10లక్షల రూపాయలు కమ్యూనిటీ భవనము గురించి విడుదల చేసి కమ్యూనిటీ భవన నిర్మాణం ప్రారంభించారు. ఈ నెల 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు పర్యవేక్షించి మిగతా పనుల గురించి మరొక 10లక్షలు ఇస్తానని, ఈ నెల 11న సోమవార రోజు ఎంపీ లంద్స్ నిధుల నుంచి 10 లక్షలు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ఇంచార్జీ కోడూరి మహేందర్ గౌడ్ అధ్వర్యంలో కరీంనగర్ గౌడ్ ప్రముఖులు దేవాలయ ఆవరణలో సమావేశమై ఎంపి బండి సంజయ్ కుమార్ ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కోడూరి మహేందర్ గౌడ్, హరి కుమార్ గౌడ్, బత్తిని రాజు గౌడ్, పంజాల సురేందర్ గౌడ్, మహేందర్ గౌడ్ (అడ్వకేట్), సుదగోని ఆంజనేయులు గౌడ్, బండారి గాయత్రి గౌడ్, బత్తిని అనిల్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్, కోడూరి లక్ష్మణ్ గౌడ్, కోడూరి సంపత్ గౌడ్, దుర్గం మురళీ గౌడ్, కోడూరి సతీష్ గౌడ్, వంగ హరీష్ గౌడ్, కోడూరి తిరుపతి గౌడ్, కోడూరి రమేష్ గౌడ్, నారాయణ గౌడ్, బత్తిని శ్రావణ్ కుమార్, ఆలయ పూజారి కోడూరి సురేష్ గౌడ్ తదితర గౌడ సోదరులు పాల్గొన్నారు.

ఐపీఎల్‌లోకి జాక్ ఫ్రేజర్ మెక్ గుర్క్ ఎంట్రీ.!

ఐపీఎల్ అంటేనే ఊచకోతకు కేరాఫ్ అడ్రస్. క్రీజులోకి వచ్చిన బ్యాటర్లు మొదటి బంతి నుంచే సిక్సర్లు, ఫోర్లతో పెను విధ్వంసం సృష్టిస్తారు. తక్కువ బంతుల్లోనే మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడగల ప్లేయర్స్ ఎందరో ఉన్నారు.ఇక అలాంటివారి కోసం జల్లెడ చేసి మరీ వేలంలో కొనుగోలు చేస్తుంటారు ఐపీఎల్ ఫ్రాంచైజీలు. ఇక ఇప్పుడు ఆ కోవకు చెందిన ఓ చిచ్చరపిడుగు ఐపీఎల్‌లోకి అడుగుపెట్టబోతున్నట్టు తెలుస్తోంది. ఈ 21 ఏళ్ల యంగ్ ప్లేయర్ స్ట్రైక్‌రేట్ చూస్తే.. కళ్లు బైర్లు కమ్మాల్సిందే. అంతేకాదు లిస్టు-ఏ కెరీర్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ కూడా చేశాడు. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈ ప్లేయర్‌ను కొనాలని చూస్తోంది. జాక్ ఫ్రేజర్ మెక్ గుర్క్.. ఈ పేరు గురించి భారత్ ఫ్యాన్స్‌కు పెద్దగా తెలియకపోవచ్చు. కానీ అతడు ఆస్ట్రేలియాలో మాత్రం పెద్ద సెన్సేషన్. ఈ 21 ఏళ్ల యంగ్ ప్లేయర్ ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్‌లో మెరుపులు మెరిపిస్తున్నాడు. లిస్టు-ఏ క్రికెట్‌లో చేసిన ఒకే ఒక్క ఫాస్టెస్ట్ సెంచరీతో.. యావత్ క్రికెట్ ప్రపంచాన్ని తన వైపునకు తిప్పుకున్నాడు మెక్‌గుర్క్. అతడు గతేడాది కేవలం 29 బంతుల్లోనే ఫాస్టెస్ట్ శతకాన్ని కొట్టి.. దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. ఆ మ్యాచ్‌లో మొత్తం 38 బంతులు ఎదుర్కొని 10 ఫోర్లు, 13 సిక్సర్లతో 125 పరుగులు చేశాడు మెక్‌గుర్క్. బిగ్‌బాష్ లీగ్‌లో ఓపెనర్‌గా మనోడు సృష్టించే ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఇక వెస్టిండీస్ సిరీస్‌తో వన్డేల్లోకి అరంగేట్రం చేసిన మెక్‌గుర్క్.. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఏకంగా 222 స్ట్రైక్‌రేట్‌తో రెచ్చిపోయాడు. వ్యక్తిగత కారణాల వల్ల ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు దూరమైన హ్యారీ బ్రూక్ స్థానంలో మెక్‌గుర్క్‌ను కొనుగోలు చేయాలని చూస్తోంది యాజమాన్యం. ఈ రీప్లేస్‌మెంట్ డీల్‌పై రెండు లేదా మూడు రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

ఎంఎస్ ధోనినీ డీజిల్ ఇంజన్‌తో పోల్చిన డివిలియర్స్

ప్రారంభమైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఈ ఏడాది 17వ ఐపీఎల్ 2024 సీజన్ కు సిద్ధమైంది. ఈ టోర్నమెంట్లో 10 జట్లు పాల్గొంటున్నాయి. కాగా, ఈ మెగాటోర్నీ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ - రాయల్ ఛాలెంజ్ బెంగళూరు జట్లు తలపడబోతున్నాయి. ఈ రెండు జట్లపై దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డివిలియర్స్ స్పందించారు. ఇక, మహేంద్ర సింగ్ ధోనీ, చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్ ప్రసంశలు కురిపించారు. ఈ సందర్భంగా ఎంఎస్ ధోని ఎప్పటికి అంతం లేని డీజిల్ ఇంజిన్ తో పోల్చాడు. ఒక ఆటగాడు చాలా కాలం పాటు అత్యున్నత స్థాయిలో ఆడటం చాలా కష్టం అని పేర్కొన్నారు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోనీ తన అమూల్యమైన ప్రదర్శన చేస్తున్నాడు.. గత కొన్ని ఏళ్లుగా క్యాష్ రిచ్ లీగ్ లో తన ప్రదర్శనతో అందరికి ఆకట్టుకుంటున్నాడు అని చెప్పుకొచ్చారు. గత సంవత్సరం కూడా ఐదవ టైటిల్ సాధించి సక్సెస్ ఫుల్ కెప్టెన్‌గా ధోనీ నిరూపించుకున్నాడు అంటూ ఏబీ డివిలియర్స్ తెలిపారు. ఇక, ఎంఎస్ ధోని ఎంతటి అద్భుతమైన ఆటగాడో.. అంతటి అద్భుతమైన కెప్టెన్ అంటూ డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పేర్కొన్నాడు. ముంబై ఇండియన్స్‌తో పాటు అత్యధిక ఛాంపియన్‌షిప్‌లను గెలుచుకోవడం ద్వారా సీఎస్కే ఒక శక్తిగా నిలిచిపోయిందన్నారు.

ఆర్సీబీ ఈసారైనా కప్ కొట్టేనా?

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పటి వరకు ఐపీఎల్ టైటిల్‌ను సాధించలేకపోయింది. ప్రతీ సీజన్‌లోనూ ఎన్నో అంచనాలతో బరిలోకి దిగినప్పటికి.. చివరి నిమిషంలో బొక్కాబోర్లా పడడం బెంగళూరు టీమ్ కి అలవాటుగా మారింది. ఐపీఎల్ తొలి సీజన్ నుంచి ఇప్పటి వరకు టైటిల్ అందని ద్రాక్ష లాగానే మిగిలిపోయింది. కానీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ కి ఫ్యాన్ ఫాలోయింగ్ మాత్రం రోజు రోజుకు పెరిగిపోతుంది. ప్రతీ ఏడాది 'ఈసాలా కప్ నమ్దే' అనే డైలాగుతో సందడి చేస్తుంటారు. ఇక, ఈసారైనా ఆర్సీబీ టైటిల్ కొడుతుందా అని వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇక, ఐపీఎల్-2024 సీజన్ మరి కొన్ని రోజుల్లో ప్రారంభం కానుంది.కాగా, ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో 2008 ఆరంభ సీజన్ నుంచి ఆర్సీబీ ఇప్పటి వరకు మూడు సార్లు ఫైనల్‌కు వెళ్లింది. కానీ మూడు సార్లు కూడా ఓడిపోయింది. 2009లో తొలిసారి ఐపీఎల్ లో ఫైనల్‌కు వెళ్లిన బెంగళూరు.. ఫైనల్లో డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమి పాలైంది.. ఆ తర్వాత 2011 సీజన్‌లో చెన్నైసూపర్ కింగ్స్ చేతిలో ఆర్సీబీ ఓడిపోయి రన్నరప్‌తో సరి పెట్టుకుంది. ఇక, 2016 సీజన్‌లో విరాట్ కోహ్లి సారథ్యంలో వరుస విజయాలతో బెంగళూరు టీమ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. కానీ, మళ్లీ మరోసారి హైదరాబాద్ జట్టు చేతిలోనే పరభావం పాలైంది. ఆ తర్వాత 2017, 2018, 19 సీజన్లలో ఆర్సీబీ దారుణంగా ఫెయిల్ అయింది. ఇక, వరుసగా 2020, 21, 22 సీజన్లలో ప్లే ఆఫ్స్ వరకు వెళ్లింది. అయితే, ఐపీఎల్ 2021 తర్వాత విరాట్ కోహ్లి ఆర్సీబీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత తమ కొత్త కెప్టెన్‌గా దక్షిణాఫ్రికా స్టార్ ఫాఫ్ డుప్లెసిస్‌ను బెంగళూరు ఎంపిక చేసింది. ఇక, డుప్లెసిస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సీజన్‌లోనే ఆర్సీబీనిప్లే ఆఫ్స్‌కు తీసుకుపోయాడు. కానీ, టైటిల్‌ను మాత్రం అందించలేకపోయాడు. ఐపీఎల్-2022 సీజన్ క్వాలిఫెయర్1లో రాజస్తాన్ రాయల్స్ చేతిలో ఓడిపోగా.. 2023 సీజన్‌లో ఆర్సీబీ పేలవ ప్రదర్శన కనబరిచి పాయింట్ల పట్టికలో ఆరోస్థానానికే ఫిక్స్ అయింది. ఇక, ఆర్సీబీ బ్యాటింగ్ పరంగా చాలా పటిష్టంగా ఉంది. ప్రస్తుత జట్టులో విరాట్ కోహ్లి, ఫాఫ్ డుప్లెసిస్, మాక్స్‌వెల్ లాంటి వరల్డ్‌క్లాస్ ప్లేయర్లు ఉన్నారు.. వీరికి ఈ ఏడాది సీజన్‌లో ఆసీస్ స్టార్ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ తోడవ్వడంతో ఆర్సీబీ టీమ్ బ్యాటింగ్ విభాగం మరింత బలంగా తయారైంది. అయితే, గత సీజన్‌లో ఓపెనర్లుగా కోహ్లి, డుప్లెసిస్ జట్టుకు అద్భుతమైన ఆరంభాలను అందించారు. ఈ సారి కూడా ఈ స్టార్ జోడీ చెలరేగితే ప్రత్యర్థి జట్లకు కష్టాలు తప్పవు అని క్రికెట్ పండితుతులు అంటున్నారు. ఇక, బౌలింగ్ లో కూడా ఆర్సీబీ బలంగా కనబడుతుంది. మహ్మద్ సిరాజ్, లూకీ ఫెర్గూసన్, జోషఫ్, టామ్ కుర్రాన్ వంటి వారితో బౌలింగ్ విభాగం కూడా బలంగానే ఉంది. కాగా, గత సీజన్‌లో దినేశ్ కార్తీక్ దారుణమైన ప్రదర్శన కనబరిచాడు. అతడు మినహా సరైన వికెట్ కీపర్ కూడా ఆర్సీబీలో కనిపించడం లేదు.. ఇక, ఆర్సీబీ స్పిన్ విభాగంలో పేలవంగా ఉంది. అంతర్జాతీయ స్థాయిలో అనుభవం ఉన్న ఒక్క స్పిన్నర్ కూడా ఈ టీమ్ లో లేరు.. మ్యాక్స్‌వెల్ ఉన్నప్పటికీ పార్ట్‌టైమ్ బౌలర్‌గా మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. ఇక, ఐపీఎల్-2024లో ఆర్సీబీ తమ తొలి మ్యాచ్‌లో మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడబోతుంది.

42వ సారి ముంబయికే టైటిల్ !

తాజాగా జరుగుతున్న 2024 రంజీ ట్రోఫీ ఫైనల్? లో విదర్భ పై ముంబయి ఘన విజయం సాధించింది. మొదట్లో వన్ సైడ్ గా జరిగిన మ్యాచ్ చివరికి హోరాహోరీగా సాగింది. కాకపోతే చివరకి 169 పరుగుల తేడాతో విదర్భ పై నెగ్గిన ముంబయి 42వ సారి రంజీ ఛాంపియన్? గా అవతరించింది. చివరిసారిగా ముంబయి జట్టు 2015 - 16లో టైటిల్ గెలిచింది. 538 పరుగుల కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన విదర్భ రెండో ఇన్నింగ్స్ ?లో కాస్త గట్టిగానే పోటీ ఇచ్చి 368 పరుగులకే కుప్పకూలింది. గడిచిన ఎనిమిదేళ్లలో ముంబయి రంజీ ట్రోఫీ ఛాంపియన్ ?గా నిలివడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్క లో రుణ్ నాయర్ 74, అక్షయ్ వాడ్కర్ 102, హర్ష్ దూబే 65 పరుగులతో రాణించారు. ఇక ముంబయి బౌలర్ల విషయానికి వస్తే తనుశ్ కొటియన్ 4, ముషీర్ ఖాన్ 2, తుషార్ దేశ్?పాండే 2 షమ్స్ ములాని 1 వికెట్లను నేలకూల్చారు. భారీ లక్ష్య ఛేదనలో భాగంగా విదర్భ ఒకానొక దశలో 352-5 తో గెలుపు గెలుపు వైపు ప్రయాణించింది. ఆ సమయానికి అక్షయ్ వార్కర్ (102), వార్ష్ దూబే (65) పరుగులతో క్రీజులో ఉన్నారు. వీరిద్దరూ కలిసి ఆరో వికెట్?కు 130 పరుగుల భాగస్వామ్యం చేయడంతో ముంబయిని కాస్త ఆందోళనలో పడేసారు. ఈ సమయంలో తనష్ కొటియన్ 353 పరుగుల వద్ద సెంచరీ హీరో అక్షయ్? ను పెవిలియన్ కి పంపడంతో ముంబయికి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత వరుసగా కేవలం 15 పరుగుల వ్యవధిలో చివరి 5 వికెట్లు కోల్పోయింది. దింతో కప్ ముంబై వశమైంది.

టీ20 ప్రపంచకప్ ఎంపికకు 'ఐపీఎల్' ప్రామాణికం కాదు

క్రికెటర్లకు స్పష్టం చేసిన బీసీసీఐ

రాబోయే ఐపీఎల్ 2024 లో సత్తా చాటి ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచ కప్ 2024 కోసం భారత జట్టులో అవకాశం పొందాలని కలలు కంటున్న చాలా మంది క్రికెటర్లకు బీసీసీఐ పెద్ద షాక్ ఇచ్చింది . కొన్ని నివేదికల ప్రకారం 2024 టీ20 ప్రపంచ కప్‌కు ఆటగాళ్లను ఎంపిక చేయడానికి ఐపీఎల్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకోబోమని బీసీసీఐ చెప్పినట్లు సమాచారం. ఇది చాలా మంది యువ ఆటగాళ్లతో పాటు సీనియర్ ఆటగాళ్లను ఆందోళనకు గురిచేస్తోంది. నిజానికి, ఐపీఎల్ ముగిసిన వెంటనే, 2024 టీ20 ప్రపంచ కప్ అమెరికా, వెస్టిండీస్ వేదికగా టీ 20 ప్రపంచ కప్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ టోర్నీ ప్రారంభం కానుండడంతో టీ20 ప్రపంచకప్‌కు భారత జట్టును ఎంపిక చేసే సెలక్షన్ బోర్డు ఐపీఎల్‌లో ఇచ్చిన ప్రదర్శనను ముఖ్యమైనదిగా పరిగణిస్తుందని పలువురు క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. దీంతో భారత జట్టులో ఆడని, దేశవాళీ టోర్నీకి కూడా దూరంగా ఉన్న పలువురు ఆటగాళ్లు ఐపీఎల్‌లో మెరిసి భారత ప్రపంచకప్ జట్టులో అవకాశం దక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే బీసీసీఐ తాజా నిర్ణయం అలాంటి ఆటగాళ్లకు చేదు మాత్రగా మారింది.

'ఎక్స్' ఫ్యాక్టర్‌గా ప్యాట్ కమ్మిన్స్

మరో వారం రోజుల్లో ఐపీఎల్ 2024 ప్రారంభమవుతుంది. గత రెండు సీజన్ల నుంచి ప్లే-ఆఫ్స్‌కు కూడా క్వాలిఫై కానీ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా చక్కటి ఆటతీరును కనబరచాలని చూస్తోంది. ఐపీఎల్ 2023, 2022, 2021.. గడిచిన మూడు సీజన్ల నుంచి ఆరెంజ్ ఆర్మీ నిలకడలేమితో సతమతమవుతోంది. అంతేకాదు టీం మేనేజ్ మెంట్.. తమ కీ ప్లేయర్స్‌పై ఎలాంటి నమ్మకం ఉంచకపోవడం కూడా జట్టు అపజయాలకు పెద్ద కారణమైంది. అయితే ఐపీఎల్ 2024లో తమ రాత మార్చుకునేందుకు సిద్ధమైంది. వన్డే వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్‌కు సారథ్య పగ్గాలు అప్పగించిన హైదరాబాద్ ఫ్రాంచైజీ.. వేలంలో జట్టుకు అవసరమైన కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసింది.

సినిమా

మమితా బైజు నటన అద్భుతం

'ప్రేమలు' హీరోయిన్‌కు రాజమౌళి కితాబు

'గిరిజ (గీతాంజలి ఫేమ్), సాయి పల్లవి (ఫిదా ఫేమ్) ఎలా అయితే మ్యాజిక్ క్రియేట్ చేశారో మమితా బైజు అలా చేసింది. ఎంతో చలాకీగా నటించింది'.. 'ప్రేమలు' సక్సెస్ మీట్‌లో యంగ్ హీరోయిన్‌కు డైరెక్టర్ రాజమౌళి ఇచ్చిన ప్రశంస ఇది. అగ్ర దర్శకుడు ఇలా అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపై పడింది. మలయాళంలో విజయవంతమైన 'ప్రేమలు' సినిమాని అదే పేరుతో రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో విడుదల చేశారు. కంటెంట్ బాగుంటే ఏ భాషలో తెరకెక్కిన చిత్రాన్నైనా తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనేది ఈ సినిమాతో మరోసారి రుజువైంది. నటీనటులు, దర్శకుడు.. అందరూ ఇక్కడి వారికి కొత్తే. కానీ, వారి ప్రతిభ కట్టిపడేసింది. ముఖ్యంగా మమిత అందం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎంప్లాయీ రీనూ పాత్రలో ఒదిగిపోయి ఎంతోమందికి అభిమాన నటిగా మారింది. దీంతో, సామాజిక మాధ్యమం ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్)లో.. ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్, 'ప్రేమలు'లోని పాటలు, ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. 'న్యూ క్రష్', 'క్యూట్' అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. నేరుగా తెలుగులో నటించకపోయినా డబ్బింగ్ చిత్రంతో ఇంతటి క్రేజ్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ అందాల భామకు కోలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సరసన ఆమె నటించిన 'రెబల్' మార్చి 22న విడుదల కానుంది. విష్ణు విశాల్ హీరోగా తెరకెక్కనున్న ఓ చిత్రంలో మమిత హీరోయిన్‌గా ఫిక్స్ అయిందని సమాచారం. ఈ బ్యూటీకి 'ప్రేమలు'

16వ సినిమా. మిగిలిన చిత్రాలన్నింటిలో సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్లే చేసింది. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం 'సర్వోపరి పలక్కరన్' (2017). ఆమె నటించిన 'హనీ బీ 2: సెలబ్రేషన్స్' అదే ఏడాది విడుదలైంది. 'డాకినీ', 'స్కూల్ డైరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా' వంటి విభిన్నతరహా కథల్లో భాగమైంది. 'ఖోఖో' (2021) సినిమాలో ఖోఖో గేమ్ టీమ్ కెప్టెన్‌గా వైవిధ్యం ప్రదర్శించి, ఉత్తమ సహాయ నటిగా 'కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు' అందుకుంది. గతేడాది 'ప్రణయ విలాసం', 'రామచంద్ర బాక్ అండ్ కో' సినిమాలతో మలయాళ ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలంటే ఇష్టమని, తాను చూసిన తొలి తెలుగు చిత్రం 'మగధీర' అని మమిత ఓ సందర్భంలో తెలిపింది. ఆ చిత్రాన్ని, 'ఈగ'ను ఎన్నోసార్లు చూశానని చెప్పింది. అల్లు అర్జున్ అభిమానినని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తన మనసులో మాట బయటపెట్టింది. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమిత ప్రస్తుతం.. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. పాఠశాల రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేది. కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. అలా ఓసారి స్కూల్‌లో ఇచ్చిన ప్రదర్శనకు సంబంధించిన ఫొటో ఆమెకు 'సర్వోపరి..'లో అవకాశం తెచ్చిపెట్టింది. అలా నటనపై ఆసక్తి లేకుండానే తెరంగేట్రం చేసింది. అప్పుడు తొమ్మిదో తరగతి చదువుతుంది. ఆమె తండ్రి బైజు.. వైద్యుడు. తనలాగే కుమార్తెనూ డాక్టర్‌ని చేయాలనుకున్నారాయన. కానీ, మమితకు అది ఇష్టం లేదట. సినీ రంగంలోనే రాణిస్తానంటోంది.

శేఖర్ కమ్ములతో నాగ్, ధనుష్ సినిమా

కుబేర' కోసం దర్శకుడు శేఖర్ కమ్ములతో చేతులు కలిపారు కథానాయకులు ధనుష్, నాగార్జున. ఈ ముగ్గురి కలయికలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక కథానాయిక. ఈ సినిమా కొత్త షెడ్యూల్ బ్యాంకాక్‌లో ప్రారంభమైనట్లు చిత్ర బృందం బుధవారం ప్రకటించింది. నాగార్జునతో పాటు మరికొందరు కీలక నటులు ఈ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా యాక్షన్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించ నున్నారు. మాఫియా నేపథ్యమున్న ఓ ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, ఛాయాగ్రహణం: నికేత్ బొమ్మి.

రవికుల రఘురామ ట్రైలర్ విడుదల

పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'.చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో.. సినిమా నిర్మాణం పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మిస్తున్నారు. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్సిక జంటగా నటిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు విడుదలైన 'చందమామే', 'ప్రాణాలే' సాంగ్స్ శ్రోతలని అలరించగా.. తాజాగా మేకర్స్ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విలక్షణ నటుడు విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదల చేశారు.ట్రైలర్ విడుదల అనంతరం విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. మార్చి 15న విడుదల కాబోతున్న ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. అలాగే ఈ సినిమాకు వర్క్ చేసిన నటీనటులు, సాంకేతికనిపుణులందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. చిత్ర విడుదల సందర్భంగా మూవీ యూనిట్‌కు అభినందనలు తెలియ జేస్తున్నానని అన్నారు. చిత్ర దర్శకనిర్మాతలు మాట్లాడుతూ.. ట్రైలర్ విడుదల చేసిన విలక్షణ నటుడు విజయ్ సేతుపతికి మా టీమ్ తరపున ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్‌తో ఈ సినిమా రేంజే మారిపోయింది. ట్రైలర్ ఆయనకు నచ్చినందుకు సంతోషంగా ఉంది. ట్రైలరే కాదు.. సినిమా కూడా చాలా బాగా వచ్చింది. ముఖ్యంగా సంగీత దర్శకుడు సుకుమార్ పమ్మి ఈ సినిమా కోసం ప్రాణం పెట్టేశారు. సినిమా విడుదల తర్వాత ఒక మంచి సినిమా తీశామని మాకు, చూశామని ప్రేక్షకులకు అనిపించేలా.. ఈ సినిమా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు.

సినిమాల ఎంపికలో రాజమౌళి సలహా పాటిస్తా

బాలీవుడ్ టి అలియా భట్ వెల్లడి

సినిమాల ఎంపిక విషయంలో తనకు రాజమౌళి సలహా ఇచ్చారని నటి అలియా భట్ తెలిపారు. ఆయన దర్శకత్వంలో 'ఆర్ఆర్ఆర్'లో నటించిన మెప్పించారు అలియా. తాజాగా ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దర్శకధీరుడు ఇచ్చిన సలహాను పంచుకున్నారు. 'చిత్రాలను ఎంపిక చేసుకొనే విషయంలో నేను మొదటి నుంచి ఒత్తిడికి లోనవుతుంటాను. అదే విషయం రాజమౌళికి చెప్పాను. 'ఏది ఎంచుకున్నా ప్రేమతో చేయండి. అప్పుడు సినిమా ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులు మీ నటనను ప్రశంసిస్తారు. మీకు కనెక్ట్ అవుతారు. ఈ ప్రపంచంలో ప్రేమతో చేసే పనికి మించిన గొప్పది ఏదీ లేదు' అని ఆయన చెప్పారు. అప్పటి నుంచి అదే పాటిస్తున్నా. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా వద్దకు వచ్చిన ప్రతి కథకు ఓకే చెప్పేదాన్ని. నిజం చెప్పాలంటే నాకు సహనం తక్కువ. ఇప్పుడు ఆ పద్ధతి మారింది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు ఎంతకష్టమైన పాత్రనైనా అంగీకరించాలని నిర్ణయించు కున్నా' అని అలియా తెలిపారు. ప్రస్తుతం అలియా ప్రధానపాత్రలో 'జిగ్రా' రూపొందుతోంది.వాసన్ బాలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తన ప్రొడక్షన్స్‌పై కరణ్ జోహార్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27న విడుదల కానుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలను అలియా పంచుకోగా అవి ఆకట్టుకున్నాయి.

ఇలాంటి సినిమా ఎప్పుడూ రాలే

గామిపై విశ్వక్‌సేన్ వ్యాఖ్య

విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'గామి' ద్వారా విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయమయ్యారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా తిరుపతి వెళ్లిన విశ్వక్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చాలా రిస్క్ చేసి 'గామి' తీశాం. ఇది కమర్షియల్‌గా హిట్ అయినందుకు చాలా ఆనందంగా ఉంది. మేం ఆరేళ్లు కష్టపడి తీసిన సినిమా ఇది. మా సినిమా నలుగురు పెద్ద మనుషులు చూసి.. మాట్లాడితే బాగుంటుంది. ఇది మన తెలుగు సినిమా. ఇలాంటి చిత్రం ఇప్పటి వరకు రాలేదని గర్వంగా చెబుతాను. మరో 20 ఏళ్ల తర్వాత తెలుగులో ఇలాంటి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పొచ్చు. నేను ఓవర్ కాన్ఫిడెన్స్‌తో చెబుతోన్న మాటలు కావు. సినిమా రిలీజైన నాలుగు రోజులకు చెబుతున్నానంటే నాకెంత నమ్మకముందో అర్థం చేసుకోవాలి. కొందరు కావాలనే నెగెటివ్ రివ్యూ ఇస్తున్నారు. ఇదంతా ఎవరు చేస్తున్నారో తెలియదు. వారి గురించి పట్టించుకునేంత సమయం నాకు లేదు' అన్నారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు విశ్వక్ ధన్యవాదాలు చెప్పారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో ఇది రానుంది.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు

- ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు...
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి...
- యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ములుగు ప్రతినిధి,మార్చి14(జనం సాక్షి): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించా మని,జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.

లాజిస్టిక్స్ నెట్‌వర్క్ మరింతగా విస్తరణ

- త్వరలో పార్శిళ్లు ఇంటి వద్దనే పికప్, డెలివరీ
- టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వెల్లడి
- దిల్‌సుఖ్ నగర్‌లో నూతన లాజిస్టిక్స్ కౌంటర్ ప్రారంభం
- లాజిస్టిక్స్ విభాగ లోగో, బ్రోచర్ ఆవిష్కరణ

హైదరాబాద్, మార్చి 14 (జనంసాక్షి) : ప్రత్యామ్నాయ ఆదాయం పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో లాజిస్టిక్స్ విభాగ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. వినియోగదారులకు వేగవంతమైన సేవలందించేందుకు త్వరలోనే పార్శిళ్లను ఇంటి వద్దనే పికప్, డెలివరీ చేస్తామని ఆయన చెప్పారు. హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్‌ను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ప్రారంభించారు. కొత్త కౌంటర్ లో ఒక పార్శిల్ ను బుకింగ్ చేసి రశీదును వినియోగదారుడు శివ కుమార్‌కు ఆయన అందజేశారు. అనంతరం లాజిస్టిక్స్ విభాగ కొత్త లోగో, బ్రోచర్ ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆవిష్కరించారు. పార్శిళ్ల హోం పికప్, డెలివరీ కోసం వినియోగించే కొత్త వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం తెలంగాణలో అతివేగంగా పార్శిళ్లను డెలివరీ చేసే వ్యవస్థ అని అన్నారు. ప్రతి రోజు సగటున 15 వేల పార్శిళ్లను బట్వాడా చేస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 60 లక్షల పార్శిళ్లను టీఎస్ఆర్టీసీ బస్సుల్లో రవాణా చేశామని పేర్కొన్నారు. ఆ పార్శిళ్ల రవాణా వల్ల టీఎస్ఆర్టీసీకి సుమారు రూ.120 కోట్ల రెవెన్యూ వచ్చిందని వెల్లడించారు. "సంస్థకు టికెట్ ఆదాయం 97 శాతం వస్తుండగా.. టికెటేతర ఆదాయం 3 శాతమే వస్తోంది. ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయించిన సంస్థ.. ప్రైవేట్ మార్కెట్‌కు ధీటుగా లాజిస్టిక్స్ విభాగాన్ని బలోపేతం చేస్తోంది. అందులోభాగంగానే దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో మోడల్ కౌంటర్‌ను ప్రారంభించాం. త్వరలోనే ఇలాంటి కౌంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నాం. లాజిస్టిక్స్ విభాగ విస్తరణతో పాటు పెట్రోల్ బంక్‌ల ఏర్పాటు, జీవా వాటర్ బాటిల్‌ను అందుబాటులోకి తీసుకురావడం, బస్ స్టేషన్‌లలో స్టాళ్లలను యాజమాన్యం నిర్మిస్తోంది." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు అన్నారు. ప్రస్తుతం దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో పార్శిళ్ల హోం పికప్, డెలివరీ సదుపాయాన్ని కల్పిస్తున్నామని, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. లాజిస్టిక్స్ సేవలకు సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కోసం కాల్ సెంటర్ నంబర్ 040-69440069 గానీ, **https://www.tsrtclogistics.in** వెబ్‌సైట్‌ను గానీ సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పురుషోత్తం, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, సీటీఎం(కమర్షియల్) శ్రీధర్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (లాజిస్టిక్స్) సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

- బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణరెడ్డి,అనభేరి ప్రభాకర్ రావుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్

హైదరాబాద్, మార్చి 14 (జనంసాక్షి) : హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం సర్కారుకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన అమరవీరులు బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణరెడ్డి,అనభేరి ప్రభాకర్ రావు లాంటి మహనీయుల విగ్రహాలను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, అమరవీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,స్వాతంత్ర్య సమరయోధుడు అనభేరి ప్రభాకర్ రావు 76వ వర్ధంతి సందర్భంగా గురువారం కరీంనగర్ నగరంలోని ప్రధాన కూరగాయల మార్కెట్ వద్ద గల ప్రభాకర్ రావు విగ్రహానికి చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం సీపీఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన అనభేరి ప్రభాకర్ రావు తన చిన్న తనంలోనే గ్రామాల్లో దేశ్ ముఖ్ లు,పటేల్ పట్వారీల పెత్తనం ఒక వైపు నిజాం నవాబులు,రజాకార్ ల ఆగడాలు,ప్రజల చేత వెట్టిచాకిరీ చేయించుకోవడం,మనిషి ని మనిషిగా చూడకుండా బానిసలుగా చూడడం సహించే వాడు కాదని,తన భార్య పిల్లలను వదిలి వెట్టి చాకిరీ రద్దు కోసం,దున్నేవానికి భూమి కావాలని, సామాజిక న్యాయం అందరికి చెందాలని,భూమి కోసం,భుక్తి కోసం, నిజాం రజాకార్ల కు వ్యతిరేకంగా 1947 సెప్టెంబర్11న ఆంధ్ర మహాసభ,కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, మాక్దూమ్ మొహాయుద్దీన్ లు తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని,ఆ పిలునందుకొని గ్రామాల్లో అనేక మంది యువకులు కర్రలు,బడిసెలు చేతబట్టి నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా ఉద్యమించారని,అనేక ప్రాంతాల్లో అనభేరి ప్రభాకర్ రావు సాయిధ దళాలకు శిక్షణ ఇచ్చారని ఆయన కూడా సొంత దళం ఏర్పాటు చేసుకొని 1948 మార్చి 14న మహ్మదాపూర్ గ్రామంలో తన దళం సభ్యులతో భోజనం చేస్తున్న క్రమంలో రజాకార్లు కాల్పులు జరపడంతో మహ్మదాపూర్ గుట్టల్లోకి వెళుతున్న క్రమంలో రజాకార్ పోలీసులు గుట్ట చుట్టూ చుట్టుముట్టి అన బేరి ప్రభాకర్ రావు,సింగిరెడ్డి భూపతిరెడ్డిలతో పాటు మరో పది మందిని హతమార్చారని, ఆ వీరోచిత పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేసేందుకు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని గత ప్రభుత్వం అమరుల త్యాగాలను విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వమైన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్రలు పన్నుతుందని తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల త్యాగాల ఫలితంగా నిజాం ప్రభుత్వం భారతదేశంలో 1948 సెప్టెంబర్ 17న విలీనమైందని, విలీన దినోత్సవాన్ని కర్ణాటక,మహారాష్ట్ర లలో అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలంగాణలో మాత్రం నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులైన రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,అనభేరి ప్రభాకర్ రావు లాంటి మహనీయుల విగ్రహాలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని,వారి ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలని,వారి జీవిత చరిత్రను ముందు తరాలకు తెలియజేసేందుకు పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,గూడెం లక్ష్మి,అనభేరి ప్రభాకర్ రావు కుమార్తె విప్లవ కుమారి,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,కిన్నెర మల్లవ్వ,పైడిపెల్లి రాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,గొడిశెల తిరుపతి గౌడ్,చాడ శ్రీధర్ రెడ్డి,బామాండ్ల పెల్లి యుగేందర్, నలువాల సదానందం,కంది రవీందర్ రెడ్డి, మచ్చ రమేష్, సీపీఐ నాయకులు,గంటే రాజేశం, కేంసారాం నర్సయ్య, సాయిని రాజమల్లు,మురళి,స్వప్న, రజిత,సుజాత,మల్లీశ్వరి,రాము పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

- మంత్రి కొండా సురేఖకు విన్నపం

హైదరాబాద్, మార్చి 14 (జనంసాక్షి) : మల్లన్నసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులు గురువారం సచివాలయంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారిని కలిశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తమ కుటుంబాలు వీధిన పడ్డాయని, ప్రభుత్వం స్పందించి, హామీలు అమలయ్యేలా చర్యలు చేపట్టి ఆదుకోవాలని వారంతా మంత్రికి విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను ఓపికతో విన్న మంత్రి సిద్దిపేట కలెక్టర్ తో మాట్లాడి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

- తాగునీటి సమస్యను పరిష్కరించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్, మార్చి14 (జనం సాక్షి) : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. సైదా పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో పద్దెనామీది పనులకు 75 లక్షల విలువైన నిర్మాణాలకు శంఖు స్థాపన కిచెన్ షెడ్లు ,టాయిలెట్ల నిర్మాణం , ఓపెన్ జిమ్ తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం వారు మాట్లాతు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ,జిల్లా ఇతర శాఖల ఉన్నతాధికారుల ఈ నియోజకవర్గం ప్రత్యేక ప్రాధాన్యత తో పనులు అన్ని పూర్తి చేస్తున్నాం. మీ అందరి ఆశీర్వచనం తో ఎమ్మెల్యే గా గెలిచా పార్టీ లో సీనియర్ కావడం వల్ల మంత్రి ని అయ్యా రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నాకు చెప్పవచ్చు పార్టీ సీనియర్ ఎంతగా బిజీ గా ఉన్న నియోజకవర్గ సమస్యల పై ఏమి ఉన్న చెప్పవచ్చు హుస్నాబాద్ లో ఉన్న సిద్దిపేట మండలాలకు నేను ఎమ్మెల్యే అయిన..కలెక్టర్ ఎమ్మెల్యే గా ఉండి పనులు చెప్పించాలని చెప్పానని, కరీంనగర్ లో ఉన్న మండలాల విషయంలో కూడా కలెక్టర్ పనులు చేపించలి వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ రాగానే వర్షాలు రాకుండా కరువు కు కారణం కాంగ్రెస్ కాదు అని అన్నారు సెప్టెంబర్ లో కాంగ్రెస్ అధికారంలో లేదు నీటి సమస్య ఊర్లలో రాణియకుండా చూస్తామన్నారు. వాళ్ళు ఏమి అడిగిన చేయండి ఒక్క బిందె పట్టుకొని బయటకు వచ్చే సమస్య రావద్దని, నీళ్ల సమస్య రాకుండా నియోజకవర్గానికి 3.5 కోట్లు తీసుకొచ్చానేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుండి పాఠశాలల సమస్యలు తెలుసుకిచెన్ ,టాయిలెట్స్ పూర్తి చేయాలన్నారు. హుస్నాబాద్ లో ఉన్న ఏ పాఠశాల కి ఎం కావాలన్న పరిష్కరిస్త విద్యా కు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. సాగు నీరు సమస్యను కూడా పరిష్కరిష్కరిస్తం వాటర్ ఫ్యుర్ ఫ్లైడ్ ప్లాంట్ పెడతాం ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్స్ పూర్తి కావాలి.. సీఎస్ఆర్ ఫండ్స్ ,బలవికాస వారితో కూడా మాట్లాడం మీరు ఈ నియోజకవర్గం పోయిన మీ గౌరవం పెంచుతా అని చెప్పారు ఇప్పుడు ఎక్కడున్నా మీ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అని చెబుతారు.విద్యార్థి నాయకుడు నుండి కష్టపడుతున్న.ఆసుపత్రి నుండి హైదరాబాద్ లో మనిషిని పెట్టినవాళ్ళు ఎలాంటి ఆసుపత్రి ప్రాబ్లమ్స్ ఉన్న సాల్వ్ చేస్తారు.గత ప్రభుత్వం లాగా కేంద్రంతో కోట్లా డే వాళ్ళం కాదు..వాళ్ల దగ్గర నిధులు తీసుకొస్తాం.ఫెడరల్ సిస్టంలో రాష్ట్రంలో కేంద్రం సహకరించాల్సిందే.ప్రజా సమస్యలపై కిందికి దిగి మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల మరమత్తులు పూర్తి చేయాలి

16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం.నిన్న ఒక నేత ఆల్రెడీ ఉన్న కులాల కార్పోరేషన్ ల కోసం ధర్నా చేశారు.ముందు ఆయన తెలుసుకోవాలి ఎక్కడెక్కడ బస్సులు లేవో అక్కడ సమస్య పరిష్కరిస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు సంతోష్ ఓదేలు చాంద్ పాషా చైతన్య అరుణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య గుండారపు శ్రీనివాస్ ఊస కోయిల రాఘవులు పరకాల రమేష్ గౌడ్ కొండాల్ రెడ్డి తాళ్లపల్లి చిన్న వెంకటేశం మాజీ వైస్ ఎంపీపీ కొత్త మల్లారెడ్డి , సారబుడ్ల రాజిరెడ్డి విండో డైరెక్టర్ రాజు కార్తీక్ రమేష్ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు జిల్లా స్థాయి అధికారులు ఎంపీడీవో యాదగిరి తహసిల్దార్ మంజుల గ్రామ శాఖ అధ్యక్షులు వెల్దిరాజు మారుపాక తిరుపతి కాశివేణ రవీందర్ జల్లా శ్రీనివాస్ రవీందర్, యాదగిరి, భీమగొని రవీందర్, జిల్లాస్థాయి అధికారులు పోలీసు ఉన్నతదీకారులు కార్యకర్తలు. మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా అలేఖ్య కు న్యాయం చేయండి

సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు



ఖానాపూర్ రూరల్ మార్చి 14 (జనం సాక్షి): హైదరాబాద్ సెక్రటేరియట్లో సీఎం రేవంత్ రెడ్డి ని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ప్రేమ పేరిట జరిగిన అలేఖ్య హత్య కేసు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా న్యాయ విచారణ జరిపించి అలేఖ్య కుటుంబానికి న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలేఖ్య విషయంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

ధనుంజయ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల ఆరోగ్యంపై వైద్య శిబిరం

- హాజరైన అవని ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులు రఘువంశీ

భీమిని, మార్చి 14 (జనంసాక్షి) : భీమిని మండల కేంద్రంలోని ధనుంజయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవని ఆసుపత్రి ధనుంజయ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్తంగా చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిబిరానికి అవని ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రుద్రపట్ల రఘువంశి హాజరై పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి పరీక్షల చేశారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించినట్లు ధనుంజయ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 60 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యుడు రఘు వంశీ తెలిపారు. ఇలాంటి శిబిరాలను చిన్న పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు ఉన్న రుగ్మతలను చిన్నప్పుడు గుర్తిస్తేనే తొందరగా రోగాలను నయం చేసుకోవచ్చని, వీరికి సరైన వైద్యం అందించడం ద్వారా పిల్లలు అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా పెరుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్, ఆర్ఎంపీలు ప్రేమ్ సాగర్, గుప్తా వెంకటేష్, బి కే సర్కార్, డాక్టర్ అమీర్, సుధాకర్, షారు, ధనుంజయ్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105